జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 18, సెప్టెంబర్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం





వెళ్లి రావయ్యా గణపయ్య, మళ్లీ రావయ్యా లంబోదరా అంటూ ఖైరతాబాద్ సప్తముఖ మహా గణపతిని భక్తులు గంగమ్మ ఒడికి సాగనంపారు. అశేష భక్తుల పూజలందుకున్న బడా గణేశుడి నిమజ్జనం, ఘనంగా పూర్తైంది. 10 రోజుల పాటు భక్తుల నీరాజనాలు అందుకున్న భారీ గణేశుడు, గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. 70 అడుగుల ఎత్తులో భారీ కాయుడై, ప్రపంచ రికార్డు సృష్టించిన బొజ్జ గణపయ్య సాగర గర్భంలో నిమజ్జనమయ్యాడు. ఆ క్రతువు చూసేందుకు భారీ సంఖ్యలో భక్తులు బారులు తీరారు. దీంతో నగర నడిబొడ్డున సాగర ప్రాంతమంతా జనసంద్రంగా మారింది.

జై బోలో గణేశ్ మహరాజ్‌కీ జై అంటూ జయజయధ్వానాలు మార్మోగాయి. శోభాయాత్ర ఆద్యంతం కనులవిందుగా సాగింది. మహాగణపతికి అడుగడుగునా భక్తులు నీరాజనం పలికారు. భారీ విఘ్నాధిపతిని హుస్సేన్‌సాగర్‌లో నిజ్జమనం చేయడంతో మహాఘట్టం సంపూర్ణమైంది.







# జగన్ జెండా పీకేస్తారా?




(మార్తి సుబ్రహ్మణ్యం)

ఆంధ్రా రాజకీయాల్లో తండ్రి ఇమేజ్‌తో తెరపైకొచ్చి.. తల్లి-చెల్లితో కాలుబెట్టి.. వందలు, వేలు, లక్షలమంది అభిమానులను సంపాదించుకుని.. సీఎం గద్దెనెక్కి అద్భుతమైన మెజారిటీని సొంతం చేసుకున్న వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ సొంత అడుగులు.. ఇకపై ఢిల్లీ సోనియా దస్ జనపథ్‌కు దగ్గరవుతున్నాయా?.. జాతీయ స్థాయిలో మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో, రాజకీయ రక్షణ కోసం కాంగ్రెస్‌లో ఒదిగిపోవడమే ఉత్తమనన్న నిర్ణయానికి వచ్చారా?

అంటే వైసీపీని కాంస్ పార్టీలో విలీనం చేయడానికి సిద్ధమవుతున్నారా? అందుకు ఇప్పుడు 'చెల్లెలు పాప షర్మిల' తాత్కాలికంగా అడ్డుపడినప్పటికీ, మరో ఏడాదికి వైసీపీ విలీనం ఖాయమేనా? జగన్‌కు సమీప బంధువైన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి విప్పిన ఆ గుట్టును, ఇప్పటివరకూ ఎవరూ ఖండించలేదంటే.. మౌనం సంపూర్ణాంగీకారమే! మరి వైసీపీ నేతల దారెటు? విలీనం కంటే ముందే ఎవరి దారి వారు చూసుకుంటారా? జగన్‌తోనే కలసి కాంగ్రెస్ సముద్రంలో కలుస్తారా?.. ఇదీ ఇప్పుడు సోషల్‌మీడియాలో హాట్‌టాపిక్.

- కాంగ్రెస్‌లో వైసీపీ విలీనం?
- షర్మిల అడ్డుకోవడంతో నిలిచిన విలీనం?
- వచ్చే ఏడాదికి కాంగ్రెస్‌లో కలవడం ఖాయమేనన్న బాలినేని
- బాలినేని వ్యాఖ్యలపై వైసీపీలో గందరగోళం
- అనుచరుల వద్ద బాలినేని వ్యాఖ్యలంటూ రచ్చ
- ఇప్పటిదాకా దానిని ఖండించని బాలినేని, జగన్
- అంటే మౌనం అంగీకరమేనా?
- విలీనం కంటే ముందే కాంగ్రెస్‌లో చేరాలా? కూటమిలో చేరాలానని చర్చ
- జాతీయస్థాయిలో రక్షణ కోసమే జగన్ విలీనమా?
- ఇప్పటికే కాంగ్రెస్ నేతలతో జగన్ భేటీలు?
- రాయబారం నిర్వహిస్తున్న ఓ తెలంగాణ మంత్రి?
- అందుకే బెంగళూరులో మకాం?
- వైసీపీ విలీనంపై సోషల్‌మీడియాలో హాట్‌టాపిక్

మిగతా.. 2లో



04

వివేకా హత్యపై విచారణ చేయించండి



04

టెర్రరిజం, నక్సలిజం అంతరించిపోతుంది



06

వరద బాధితులకు ఆపన్నహస్తం..

## నేనేం ఫాంహౌస్ సీఎంని కాదు...

# పని చేసే సీఎంని!

- నాటి సాయుధ పోరాటమే మాకు స్ఫూర్తి
- తెలంగాణ అంటే త్యాగం
- హైడ్రా వెనుక రాజకీయ కోణం లేదు
- హైదరాబాద్ భవిష్యత్‌కు హైడ్రా గ్యారెంటీ
- 18 వేల కోట్ల రూపాయలు, 22 లక్షల రైతుల ఖాతాల్లో వేసిన చరిత్ర దేశంలో ఎక్కడ్కైనా ఉందా?
- హక్కుల సాధన కోసం ఎన్ని సార్లైనా ఢిల్లీకి వెళతా
- ఢిల్లీ ఏ పాకిస్తాన్ లోనో, బంగ్లాదేశ్ లోనో లేదు
- ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




హైదరాబాద్,మహానాడు:

తెలంగాణ బానిస సంకెళ్లు తెంచిన చారిత్రాత్మక ఘట్టం 1948 సెప్టెంబర్ 17న ఇదే హైదరాబాద్ గడ్డపై ఆవిష్కృతమైంది.తెలంగాణ అంటే త్యాగం. ఆ త్యాగాలకు ఆద్యుడు దొడ్డి కొమురయ్య. నాటి సాయుధ పోరాటంలో ఎందరో ప్రాణ త్యాగాలు చేశారు.ఆ నాటి సాయుధ పోరాటంలో అమరులైన వీరులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నా.

తెలంగాణ ప్రజలకు "ప్రజా పాలన దినోత్సవ" శుభాకాంక్షలు.

మిగతా.. 2లో

- పోలవరానికి ఇచ్చిన కేంద్ర నిధులను మళ్లించారు
- పంచాయతీరాజ్ విభాగంలో రూ.990 కోట్లు మళ్లించారు
- సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియా సమావేశం



# కేంద్రం ఇచ్చిన డబ్బులకు యూసీలు ఇవ్వలేదు

విజయవాడ,మహానాడు:

భవానీపురంలో వరద ఓవర్ ఫ్లో జరిగింది. గత పాలకుల నిర్లక్ష్యం, అక్రమాలు శాపంగా మారింది. బుడమేరు పనులు పూర్తి చేసి ఉంటే ఇబ్బంది వచ్చేది కాదు. బుడమేరును పూర్తిగా దురాక్రమణ, కబ్జాలు చేశారు. వంద రోజుల్లో విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటూ ముందుకెళ్తున్నాం.

మూడు బోట్లు వదిలిపెడితే కౌంటర్ వెయిట్‌ను ఢీకొట్టాయి. 11.43 లక్షల క్యూసెక్కుల వరద వచ్చే సమయంలో బోట్లు వదిలారు. సాధారణ స్థితికి రావడానికి 10 రోజులు పట్టింది. గత ప్రభుత్వం ఉండి ఉంటే ఆరు నెలలైనా సరిపోయేది కాదు.

కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బులకు యూసీలు ఇవ్వలేదు. పోలవరానికి ఇచ్చిన కేంద్ర నిధులను మళ్లించారు. పంచాయతీ రాజ్ విభాగంలో రూ.990 కోట్లు మళ్లించారు. ధాన్యం ఇచ్చిన రైతులకు రూ.1650 కోట్లు బకాయిలు, రూ.10.5 లక్షల కోట్లు అప్పు.. రూ.లక్ష కోట్ల బిల్లు చెల్లించాలి. ఖర్చుపెట్టిన డబ్బులను ఖాతాలో చూపలేదు.

వరదల బాధితుల సాయానికి భారీ స్పందన వచ్చింది. ప్రతి ఇంటికి రూ.25 వేలు ఆర్థిక సాయం చేస్తున్నాం. మొదటి అంతస్తులో ఉండేవారికి రూ.10 వేలు ఆర్థికసాయం. ఇళ్లలో నీళ్లు వచ్చిన బాధితులకు రూ.10 వేలు ఆర్థికసాయం. చిరు వ్యాపారులకు రూ.25 వేలు ఆర్థికసాయం.

నష్టపోయిన ఎంఎస్ఎంఈలకు ఆర్థిక సాయం. రూ.40 లక్షల నుంచి రూ.1.5 కోట్ల టర్నోవర్ ఉన్న ఎంఎస్ఎంఈలకు రూ.లక్ష, రూ.1.5 కోట్లకు పైగా టర్నోవర్ ఉన్న ఎంఎస్ఎంఈలకు రూ.1.5 లక్షలు. బైకుల బీమా, మరమ్మతులకు సంబంధించి 9 వేలకు పైగా క్లెయిమ్ లు. ద్విచక్ర వాహనదారులు రూ.71 కోట్ల మేర క్లెయిమ్ చేశారు. రూ.6

మిగతా.. 2లో

- జనంపై దండెత్తుతున్న కూటమి ఎమ్మెల్యేలు
- ఇసుక, మైనింగ్, పేకాట క్లబ్‌లలో వాటాలు
- పార్టీ మారిన వైసీపీ ఎమ్మెల్యేల ఇలాకాల్లో ఇంకా 'పాత వాసన'లే
- పార్టీ మారిన ఎమ్మెల్యేలకు తమ అర్హత చెప్పుకునే దుస్థితి
- టీడీపీ కార్యకర్తలను పట్టించుకోని పాత వైసీపీ ఎమ్మెల్యేలు
- టీడీపీలో చేరిన వైసీపీ ఎమ్మెల్యేలదే హవా
- సోమిరెడ్డిని వేధించిన పోలీసులకు పెద్దపీట
- కాకాణిని మెప్పించిన అధికారులకు పోస్టింగులు
- బాబును అర్ధరాత్రి నడిపించిన పోలీసులకు కీలక పోస్టింగులు
- అనపర్తి, అమలాపురంలో ఆ మంత్రిదే హవా
- గోదావరిలో పనులు 'సాన'బెడుతున్న ఆ నేత
- మైనింగ్, శాండ్, ల్యాటరైట్‌లో 'సాన'బెడుతున్న వైనంపై ఆగ్రహం
- జనసేన ఎమ్మెల్యేలున్న చోట అనాధగా మారిన టీడీపీ శ్రేణులు
- ఎన్నికల్లో కోట్లు ఖర్చయినందున రికవరీ చేసుకుంటున్నారట
- కూటమిని బద్నామ్ చేస్తున్న ఎమ్మెల్యేలు

11 లో

# దారి తప్పుతున్న తమ్ముళ్లు



# అక్టోబర్ 1 నుంచి నూతన మద్య విధానం అమలు

- గతంలో మద్యం దుకాణాల్లో సొంత బ్రాండ్లు ప్రవేశపెట్టారు
- మద్యపాన నిషేధం చేస్తామని మాయమాటలు చెప్పారు
- ప్రభుత్వ ఆదాయం గత పాలకుల జేబుల్లోకి వెళ్ళింది
- ఎక్సైజ్ వ్యవస్థను భ్రష్టు పట్టించారు
- మల్టీ నేషనల్ కంపెనీలు వెనక్కి వెళ్ళిపోయాయి
- నాసిరకం బ్రాండ్లు తెచ్చి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడారు
- క్షేత్రస్థాయిలో సంఘాల నుంచి నివేదికలు తెప్పించుకున్నాం



3 లో

- 6 రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలను పరిశీలించాం
- గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు
- ప్రజారోగ్యం దృష్ట్యా కొత్త ఎక్సైజ్ విధానం
- నూతన మద్యం పాలసీపై మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు



04

రేవంత్ రెడ్డి సూపర్



08

భారత్‌కు భవిత మోదీనే

## 100 రోజుల్లో.... ఇదీ మా ప్రోగ్రెస్ కార్డు

- 9 నెలల మీ పాలనలో కాంగ్రెస్ చేసిందేమిటి?
- జవాబివ్వకుంటే ప్రజలు కాంగ్రెస్ ను క్షమించబోరు
- రైతు ఆదాయాన్ని రెట్టింపు చేయడమే మా లక్ష్యం
- మహిళల కోసం రూ.3 లక్షల కోట్లు కేటాయింపు
- కనీస మద్దతు ధర కోసం రూ.2 లక్షలు కోట్లు కేటాయించినం
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- మోదీ 100 రోజుల ప్రోగ్రెస్ రిపోర్ట్‌ను వెల్లడించిన బండి సంజయ్

3 లో

# ఇచ్చిన మాట నెరవేర్చిన మంత్రి లోకేశ్


- 'యువగళం పాదయాత్ర' సందర్భంగా ఇచ్చిన మాటను నెరవేర్చిన లోకేశ్
- చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు
- బంగారుపాళ్యం, ఐరాల, అరగొండ ప్రాంతాలకు చెందిన రోగులకు ఊరట



పూతలపట్టు,మహానాడు:

మంత్రి నారా లోకేశ్ తన 'యువగళం పాదయాత్ర' సందర్భంగా ఇచ్చిన మాటను తాజాగా నెరవేర్చారు. 'యువగళం.. మనగళం' నినాదంతో మొదట చిత్తూరు జిల్లా కుప్పం నుంచి లోకేశ్ పాదయాత్ర ప్రారంభించారు. ఇందులో భాగంగా పాదయాత్ర పూర్తయిన ప్రతి 100 కిలోమీటర్ల వద్ద ఒక శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మొదటి 100 కిమీ మైలురాయిని చిత్తూరు జిల్లా

మిగతా.. 2లో



# కేజ్రీవాల్ రాజీనామా

- శాసన సభా పక్ష నేతగా అతిశీ

ఢిల్లీ,మహానాడు:

ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేశారు. కాబోయే ముఖ్యమంత్రి అతిశీ, ఇతర కేబినెట్ మంత్రులతో కలిసి ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాకు ఆయన తన రాజీనామా పత్రాన్ని అందించారు.

మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 18, సెప్టెంబర్ 2024 ||



# 'మార్పు' ట్రస్ట్ విరాళం రూ. 4 లక్షలు

### సీఎం చంద్రబాబుకు చెక్ అందజేత

విజయవాడ, మహానాడు: విజయవాడ వరద బాధితుల సహాయార్థం ' మార్పు' ట్రస్ట్ (మనోరమ, అర్జునరావు పబ్లిక్ యుటిలిటీ ట్రస్ట్) సీఎం సహాయ నిధికి రూ. 4 లక్షల చెక్‌ను అందించింది. మంగళవారం సీఎం కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ట్రస్ట్ డైరెక్టర్ రావూరి సూయజ్, ట్రస్టీలు రావూరి సాదిక్, రావూరి కోటేశ్వరరావు కలిసి చెక్ ను అందజేశారు. మార్పు ట్రస్ట్ వ్యవస్థాపక ట్రస్టీ స్వాతంత్ర్య సమరయోధురాలు మనోరమ పేరిట ఈ చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా, అశోక్ నగర్ కార్పొరేటర్ పాల్గొని ట్రస్ట్ దాతృత్వానికి, ప్రజా సంక్షేమం పట్ల నిబద్ధతకు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు.



## ఇచ్చిన మాట నెరవేర్చిన మంత్రి లోకేశ్

మొదటి పేజీ తరువాయి..

బంగారుపాళ్యంలో పూర్తి చేసుకున్నారు. దాంతో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో గ్రామంలో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని లోకేశ్ ఆవిష్కరించిన శిలాఫలకంలో పొందుపరిచారు.

అలా ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం తాజాగా వంద రోజులు పూర్తి చేసుకోవడంతో బంగారు పాళ్యంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్



కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. దీనిలో భాగంగా కావాల్సిన యంత్రాలు, స్పెషల్ నీటి శుద్ధి పరికరాలు, పడకలను సెంటర్‌లో ఏర్పాటు చేశారు.

బంగారుపాళ్యం, ఐరాల, అరగొండ తదితర ప్రాంతాలకు చెందిన సుమారు 72 మంది డయాలసిస్ రోగులు ప్రస్తుతం చిత్తూరుకు వెళ్లి డయాలసిస్ చేయించుకుంటున్నారు. ఇకపై వారికి ఆ అవసరం లేదు. ఈ కేంద్రం వారందరికీ ఉపయోగకరంగా ఉంటుందని ఆసుపత్రి సిబ్బంది పేర్కొన్నారు.

## కేజ్రీవాల్ రాజీనామా

మొదటి పేజీ తరువాయి..

ఆమ్ ఆద్మీ పార్టీ నూతన శాసన సభా పక్ష నేతగా అతిశీ ఎంపికైనట్లు తెలిపారు. మరో వారం రోజుల్లో ఢిల్లీ నూతన సీఎంగా అతిశీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

### నిజాయితీ నిరూపించుకోవాలనే ఉద్దేశంతోనే: గోపాల్ రాయ్

ఢిల్లీ ప్రయోజనాల దృష్ట్యా జైల్లో ఉన్నప్పుడు రాజీనామా చేయవద్దని కేజ్రీవాల్ భావించారని, అందుకే ఆయన బయటకు వచ్చాక రాజీనామా చేస్తున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ నేత, ఢిల్లీ మంత్రి గోపాల్ రాయ్ వెల్లడించారు. జైలు నుంచి బయటకు వచ్చాక ఢిల్లీ ప్రజల ముందు తన నిజాయితీ నిరూపించుకోవాలనే ఉద్దేశంతో రాజీనామా చేసినట్లు తెలిపారు. కేజ్రీవాల్ ప్రజాకోర్టుకు వెళ్లాలని నిర్ణయించుకున్నారన్నారు. ప్రజలు మరోసారి సీఎంగా ఎన్నుకునే వరకు ఆయన ఆ పదవిలో కొనసాగబోరన్నారు.

## నులి పురుగుల నివారణ మందు పంపిణీ

నరసరావుపేట, మహానాడు: స్థానిక మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవంలో విద్యార్థినివిద్యార్థులకు నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పి.అరుణ్ బాబు, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, ఆరోగ్య, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ జెండా పీకేస్తారా?

మొదటి పేజీ తరువాయి..

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైసీపీ జెండా పీకేస్తున్నారా? దాని స్థానంలో కాంగ్రెస్ జెండా ఎగరేసేందుకు మానసికంగా సిద్ధమవుతున్నారా? అన్న ప్రయత్నాలను చెల్లి షర్మిల అడ్డుకున్నారా? అయినా సరే వచ్చే ఏడాదిలోగా వైసీపీ దుకాణం మూసి, కాంగ్రెస్‌లో కలిసేందుకు జగన్ నిర్ణయించుకున్నారా?... జగన్‌కు సమీప బంధులు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి తన అనుచరుల వద్ద విప్పిన ఈ గుట్టు ఇప్పుడు రాజకీయవర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

ఎన్నికల్లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిగా ఏర్పడి విజయం సాధించినప్పటికీ, జగన్ చెక్కుచెదరలేదు. కారణం తనకున్న రాజ్యసభ సభ్యుల బలం. ఎన్డీయేలో తనకున్న లైజనింగ్! అయితే ఆ కల కూడా చెదురుతోంది. ఇప్పటికి ఇద్దరు ఎంపీలు రాజీనామా చేశారు. మరికొందరు బీజేపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు.

చివరకు పార్టీలో నెంబర్‌టూ, జగన్ కేసులో సహ ముద్దాయి విజయసాయిరెడ్డి సైతం.. తాను పార్టీ మారడం లేదు. జగన్‌తోనే ఉంటానని పాతివ్రత్యం నిరూపించుకోవలసిన పరిస్థితి. చివరాఖరకు జగన్‌తో ఎంతమంది ఎంపీలుంటారో తెలియని గందరగోళం.

ఇటు చూస్తే చెల్లెలు షర్మిల.. అధికార వియోగంలో ఉన్న తనపైనే ఇంకా విమర్శనాస్త్రాలు సంధిస్తున్న ఇబ్బందికర పరిస్థితి. అటు చూస్తే.. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ కూటమి మళ్లీ బలపడుతున్న వైనం. ఎన్డీఏలో టీడీపీ ఉన్నందున, ఇక బీజేపీపై ఆశలు వదులుకోవలసిందే. వ్యాపారస్తుడైన జగన్.. ఈ తీసివేతలు-కూడికలు బేరీజు వేసుకున్న తర్వాతనే, వైసీపీని కాంగ్రెస్‌లో విలీనం చేయాలని మానసికంగా నిర్ణయించినట్లు తెలిసింది.

అందులో భాగ ంగా జగన్ ఈపాటికే పలు విడతల్లో, కాంగ్రెస్ జాతీయ నేతలతో చర్చించినట్లు ప్రచారం జరుగుతోంది. తన తండ్రికి సన్నిహితుడైన కర్నాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్, తెలంగాణలో తన పార్టీనుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లి, ఇప్పుడు కాంగ్రెస్‌లో సీఎం రేవంత్‌తో సమానంగా చక్రం తిప్పుతున్న ఓ మంత్రితో, రాయబారం సాగిస్తున్నట్లు సోషల్‌మీడియాలో వెల్లువెత్తుతున్న విషయం తెలిసిందే. అసలు జగన్ తాడేపల్లి, హైదరాబాద్ లోటస్‌పాండ్‌లో కాకుండా, బెంగళూరులోనే ఎక్కువకాలం ఉండటం వెనుక రహస్యం కూడా అదేనంటున్నారు. 'జగన్ తాడేపల్లి, హైదరాబాద్ వస్తే ఆయన ఎవరిని కలుస్తున్నారో అందరికీ తెలుస్తుంది. పైగా హైదరాబాద్ లోటస్‌పాండ్‌లో షర్మిల ఉండటంతో హైదరాబాద్‌లో ఉండలేని పరిస్థితి. అదే బెంగళూరులో ఉంటే ఎవరి దృష్టి పడదు. అందుకే ఆయన అక్కడే ఉంటున్నార'ని ఓ వైసీపీ కీలకనేత అసలు రహస్యం వెల్లడించారు.

జగన్ సీఎంగా ఉన్నప్పుడు.. ఏపీలో వేల కోట్ల కాంట్రాక్టులు పొందడమే కాకుండా, ఆయన సిఫార్సుతో కేసీఆర్ సర్కారులో కాంట్రాక్టులు పొందిన ఆ మంత్రి సైతం, జగన్‌ను కాంగ్రెస్‌లోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారన్నది సోషల్‌మీడియా కథనాల సారాంశం. కాగా ఏపీలో జగన్ సర్కారు మారిన ప్పటికీ, జగన్ సన్నిహితుడైన ఆ తెలంగాణ మంత్రి కంపెనీకే మైనింగ్ సీనరేజీ కాంట్రాక్టులు కొనసాగిస్తుండటం మరో విశేషం.

కాగా.. వైసీపీ త్వరలో కాంగ్రెస్‌లో విలీనమవుతుందని.. జగన్ సమీప బంధువైన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలుకు చెందిన తన అనుచరుల వద్ద వ్యాఖ్యానించినట్లు సోషల్‌మీడియాలో, గత రెండురోజుల నుంచి జోరుగా ప్రచారం జరుగుతోంది. "జగన్ వైసీపీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తాడు. ఆమేరకు చర్చలు జరుగుతున్నాయి. కానీ దానిని షర్మిల అడ్డుకోవడంతో ఇప్పటికి ఆగిపోయింది. కానీ వచ్చే ఏడాదికల్లా వైసీపీని కాంగ్రెస్‌లో విలీనం చేయడం ఖాయమ"ని తన అనుచరుల వద్ద వ్యాఖ్యానించినట్లు సోషల్‌మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది.

కానీ దానిని అటు బాలినేని గానీ, ఇటు జగన్ గానీ ఖండించకపోవడం బట్టి.. అది నిజమేనన్న ఆందోళన వైసీపీ నేతల్లో మొదలయింది. దానితో ముందుగానే కాంగ్రెస్‌లోకి వెళ్లాలా? జగన్‌తో వెళ్లాలా? అన్న చర్చ మొదలయింది. అయితే రాయలసీమకు చెందిన మెజారిటీ వైసీపీ నేతలు మాత్రం, కాంగ్రెస్‌లో చేరేందుకే సిద్ధమవుతున్నారని తెలుస్తోంది.

అయితే ఇదంతా ఉత్తి ప్రచారమేనని, బీజేపీకి కాంగ్రెస్ బూచిని చూపి రాజకీయ రక్షణ సంపాదించేందుకు ఈ ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు కొట్టిపారేస్తున్నారు. 'వాళ్లకు మతిభ్రమించింది.

దానితో ఏం మాట్లాడుతున్నారో వాళ్లకే అర్ధం కావడం లేదు. ఏపీలో కాంగ్రెస్‌ను నాశనం చేసిన జగన్‌ను కాంగ్రెస్‌లో ఎలా చేర్చుకుంటారు? అసలు రాహుల్‌కు జగనంటేనే తగని కోపం' అని కాంగ్రెస్‌లో ఓ కీలక నేత ప్రశ్నించారు.

## పులివెందుల ఎమ్మెల్యే జగన్...
# మీకు పుస్తకం గురించి తెలుసా?

### వేలాది పాఠశాలలను మూసివేసిన ఘనుడివి నువ్వే..

### - టీచర్లను మద్యం షాపుల వదద కాపలా పెట్టిన ఘనత నీదే..

### ఏపీ మహిళ, శిశు సంక్షేమం, గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



విజయవాడ, మహానాడు: ఏం చదివావో తెలియదు.. ఎక్కడ చదివావో తెలియదు.. ఏ స్కూలో తెలియదు. ఏ కాలేజీయో అస్సలు తెలియదు. నువ్వు విద్యాశాఖ గురించి, పరీక్షల గురించి, స్టేట్ ఉ సెంట్రల్ సిలబస్ గురించి లెక్చర్ ఇవ్వడం చాలా వింతగా, విడ్డూరంగా ఉంది.. జగన్! అని ఏపీ మహిళ, శిశు సంక్షేమం, గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి విమర్శించారు. ఈ మేరకు ఆమె మీడియాతో మాట్లాడారు. మంత్రి లోకేష్ చదువు ఏమిటో నీకు తెలుసా? విదేశాల్లో చదివిన బెస్ట్ స్టూడెంట్ కాలిఫోర్నియాలో స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో చదివిన తెలివైన వ్యక్తి.. అతని విజ్ఞానం ముందు నీవెంత జగన్? అతని గురించి మాట్లాడే అర్హత నీకు ఉందా జగన్? కనీస అవగాహన లేకుండా, రాత్రి ఆత్మలతో మాట్లాడి ఉదయం నువ్వు తీసుకున్న నిర్ణయం వలన ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల పాలిట శాపంగా మారింది. ప్రభుత్వ పాఠశాలలు మూసేయడం, టీచర్‌లను మద్యం షాపుల వద్ద కాపలా పెట్టడం, టీచర్లకు మరుగుదొడ్ల ఫోటోలు పెట్టమని ఒత్తిడి చేయడం లాంటి పనులు చేసిన నీ ఘనత ప్రజలు మరచిపోకుండా నిన్ను ఇంటికి పంపారు .. ఇప్పటికైనా పిచ్చిమాటలు మానుకో అని హితవు పలికారు.

## నిమజ్జన కార్మికుల విశ్రాంతికి ఏర్పాట్లు చేయండి

### - సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం



హైదరాబాద్, మహానాడు: గణేష్ విగ్రహాలు నిమజ్జనం చేస్తున్న కార్మికులు, ఇతర సిబ్బంది, అధికారులు విశ్రాంతి తీసుకునేందుకు తగు ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆయన మంగళవారం నిమజ్జనం వద్ద పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. క్రేన్ డ్రైవర్స్, ఇతర సిబ్బంది అప్పుడప్పుడు విశ్రాంతి తీసుకునేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. మూడు షిఫ్టుల్లో డ్రైవర్స్ ,ఇతర సిబ్బందికి విధులు కేటాయించేలా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. నిమజ్జనం ప్రక్రియ ముగిసే వరకు అందరూ సమన్వయంతో పనిచేయాలని, ఎప్పటికప్పుడు పరిస్థితులను అంచనా వేస్తూ అలెర్ట్ గా ఉండాలని పోలీస్ యంత్రాంగాన్ని సీఎం అప్రమత్తం చేశారు.

# నేనేం ఫాంహౌస్ సీఎంని కాదు... పని చేసే సీఎంని!

మొదటి పేజీ తరువాయి..

సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రస్థానంలో అత్యంత కీలకమైన రోజు. ఈ శుభదినాన్ని ఎలా నిర్వచించుకోవాలన్న విషయంలో ఇప్పటి వరకు భిన్నాభిప్రాయాలు ఉన్నాయి.కొందరు విలీన దినోత్సవమని, కొందరు విమోచన దినోత్సవమని సంబోధిస్తున్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించాం.

స్వప్రయోజనాల కోసం నాటి అమరుల త్యాగాలను పలచన చేసేలా ప్రవర్తించడం సరికాదని ప్రజా ప్రభుత్వం భావించింది. అందుకే... ఈ శుభదినానికి ప్రజా కోణాన్ని జోడిస్తూ... "ప్రజా పాలన దినోత్సవం" గా నామకరణం చేశాం. ప్రజా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష.వారి ఆలోచన.ఇది నాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి.

మనం జాగ్రత్తగా గమనిస్తే... తెలంగాణ భౌగోళిక స్వరూపం బిగించిన పిడికిలి మాదిరిగా ఉంటుంది. పిడికిలి పోరాటానికి సింబల్.తెలంగాణలో అన్ని జాతులు, అన్ని కులాలు, మతాలు కలిసికట్టుగా ఉంటాయన్న సందేశం ఇందులో ఇమిడి ఉంది.ఈ ఐక్యతను, ఈ సమైక్యతను దెబ్బతీసే విధంగా సెప్టెంబర్ 17ను కొందరు వివాదాస్పదం చేసే ప్రయత్నం చేయడం క్షమించరాని విషయం.బిగించిన పిడికిలి కొండలన్నైనా పిండి చేయగలదు.

ఐక్యంగా, సమైక్యంగా ఉండే తెలంగాణకు బిగించిన పిడికిలికి ఉన్నంత శక్తి ఉంది. ఇది నాలుగు కోట్ల ప్రజల పిడికిలి.ఇది ఎప్పటికీ అలాగే ఉండాలి. పెత్తందార్లపై, నియంతలపై ఈ పిడికిలి ఎప్పటికీ పోరాట సంకేతంగా ఉండాలి.గడచిన పదేళ్లలో తెలంగాణ నియంత పాలనలో మగ్గిపోయింది. ఆ బానిస సంకెళ్లను తెంచడానికి మాకు స్ఫూర్తి సెప్టెంబర్ 17.

నేను పీసీసీ అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రజలకు మాట ఇచ్చాను. తెలంగాణను నియంత పాలన నుండి విముక్తి చేస్తానని చెప్పాను. గజ్వేల్ గడ్డ మీద 2021 సెప్టెంబర్ 17 నాడు "దళిత - గిరిజన ఆత్మగౌరవ దండోరా" మోగించినం. 2023 డిసెంబర్ 3 నాడు తెలంగాణకు స్వేచ్ఛను ప్రసాదించడంలో మాకు స్ఫూర్తి నాటి సాయుధ పోరాటమే.

మా ఆలోచన, మా ఆచరణ ప్రతీది ప్రజా కోణమే. అందుకే ఈ శుభ దినాన్ని "ప్రజా పాలన దినోత్సవం" గా అధికారికంగా నిర్వహిస్తున్నాం.ప్రాణ త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో పాలన పారదర్శకంగా ఉండాలి. బాధ్యతగా ఉండాలి.ప్రతి నిర్ణయంలో ప్రజల కోణం ఉండాలి.అమరుల ఆశయాలు ఉండాలి. యువత ఆకాంక్షలు ఉండాలి.మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుండి ఆ దిశగానే అడుగులు వేస్తున్నాం.

పదేళ్లలో విధ్వంసమైన తెలంగాణను సాంస్కృతికంగా, ఆర్థికంగా పునరుజ్జీవం చేయాల్సిన అవసరాన్ని మేం గుర్తించాం. తెలంగాణ సంస్కృతి అంటే మా ఇంటి సంస్కృతి, తెలంగాణ అస్థిత్వం అంటే మా కుటుంబ అస్థిత్వం అని గత పాలకులు భావించారు. తెలంగాణ జాతి తమ దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉందని భ్రమించారు. మన సంస్కృతిని, మన స్వాభావిక లక్షణాన్ని అర్థం చేసుకునే ఉద్దేశం వారికి లేదు. నిజాంనే మట్టి కరిపించిన చరిత్ర తెలంగాణకు ఉన్నదన్న విషయం విస్మరించారు.

మీ బిడ్డగా తెలంగాణ గుండె చప్పుడు తెలిసిన వాడిగా...అధికారంలోకి రాగానే సాంస్కృతిక పునరుజ్జీవనానికి నాంది పలికాను. అందెశ్రీ రచించిన "జయ



జయహే తెలంగాణ జననీ జయకేతనం" గీతాన్ని మన రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించాం.తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవనానికి శ్రీకారం చుట్టినం. తెలంగాణ రాష్ట్ర సంక్షిప్త నామం TS ను TG గా మార్చాం. ఇది కేవలం అక్షరాల మార్పు కాదు... ప్రజల ఆకాంక్షల తీర్పు. రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన సచివాలయంలో ఇటీవలే తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ చేసుకున్నాం. డిసెంబర్ 9 నాడు మన తల్లి విగ్రహావిష్కరణ అంగరంగ వైభవంగా జరపబోతున్నాం.

తెలంగాణ సాంస్కృతిక సారథి గద్దర్ పేరుతో సినిమా అవార్డులు ఇవ్వాలని నిర్ణయించాం.కోఠిలోని మహిళా విశ్వవిద్యాలయానికి పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పేరు పెట్టుకున్నాం.ఇలా... ప్రతి ఆలోచనలో తెలంగాణ సాంస్కృతిక పూర్వ వైభవం దిశగా సాగుతున్నాం.

గత పదేళ్లలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కుక్కలు చింపిన విస్తరిలా తయారు చేశారు. 7 లక్షల కోట్ల అప్పు... ప్రతి నెలా 6 వేల 500 కోట్ల మేర అసలు, వడ్డీ కలిపి బకాయిలు చెల్లించాల్సిన పరిస్థితుల్లో మేం బాధ్యతలు స్వీకరించాం. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేయడం, ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడం ఒక సవాల్‌గా స్వీకరించాం. అప్పుల పునర్వ్యవస్థీకరణ ద్వారా పరిస్థితిని చక్కదిద్దేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తున్నాం.ఆదాయ లీకేజీలు అరికట్టాం.

కేంద్రం నుండి మన హక్కుగా రావాల్సిన ప్రతి పైసా తెచ్చుకోవడానికి గట్టి ప్రయత్నాలు చేస్తున్నాం. ఈ విషయంలో భేషజాలకు పోకుండా నేనే స్వయంగా పలు సార్లు ఢిల్లీ వెళ్లా.ప్రధాన మంత్రితో సహా కేంద్ర మంత్రులందరినీ కలిసి, వినతి పత్రాలు ఇస్తున్నాం.నా ఢిల్లీ పర్యటనల మీద కొందరు విమర్శలు చేస్తున్నారు.

కాలు కదపకుండా ఇంట్లో సేద తీరడానికి నేనేం ఫాంహౌస్ ముఖ్యమంత్రిని కాదు... పని చేసే ముఖ్యమంత్రిని. నా స్వార్థం కోసమో, వ్యక్తిగత పనుల కోసమో నేను ఢిల్లీకి వెళ్లడం లేదు. ఢిల్లీ ఏ పాకిస్తాన్ లోనో, బంగ్లాదేశ్ లోనో లేదు.అది మన దేశ రాజధాని. ఇది ఫెడరల్ వ్యవస్థ.

రాష్ట్రాలకు, కేంద్రానికి మధ్య అనేక అంశాలుంటాయి. రాష్ట్రం నుండి మనం పన్నుల రూపంలో కొన్ని వేల కోట్లు కడుతున్నాం. అందులో మన వాటా తిరిగి తెచ్చుకోవడం మన హక్కు. ఆ హక్కుల సాధన కోసం ఎన్ని సార్లైనా ఢిల్లీకి వెళతా. ఇటీవల 16వ ఆర్థిక సంఘం ముందు కూడా గట్టిగా మన వాదనలు వినిపించాం. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు 50 శాతం వాటా ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశాం.

మన రాష్ట్రాన్ని ప్రపంచ వేదికపై "ఫ్యూచర్ స్టేట్" గా బ్రాండ్ చేస్తున్నాం. పెట్టుబడుల ఆకర్షణలో ఇదొక వ్యూహాత్మక ప్రయత్నం.ఇటీవల బేగరి కంచె వద్ద ఫోర్త్ సిటీకి శంకుస్థాపన చేసుకున్నాం.మూసీ సుందరీకరణ హైదరాబాద్ రూపు రేఖలను మార్చి వేస్తుందనడంలో సందేహం లేదు.ఈ ప్రాజెక్టు కేవలం పర్యాటక ఆకర్షణ మాత్రమే కాదు.వేలమంది చిరు, మధ్య తరగతి వ్యాపారులకు ఒక ఎకనామిక్ హబ్‌గా తీర్చి దిద్దబోతున్నాం.

తెలంగాణలో యువ వికాసం కోసం ప్రజా ప్రభుత్వం ద్విముఖ వ్యూహంతో ముందుకు వెళుతోంది.ఒకవైపు గడచిన పదేళ్లుగా రాష్ట్రానికి పట్టిన మత్తును వదిలిస్తున్నాం.మాదకద్రవ్యాల నియంత్రణ, నిర్మూలన విషయంలో కఠినంగా ఉంటున్నాం. టీ - న్యాబ్‌ను బలోపేతం చేశాం. మరోవైపు క్రీడలను ప్రోత్సహిస్తున్నాం. పారాలింపిక్స్‌లో పతకాలు సాధించిన తెలంగాణ బిడ్డలను ఘనంగా గౌరవించుకున్నాం.

ఇటీవలే ఇంటర్ కాంటినెంటల్ ఫుట్‌బాల్ పోటీలను హైదరాబాద్‌లో నిర్వహించుకున్నాం.యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుతో యువతలో నైపుణ్యాలకు పదును పెడుతున్నాం... ఉపాధి, ఉద్యోగ భద్రతకు భరోసా ఇవ్వబోతున్నాం.యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు తెలంగాణ క్రీడా చరిత్రలో ఒక కీలక మలుపు కాబోతోంది.

క్రీడలు సమాజ వికాసంలో కీలక పాత్ర పోషిస్తాయని మేం నమ్ముతున్నాం. తెలంగాణ ఫ్యూచర్ స్టేట్‌గా మాత్రమే కాదు... క్లీన్ స్టేట్‌గా కూడా ఉండాల్సిన అవసరం ఉంది. నేను గతంలో చెప్పినట్టు ఆర్థిక, సాంస్కృతిక పునరుజ్జీవం మాత్రమే కాదు.పర్యావరణ పునరుజ్జీవనం కూడా జరగాల్సిన అవసరం ఉంది.అందుకే హైడ్రాను ఏర్పాటు చేశాం.

ఒకప్పుడు లేక్ సిటీగా పేరు పొందిన హైదరాబాద్.. ఫ్లడ్స్ సిటీగా దిగజారిపోవడానికి కారణం గత పదేళ్ళ పాలకుల పాపమే.వాటి ప్రక్షాళన కోసమే హైడ్రా ఏర్పాటు చేశాం.చెరువులు, నాలాలు కాపాడుకోకపోతే భవిష్యత్ తరాలు భారీ మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఉంటుంది. ఇటీవల కేరళలో ప్రకృతి విలయ తాండవం మనం చూశాం.వేలాది ప్రాణాలు ప్రకృతి ప్రకోపానికి బలయ్యాయి.ఆ పరిస్థితి హైదరాబాద్‌కు రాకూడదు.

హైడ్రా వెనుక రాజకీయ కోణం లేదు... స్వార్థం లేదు. అదొక పవిత్ర కార్యం.... ప్రకృతిని కాపాడుకునే యజ్ఞం....దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలి. కొందరు భూ మాఫియాగాళ్లు పేదలను ముందు పెట్టి హైడ్రా లక్ష్యాన్ని నీరుగార్చే ప్రయత్నంలో ఉన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా హైడ్రా ఆగదు. హైదరాబాద్ భవిష్యత్‌కు హైడ్రా గ్యారెంటీ ఇస్తుంది. ఇది నా భరోసా. ప్రజలు సహకరించాల్సిందిగా కోరుతున్నా.

ప్రజా సంక్షేమం విషయంలో కాంగ్రెస్‌కు ట్రాక్ రికార్డు ఉంది. సంక్షేమం విషయంలో మా రికార్డును మేమే తిరగ రాస్తున్నాం.మిగులు బడ్జెట్‌తో రాష్ట్రాన్ని అప్పగిస్తే.గత పాలకులు పదేళ్ల కాలంలో కేవలం లక్ష రూపాయల వరకు రైతు రుణమాఫీ చేయలేకపోయారు. మేం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో ఏక కాలంలో 2 లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ చేశాం.

ఆరు నెలల వ్యవధిలో 18 వేల కోట్ల రూపాయలు, 22 లక్షల రైతుల ఖాతాల్లో వేసిన చరిత్ర దేశంలో ఎక్కడైనా ఉందా!?ఇదీ రైతుల విషయంలో మా కమిట్‌మెంట్.

మన ఆడబిడ్డలు 87 కోట్ల మంది ఉచిత బస్సు ప్రయాణం ద్వారా లబ్ధిని పొందారు. దీనివల్ల వాళ్లకు 2,958 కోట్ల రూపాయలు ఆదా అయ్యాయి. అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో ఈ పథకం మొదలు పెట్టాం. ఆరోగ్యశ్రీ పథకాన్ని ఐదు లక్షల నుండి పది లక్షల రూపాయలకు పెంచాం. ఆడబిడ్డలకు 500 రూపాయలకే వంట గ్యాస్ ఇచ్చి 43 లక్షల కుటుంబాలకు మేలు చేశాం. దీని కోసం ఇప్పటి వరకు 282 కోట్ల రూపాయల సబ్సిడీ మొత్తం చెల్లించాం.

200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వినియోగం ఉన్న ఇళ్లకు గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.ఈ పథకంలో 49 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి.దీని కోసం ఇప్పటి వరకు 965 కోట్ల రూపాయల మేర సబ్సిడీ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించింది. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఈ ఏడాది 4,50,000 ఇళ్లు నిర్మించబోతున్నాం.

ప్రతి ఇంటి నిర్మాణానికి ఈ పథకం ద్వారా 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేయబోతున్నాం.స్థలం లేని వారికి స్థలం కూడా ఇవ్వాలన్న ఆలోచన చేస్తున్నాం. నేతన్నల కోసం ఇటీవల ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ ప్రారంభించుకున్నాం.దీనికి తెలంగాణ ఉద్యమ దిక్సూచి స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నాం.

విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చేందుకు తెలంగాణ విద్యా కమిషన్‌ను ఇటీవలే ఏర్పాటు చేశాం.యువతకు శిక్షణతో పాటు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి పునాదిరాయి వేశాం.నిరుద్యోగుల భవిష్యత్‌కు భరోసానిచ్చే ప్రయత్నం మొదల్కెంది.

మూడు నెలల్లో 30 వేల ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చి యువతకు భవిష్యత్‌పై ఆశలు చిగురింపజేశాం. గ్రూప్ 1 ప్రాథమిక పరీక్షలు ఎలాంటి వివాదం లేకుండా పూర్తి చేశాం.11,062 పోస్టులతో ఉపాధ్యాయ నియామకాల కోసం డీఎస్సీ నిర్వహించాం.అసెంబ్లీలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తున్నాం.

ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ఇందిరా మహిళాశక్తి పథకం ప్రారంభించాం.వచ్చే ఐదేళ్లలో 63 లక్షల మంది ఆడబిడ్డలకు లక్ష కోట్ల రూపాయల రుణాలు ఇవ్వాలని సంకల్పించాం.మా మానిఫెస్టోలో చెప్పినట్లుగా మరణించిన గల్ఫ్ కార్మికుల కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఇవ్వడానికి నిర్ణయం తీసుకున్నాం.

గల్ఫ్ కార్మికుల పిల్లలకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ గురుకులాల్లో ఉచిత విద్యను అందివ్వబోతున్నాం. గల్ఫ్ కార్మికులు, ఇతర దేశాల్లో పనిచేస్తున్న మనవారి సమస్యలు వినడానికి... సత్వర పరిష్కారానికి ప్రజాభవన్‌లో "ప్రవాసీ ప్రజావాణి కేంద్రం" ఏర్పాటు చేస్తున్నాం.వీటితో పాటు గల్ఫ్ కార్మికుల సమస్యల అధ్యయనానికి, వాటి పరిష్కారాల కోసం ఒక కమిటీని వేసి దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తాం.

తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఎందరో మహనీయుల త్యాగఫలం మన తెలంగాణ.పరిపాలనలో, ప్రతి నిర్ణయం సందర్భంలో వారి త్యాగాలు మాకు గుర్తుంటాయి.నాలుగు కోట్ల ప్రజల సంక్షేమమే గీటురాయిగా పాలన ఉంటుంది. సెప్టెంబర్ 17 ఇకపై ప్రజా పాలన దినోత్సవం.తెలంగాణ ప్రజలే ఈ రాష్ట్ర ప్రస్థానానికి నావికులు. వారి ఆలోచనలే మా ఆచరణ.వారి ఆకాంక్షలే... మా కార్యాచరణ.

జనం గుండె చప్పుడు
# మహానాడు
3
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 18, సెప్టెంబర్ 2024 ||

## లడ్డును వేలం పాటలో దక్కించుకున్న ముస్లిం దంపతులు

- వెల్లివిరిసిన మత సామరస్యం
- దంపతులను మెచ్చుకుంటూ మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్

కాగజ్‌నగర్,మహానాడు:

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం భట్‌పల్లి గ్రామపంచాయతీ లో వినాయక మండపంలో గణేశుని లడ్డు వేలంలో రూ.13,216/- లకు అదే కాలనీకి చెందిన ముస్లి వేలంలో రూ.13216/- లకు అదే కాలనీకి చెందిన ముస్లిం దంపతులు అఫ్జల్ -ముస్కాన్ వేలంపాటలో దక్కించుకోవడం అందరినీ ఉత్సాపరిచింది. ఈ సందర్భంగా ముస్లిం దంపతులను స్థానికులు అభినందించారు. మతాలు-కులాల పేరుతో కొట్టుకుంటున్న ఈ రోజుల్లో ముస్లిం దంపతులు వినాయకుడి లడ్డును వేలం పాటలో కొనుగోలు చేయడం గొప్ప విషయమన్నారు.



## కేంద్ర ఇచ్చిన డబ్బులకు యూసీలు ఇవ్వలేదు

### కోట్లు చెల్లించాం.. 6 వేల క్లెయిమ్ లు పెండింగ్ ఉన్నాయి.

త్రిచక్రవాహనదారులకు రూ.10 వేలు ఆర్థికసాయం. ఎడ్ల బండ్లు కోల్పోయిన వారికి కొత్తగా అందజేస్తాం. ద్విచక్రవాహనాలకు రూ.3 వేలు ఆర్థికసాయం. చేనేత కార్మికులకు రూ.15 వేలు ఆర్థికసాయం. మగ్గం కోల్పోయిన చేనేత కార్మికులకు రూ.25 వేలు సాయం. ఫిషింగ్ బోట్లకు నెట్ దెబ్బతిని పాక్షిక ధ్వంసమైతే రూ.9 వేలు.

ఫిషింగ్ బోట్లకు నెట్ దెబ్బతిని పూర్తి ధ్వంసమైతే రూ.20 వేలు - ఫిషింగ్ బోట్ల(మోటార్)కు నెట్ దెబ్బతిని పూర్తిగా ధ్వంసమైతే రూ.25 వేలు. హెక్టార్ ఫిషింగ్ ఫామ్ డీసిల్టేషన్, రెస్టిరేషన్ కు రూ.15 వేలు. పశువులకు రూ.50 వేలు, ఎద్దులకు రూ.40 వేలు సాయం దూడలకు రూ.25 వేలు, గొర్రెలకు రూ.7500 సాయం కోళ్లకు రూ.100, షెడ్డు ధ్వంసమైతే రూ.5 వేలు సాయం.

హెక్టార్ వరికి రూ.25 వేలు, ఎకరాకు రూ.10 వేలు సాయం. హెక్టార్ పత్తికి రూ.25 వేలు, వేరుశనగకు రూ.25 వేలు సాయం .హెక్టార్ చెరకు రూ.25 వేలు, హెక్టార్ పొగాకుకు రూ.15 వేలు, హక్టార్ మొక్కజొన్న, రాగికి రూ.15 వేలు ఆర్థికసాయం హెక్టార్ సోయాబీన్, పొద్దుతిరుగుడు, పొగాకుకు రూ.15 వేలు. జనపనార, కొర్రలు, సామలకు రూ.15 వేలు సాయం పసుపు, అరటికి రూ.35 వేల చొప్పున ఆర్థికసాయం. కూరగాయలకు రూ.25 వేలు, మిరపకు రూ.35 వేలు సాయం. బొప్పాయికి రూ.25 వేలు, టమాటకు రూ.25 వేలు సాయం జామకు రూ.35 వేలు, పూలకు రూ.25 వేలు సాయం ఉల్లిపాయ రూ.25 వేలు, నిమ్మకు రూ.35 వేలు సాయం మామిడికి రూ.35 వేలు, కాఫీకి రూ.35 వేలు సాయం. పుచ్చ రైతులకు రూ.25 వేలు, నర్సరీకి రూ.25 వేలు సాయం దానిమ్మకు రూ.35 వేలు, సపోటకు రూ.35 వేలు సాయం. డ్రాగన్ ఫ్రూట్ కు రూ.35 వేలు, పామాయిల్ చెట్టుకు రూ.1500 సాయం సెరీకల్చర్ కు రూ.25 వేలు, కొబ్బరి చెట్టుకు రూ.1500 సాయం చేస్తాం.

175 సచివాలయాల పరిధిలో గ్రౌండ్ ఫ్లోర్ లో ఉండేవారికి రూ.50 వేలు. రీపేమెంట్ వ్యవధి 36 నెలలు, మారటోరియం వ్యవధి 3 నెలలు.మొదటి అంతస్తు, ఆపైన ఉండేవారికి రూ.25 వేలు సాయం చేస్తాం.దుకాణాలు, ఎంఎస్ఎంఈలకు రీషెడ్యూల్ చేయమని చెప్పాం దుకాణాలు, ఎంఎస్ఎంఈలకు రెండేళ్లు మారటోరియం కోరాం.

## కాదంబరి జత్వానీని నరకం చూపించిన వైసీపీ ప్రభుత్వం

### టీడీపీ మహిళా నేతల విమర్శ

విజయవాడ, మహానాడు

వైసీపీ ప్రభుత్వం మహిళ కాదంబరి జత్వానీని నరకం చూపించిందని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) మహిళా నేతలు అన్నాబత్తుని జయలక్ష్మి, మల్లికా, పాకనాటి రమా దేవి ఆరోపించారు. ఈ మేరకు వారు పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాదంబరి జత్వానీ మహిళాగా ఎన్నో కష్టాలు పడ్డారు... ఆమెను పోలీసులు, అప్పటి అధికార వైసీపీ పార్టీ తీవ్ర ఇబ్బందులు పెట్టింది. మహిళలను సాయంత్రం 6 గంటల తర్వాత పోలీస్ విచారణ చేయకూడదనే నిబంధన తుంగలో తొక్కి జత్వాని ని తీవ్ర ఇబ్బందులు పెట్టారు... సినీ నటి జత్వాని పోరాటం అలుపెరగనిదిగా ప్రతి మహిళా గుర్తించాలి.



ఐపీఎస్ అధికారులు కష్టపడి చదివి ఇప్పుడు రాజకీయ వత్తిళ్లతో అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టడం మంచిది కాదని వారు హితవు పలికారు. ఐపీఎస్ లు రాజకీయాలకు తలొగ్గద్దు, న్యాయం కోసం పనిచేయాలని గుర్తు చేశారు. ముగ్గురు ఐపీఎస్‌లు సస్పెండ్ చేయడం కూటమి ప్రభుత్వ నికి మాత్రమే చేతనవుతుంది. వైసీపీపార్టీని అధికారం ప్రజలు తిరస్కరించినా మహిళా కమిషన్ ఇంకా పదవిని పట్టుకొని వేలాడుతూ ఉండటం చూస్తే సిగ్గనిపిస్తోంది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు మహిళలకు రక్షణ లేకుండా పోయింది, అరాచక పాలన కొనసాగించడమే పనిగా ఉండటంతో ప్రజల తిరస్కారానికి గురయిందన్నారు.

## 100 రోజుల్లో.... ఇది మా ప్రోగ్రెస్ కార్డు

- 9 నెలల మీ పాలనలో కాంగ్రెస్ చేసిందేమిటి?
- జవాబివ్వకుంటే ప్రజలు కాంగ్రెస్ ను క్షమించబోరు
- రైతు ఆదాయాన్ని రెట్టింపు చేయడమే మా లక్ష్యం
- మహిళల కోసం రూ.3 లక్షల కోట్లు కేటాయింపు
- కనీస మద్దతు ధర కోసం రూ.2 లక్షలు కోట్లు కేటాయించినం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- మోదీ 100 రోజుల ప్రోగ్రెస్ రిపోర్ట్‌ను వెల్లడించిన బండి సంజయ్

హైదరాబాద్,మహానాడు:

నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని అమలు చేసిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఇచ్చిన హామీలతోపాటు ప్రజా సంక్షేమం అనేక కార్యక్రమాలు చేపట్టినం. రైతు ఆదాయాన్ని రెట్టింపు చేసేదిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

“మహిళల కోసం రూ.3 లక్షల కోట్ల కేటాయించినం. కనీస మద్దతు ధర కోసం రూ.2 లక్షలు కోట్లు కేటాయించినం. ముద్రా రుణపరిమితిని పెంచినం. రూ.5.36 లక్షల కోట్లతో 3 కోట్ల ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా పెట్టుకున్నం. 75 వేల మెడికల్ సీట్లను అదనంగా మంజూరు చేసినం. మూలధన వ్యయం కింద మౌలిక సౌకర్యాల కల్పనుకు రూ.11 లక్షల 11 వేల కోట్లు కేటాయించినం. బంగారం, వెండి, ప్లాటినంపై కస్టమ్స్ ఛార్జీలను తగ్గించినం...ఇవన్నీ మచ్చుకు కొన్ని మాత్రమే.”అని వివరించారు.

మరి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 9 నెలలైందని, 6 గ్యారంటీలను కూడా ఎందుకు అమలు చేయలేకపోయిందని ప్రశ్నించారు. 9 నెలల మీ పాలనలో నెరవేర్చిన హామీలపై సమాధానం చెప్పాలని, లేనిపక్షంలో ప్రజలు కాంగ్రెస్ ను



క్షమించబోరని అన్నారు. ఈరోజు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర నాయకులతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. మోదీ 100 రోజులపాటు రైతులు, యువత, మహిళలుసహా అన్ని వర్గాల అభ్యున్నతికి తీసుకుంటున్న చర్యలను వివరించారు.

“రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడంలో భాగంగా కనీస మద్దతు ధర పెంపు కోసం 2 లక్షల కోట్ల రూపాయలు కేటాయించినం. పీఎం కిసాన్ నిధి ద్వారా 9 కోట్ల 30 లక్షల మంది ఖాతాల్లో 20 వేల కోట్ల రూపాయలు జమ చేసినం. అట్లాగే మహిళల కోసం....‘నారీ శక్తి’ పేఎంఏవై కింద 3 లక్షల కోట్ల రూపాయలు కేటాయించినం.

2 లక్షల 35 వేల మంది స్వయం సంఘాలకు చెందిన 26 లక్షల మంది మహిళలను ఆదుకునేందుకు 5 వేల కోట్ల విలువైన బ్యాంకు రుణాలు మంజూరు చేసినం. 4 లక్షల 30 వేల స్వయం సంఘాలకు చెందిన 26 లక్షల మందికి 2 వేల 500 కోట్ల రివాల్వింగ్ ఫండ్ ను విడుదల చేసి ప్రయోజనం చేకూర్చినం. ముద్రా రుణాల పరిమితిని 10 లక్షల నుండి 20 లక్షల రూపాయలకు పెంచినం”అని వివరించారు.

“యువత అభ్యున్నతిలో భాగంగా 4 కోట్ల 10 లక్షల మంది యువతకు లాభం చేకూర్చేందుకు 2 లక్షల కోట్ల రూపాయల ప్యాకేజీని ప్రకటించినం. వెయ్యి ఐటీఐలను అప్ గ్రేడ్ చేసి 20 లక్షల మంది యువతకు నైపుణ్య శిక్షణనిచ్చి ఉద్యోగ, ఉపాధి కల్పించాలని ప్రణాళిక రూపొందించినం.75 వేల కొత్త వైద్య సీట్లు ప్రవేశపెట్టినం.”అని పేర్కొన్నారు.

అట్లాగే సామాజిక సంక్షేమంలో భాగంగా దేశంలోని 63 వేల ఆదివాసీ, గిరిజన గూడెల్లోని 5 కోట్ల మంది ఎస్టీల ఆర్థిక స్థితిగతులు మార్చే ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలిపారు. సీనియర్ సిటిజన్లకు సంవత్సరానికి 5 లక్షల రూపాయల వరకు ఆరోగ్య కవరేజ్ అందించేందుకు ఆయుష్మాన్ భారత్ పథకాన్ని విస్తరించి 6 కోట్ల మందికి లబ్ది చేకూరుస్తున్నట్లు వివరించారు. బంగారం, వెండిపై కస్టమ్స్ డ్యూటీని 6 శాతానికి, ప్లాటినంపై 6.4 శాతానికి తగ్గించిన విషయాన్ని గుర్తు చేశారు.

మౌలిక వసతులు మరియు కనెక్టివిటీ కోసం..3 లక్షల కోట్ల విలువైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాజెక్టులను రూపొందించినట్లు తెలిపారు.

50 వేల 600 కోట్ల రూపాయలతో 8 నేషనల్ హైస్పీడ్ రోడ్ కారిడార్లను ఏర్పాటు చేయబోతున్నామని పేర్కొన్నారు. న్యాయంపై దృష్టి సారించి మూడు కొత్త క్రిమినల్ చట్టాలు ప్రవేశపెట్టడంతో పాటు పేపర్ లీక్‌లను నివారించేందుకు పబ్లిక్ ఎగ్జామినేషన్స్ యాక్ట్ ను అమలు చేస్తున్నట్లు తెలిపారు.

## కంప్యూటర్ కనిపెట్టింది రాజీవ్ కాదు.. చార్లెస్ బాబ్బెజ్

- 1955లో టాటా గ్రూప్ వాళ్లు కంప్యూటర్ పరిచయం చేశారు.
- ముఖ్యమంత్రి తెలివి అట్ల ఉంది
- డైలాగులు కొట్టుడు కాదు.. చేతనైతే రైతు భరోసా ఇవ్వు
- పోలీస్ బండ్లలో బిల్లులు కట్టలేదంటూ పెట్రోల్ పోస్తలేరు
- పల్లెల్లో పిచికారికి కూడా పైసల్లేవ్
- స్కూళ్లలో చాక్ పీస్‌లు లేని పరిస్థితి
- జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్ లో జాతీయ జెండా ఎగురవేసిన భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,మహానాడు:

చరిత్ర తెలియని కొంతమంది సెప్టెంబర్ 17 ను రాజకీయాల కోసం వక్రీకరించారు.తెలంగాణలో గంగా జమున తెహజీబ్ ఉండాలనే ఉద్దేశంతో కేసీఆర్ గత పదేళ్లలో ఒక్క నొక్కు పడకుండా శాంతి భద్రతలను కాపాడారు.

నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడిన పనికి మాలిన మాటలను తెలంగాణ సమాజం అసహ్యించుకుంటోంది. నోరు ఉంది కదా అని కేసీఆర్ ని దూషించటమే పనిగా పెట్టుకొని 9 నెలలు టైమ్ పాస్ చేశారు. చేతనైతే మీరు ఇచ్చిన 420 అడ్డగోలు హామీలను అమలు చేసి చూపెట్టండి.ం

చేతనైతే మా మాదిరిగా కరెంట్, రైతుబంధు ఇవ్వండి.కేసీఆర్ పది వేలే ఇస్తా అన్నాడు. నేను 15 వేలు ఇస్తా అని డైలాగులు కొట్టుడు కాదు. ఇంకా 14 రోజులు మాత్రమే ఉంది. చేతనైతే రైతు భరోసా ఇవ్వు. చేతనైతే మహిళలకు ఇచ్చిన హామీలు నేరవేర్చు. చేతనైతే అవ్వ, తాతలకు ఇస్తానన్న 4 వేల ఫించన్లు ఇవ్వు.

చేతనైతే నిరుద్యోగులకు ఇస్తా అన్న 2 లక్షల ఉద్యోగాలు ఇవ్వు. హైదరాబాద్ అతలాకుతలం అవుతోంది. ఆంధ్రజ్యోతి, ఈనాడులో హైదరాబాద్ లో శాంతి భద్రతలు అదుపు తప్పాయని రాశారు. చేతనైతే హైదరాబాద్ లో శాంతి భద్రతలను అదుపులోకి తీసుకొని రా. పోలీస్ బండ్లలో బిల్లులు కట్టలేదంటూ పెట్రోల్ పోస్తలేరు.



స్కూళ్లలో చాక్ పీస్ లు లేని పరిస్థితి. మాజీ సర్పంచ్ లు బిల్లుల కోసం బాధపడుతున్నారు.

నిన్న ఈయన కేసీఆర్ పై నోరు పారేసుకుంటుంటే అందరూ నవ్వుకుంటున్నారు. అందరి తల్లి తెలంగాణ తల్లి విగ్రహం పెడదామంటే...లేదు లేదు రాహుల్ గాంధీ తండ్రి విగ్రహం పెడదామని పెట్టాడు. ఇన్ని రోజులు రాహుల్ గాంధీ, సోనియా గాంధీని తిట్టాడు కదా దాన్ని కవర్ చేసుకోవటానికి ఢిల్లీ మెప్పు కోసం రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టాడు.

రాజీవ్ గాంధీ కంప్యూటర్ కనిపెట్టిండంట. ఈ ముఖ్యమంత్రి తెలివి అట్ల ఉంది. ఈయనకు ఏమీ తెల్వదు. ఈయనకు తెల్వదన్న విషయం కూడా తెల్వదు. ఇది ఆయన పరిస్థితి. రాజీవ్ గాంధీ కాదు చార్లెస్ బాబ్బెజ్ కంప్యూటర్ కనిపెట్టాడు. కంప్యూటర్ ను ఈ దేశానికి పరిచయం చేసింది రాజీవ్ గాంధీ కాదు. 1955 లో టాటా గ్రూప్ వాళ్లు కంప్యూటర్ పరిచయం చేశారు.

రాష్ట్రంలో పారిశుధ్యం పడకేసింది. చికెన్ గున్యాలు, విష జ్వరాలు, డెంగీలతో జనం బాధపడుతున్నారు.పట్టణ ప్రగతి, పల్లె ప్రగతిని పక్కన పెట్టారు. కనీసం పల్లెల్లో పిచికారికి కూడా పైసల్లేవ్. పెట్రోల్‌కు, చాక్ పీస్‌లకు, జీతాలకు కూడా పైసలు లేని పరిస్థితి. రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ విధించే పరిస్థితి వచ్చింది.

మొత్తం పాలన పక్కన పెట్టి కేవలం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని దూషించటమే పనిగా పెట్టుకున్నారు. అలాంటి రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 17 ను ప్రజాపాలన దినోత్సవం జరుపుతున్నారు. ఈ రాష్ట్రంలో అసలు పాలనే లేదు. గురుకులాల్లో పిల్లల మీద అఘా యిత్యాలు జరుగుతున్నాయి. గురుకుల టీచర్లను తొలగిస్తున్నారు.

రాష్ట్రంలో ఆలనా పాలన లేని పరిస్థితి ఉంటే...రేవంత్ రెడ్డి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారు. ఇకనైనా పాలన మీద దృష్టి పెట్టండి.ప్రధాన ప్రతిపక్షంగా మీరు ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా మీ వెంట పడుతాం. మీ అంతు చూస్తాం.తెలంగాణ తల్లి ఆత్మను అవమానించావు. తెలంగాణ తల్లి ఉండాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టావ్.

మేము అధికారంలోకి వచ్చిన తర్వాత సకల మర్యాదలతో రాజీవ్ విగ్రహాన్ని గాంధీ భవన్ కు తరలిస్తాం. నీకు అంత ఇష్టమైతే జూబ్లీహిల్స్ లో మీ ఇంట్లో పెట్టుకో.

గణేష్ నిమజ్జనం రోజు చెబుతున్నా రాసి పెట్టుకో. కచ్చితంగా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తాం. ఇది కచ్చితంగా జరిగి తీరుతుంది. అదే విధంగా మా విద్యార్థి నాయకులను అరెస్ట్ చేశారు. వాళ్లు ఏం తప్పు చేశారు? రేవంత్ రెడ్డి చేసిన తప్పుకు నిరసనగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తేమంటే అడ్డుకుంటారా? పోలీసులు అత్యుత్సాహాన్ని మానుకొని అరెస్ట్ చేసిన మా విద్యార్థి నేతలను వెంటనే విడుదల చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా గణపతి నిమజ్జనానికి సహకరిస్తున్న ప్రభుత్వ యంత్రా గానికి అభినందనలు.

## అక్టోబర్ 1 నుంచి నూతన మద్య విధానం అమలు

- గతంలో మద్యం దుకాణాల్లో సొంత బ్రాండ్లు ప్రవేశపెట్టారు
- మద్యపాన నిషేధం చేస్తామని మాయమాటలు చెప్పారు
- ప్రభుత్వ ఆదాయం గత పాలకుల జేబుల్లోకి వెళ్ళింది
- ఎక్సైజ్ వ్యవస్థను భ్రష్టు పట్టించారు
- మల్టీ నేషనల్ కంపెనీలు వెనక్కి వెళ్ళిపోయాయి
- నాసిరకం బ్రాండ్లు తెచ్చి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడారు
- క్షేత్రస్థాయిలో సంఘాల నుంచి నివేదికలు తెప్పించుకున్నాం
- 6 రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలను పరిశీలించాం
- గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు
- ప్రజారోగ్యం దృష్ట్యా కొత్త ఎక్సైజ్ విధానం
- నూతన మద్యం పాలసీపై మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు

అమరావతి,మహానాడు:

ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన మద్యాన్ని సరసమైన ధరలకు అందించేలా కొత్త ఎక్సైజ్ పాలసీని రూపొందించడం జరుగుతుందని మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు వెల్లడించారు. ఈ మేరకు కేబినెట్ సబ్ కమిటీలో సభ్యులైన మంత్రులు కొల్లురవీంద్ర, నాదెండ్ల మనోహర్, సత్య కుమార్ యాదవ్, కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం రాష్ట్ర సచివాలయం, 4వ బ్లాక్ లోని ప్రచార విభాగంలో మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర మైన్స్, జియాలజీ %ు% ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో విచ్చలవిడిగా మద్య విధానాన్ని భ్రష్టు పట్టించారు. ఎక్సైజ్ వ్యవస్థను గుప్పిట్లో పెట్టుకున్నారు. సెబ్ పేరుతో వ్యవస్థను విధ్వంసం చేశారు. 70 శాతం ఉద్యోగులను వారి అక్రమ మద్యం విధానాన్ని అమలు చేసేందుకు ఉపయోగించుకున్నారు.

ప్రభుత్వ మద్యం దుకాణాల పేరుతో మల్టీ నేషనల్ కంపెనీల బ్రాండ్స్ లేకుండా చేశారు. వారి సొంత బ్రాండులైన జె బ్రాండ్లను అందుబాటులోకి తీసుకొచ్చారు. 2019 ఎన్నికల్లో మద్యపాన నిషేధం అంటూ మాయమాటలు చెప్పారు. ఆ తర్వాత దశల వారీగా మద్యం నియంత్రణ అంటూ మోసం చేశారు. సామాన్యుడు అప్పులు తెచ్చి, పుస్తెలు అమ్మి మందు తాగే దుస్థితి తీసుకొచ్చారు. దీంతో మద్యం ద్వారా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం వారి జేబుల్లోకి వెళ్లిపోయింది.

డిప్యుటేషన్ మీద అర్హత లేని వ్యక్తిని తీసుకొచ్చి వ్యవస్థను భ్రష్టు పట్టించారు. వారి విధానంతో మల్టీ నేషనల్ కంపెనీలు వెనక్కి వెళ్లిపోయాయి. నాసిరకం మద్యం తాగి చాలామంది అనారోగ్యంపాలై



మృత్యువాత పడ్డారు. కిడ్నీ సమస్యలు, పెరాలసిస్ వంటి సమస్యలతో మంచానపడ్డారు. డిస్టలరీస్ వ్యవస్థను కూడా వారి చేతుల్లోకి తీసేసుకున్నారు. గత ఐదేళ్లలో వారి అక్రమ మద్య విధానంపై ఎన్నో పోరాటాలు చేశాం. దాదాపు రూ.19 వేల కోట్ల నిధులు దారి మళ్లించారు.

చాలామంది నాటుసారా, నాట్ డ్యూటీ పెయిడ్ లిక్కర్, గంజాయి, డ్రగ్స్ కు అలవాటుపడ్డారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నూతన మద్య విధానంపై సీఎం ఆదేశాలతో కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ క్షేత్రస్థాయిలో విచారణ చేసి బెస్ట్ పాలసీలపై అధ్యయనం చేయడం జరిగింది.

అప్పట్లో 1994లో అమలు చేసిన విధానం దేశానికే ఆదర్శంగా నిలిచింది. దానిని ఆదర్శంగా తీసుకుని 6 రాష్ట్రాల్లో నూతన పాలసీపై అధ్యయనం చేశాం. అక్కడి ప్రభుత్వ, ప్రైవేట్ మద్యం షాపులు, ప్రభుత్వ, ప్రైవేట్ కలిపి నడుపుతున్న మద్యం షాపుల విధానాలను అధ్యయనం చేశారు. సరసమైన ధరలకు నాణ్యమైన మద్యం అందించేలా ప్రపోజల్స్ ను రేపు కేబినెట్ ముందు ఉంచుతాం.

డ్రగ్స్, వంటివాటిని నియంత్రించేలా, మత్తుకు బానిసలైన వారిని రక్షించేలా కొన్ని చర్యలకు నిధులు కేటాయించనున్నారు. 5-6 పరీక్షలు నిర్వహించిన తర్వాతే మద్యాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుంది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కల్తీ మద్యం విక్రయాలను నిలిపివేశాం. గత ప్రభుత్వ పాలసీపై జరుగుతున్న విచారణలో ఎంతటి వారున్నా వదిలే ప్రసక్తి లేదు. గత ప్రభుత్వంలో డిస్టలిరీస్ ను కూడా కబ్జా చేశారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గీత కార్మికులకు 10 రిజర్వేషన్లు కల్పించి మద్యం షాపులు కేటాయించడం జరుగుతుంది. గత ప్రభుత్వ మద్యం పాలసీ ఈ సెప్టెంబర్ తో క్లోజ్ అవుతుంది. రిటైర్డ్ జడ్జితో టెండర్ కమిటీ అలాగే జిల్లా స్థాయి కమిటీలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది.

రాష్ట్ర పౌర, సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయిలో వివిధ సంఘాల ఫీడ్ బ్యాక్ తీసుకున్నాం. మాకున్న అవగాహనతో కొత్త మద్యం పాలసీ రూపాకల్పనలో సహకరించాం. దీనికి ముందు మంత్రివర్గ ఉపసంఘం ముఖ్యమంత్రితో సమావేశమై చర్చించడం జరిగింది. రేపు కేబినెట్ ముందు నూతన లిక్కర్ పాలసీ ప్రపోజల్స్ ను పెడతాం.

గత ప్రభుత్వం ఎక్సైజ్ పాలసీతో జేబులు నింపుకోవడానికి ప్రయత్నించింది. విచిత్రంగా ఇష్టం వచ్చిన విధంగా ధరలు పెంచుకుంటూ పోయారు. గత ప్రభుత్వంలో మద్యం రేట్ల విషయంలో ఒకేరోజు జీవో నెంబర్ 128, జీవో నెంబర్ 129 పేర్లతో రెండు జీవోలు జారీ చేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో కొత్తగా తీసుకొస్తున్న మద్యం విధానం వల్ల మార్పు కనిపిస్తుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను జాగ్రత్తగా స్టడీ చేశాం.

ఎన్ఫోర్స్మెంటును బలోపేతం చేస్తాం. డి అడిక్షన్ సెంటర్లు, కౌన్సిలింగ్ సెంటర్లకు నిధులు కేటాయిస్తాం. నూతన మద్య విధానంతో రాష్ట్రంలో పెట్టుబడులు, ఉద్యోగాలు కల్పన జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటారు. సర్వీస్ ఇండస్ట్రీ, టూరిజం డిపార్ట్మెంట్లు బలోపేతం చేసేలా నూతన పాలసీ. వినియోగదారునికి వెసులబాటు కల్పిస్తూ క్వాలిటీ మద్యం అందించడం జరుగుతుంది. ప్రీమియం అవుట్ లెట్స్ పెట్టడం జరుగుతుంది. టాక్స్ స్ట్రక్చర్ ను సులభతరం చేసేలా చర్యలు తీసుకోవడం జరిగింది.

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో మద్యం ద్వారా వచ్చిన ఆదాయాన్ని గత పాలకులు వారి జేబుల్లోకి నింపుకున్నారు. నాసిరకం మందుతో మధ్యతరగతి ప్రజల జీవితాలతో చెలగాటమాడారు. వారి స్వలాభం కోసం వేలాది అక్కచెల్లమ్మల పుస్తెలతాడులు తెంపారు. 2014-2019లో రాష్ట్రంలో 36 వేల కిడ్నీ, కాలేయ సంబంధిత అనారోగ్య సమస్యలు నమోదైతే.. 2019-2024లో రాష్ట్రంలో 56 వేలకు పైగా కిడ్నీ, కాలేయ సంబంధిత అనారోగ్య సమస్యలు నమోదయ్యాయి.

కూటమి ప్రభుత్వంలో నూతన లిక్కర్ పాలసీతో ఆరోగ్యానికి భద్రత కల్పించాలి. నాణ్యమైన మద్యం సరసమైన ధరలకే అందించడం జరుగుతుంది. ఏపీ బేవరేజ్ కార్పొరేషన్ పేరుతో రూ.13 వేల కోట్లు అప్పు తెచ్చారు. వారి జేబులను నింపుకోవడం కోసం మందు బాబులు విషయంలో కూడా దోచేశారు. ఈ భారం కూడా ప్రస్తుత ప్రభుత్వం పై పడింది. నాణ్యమైన మద్యం, ప్రజల ఆరోగ్యం, పక్క రాష్ట్రాలతో పోటీపడేలా కొత్త ఎక్సైజ్ పాలసీ రూపకల్పన.

ఎన్సీఆర్బీ డేటా ప్రకారం నకిలీ మద్యం ద్వారా వచ్చే సమస్యలతో 2019లో ఆత్మహత్యలు 100% పెరిగాయి. ఇవి ఆత్మహత్యలు కాదు గత ప్రభుత్వ హత్యలు. ఈ మద్య విధానాన్ని రూపొందించిన గత పాలకులపై చర్యలు తీసుకోవాలి. ఈ పరిస్థితులను చక్కదిద్దుతూ దేశంలోని బెస్ట్ పాలసీని ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకుంటున్నాం.

రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు , సెర్ప్, ఎన్నారై సాధికారిత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో నూతన మద్యం పాలసీపై సబ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఆయా శాఖల అధికారులు ఇచ్చిన ప్రపోజల్సుతో ఆరు రాష్ట్రాల్లో పర్యటించడం జరిగింది. ప్రజలు నాణ్యమైన మద్యాన్ని కోరుకుంటున్నారు.

సెర్ప్ లెక్కల ప్రకారం గత ఐదేళ్లలో నాసిరకం మందు విక్రయాల ద్వారా ఎంతోమంది అనారోగ్యం పాలే చనిపోయారు. దీంతో వితంతు, ఒంటరి పెన్షన్లు పెరిగాయి. అందుకే రాష్ట్రంలో బెస్ట్ పాలసీని అమలు చేయబోతున్నాం. మల్టీ నేషనల్ కంపెనీలు కూడా తక్కువ ధరకే మద్యం అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

జనం గుండె చప్పుడు

# మహానాడు

4

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 18, సెప్టెంబర్ 2024 ||


# రేవంత్ రెడ్డి సూపర్

### సీఎంకు ఎమ్మెల్యే రాజాసింగ్ థాంక్స్



**హైదరాబాద్, మహానాడు:** గణేశ్ నిమజ్జనం కోసం ప్రభుత్వ ఏర్పాట్లపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం బాలాపూర్ గణేశ్ నిమజ్జనం శోభాయాత్రలో పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లా డుతూ.. ఈసారి ప్రభుత్వంలోని వ్యవస్థలు చాలా బాగా పని చేశాయ న్నారు. ముఖ్యంగా పోలీసు వ్యవస్థ పనితీరు బాగుందన్నారు. ఉత్సవాల ఏర్పాట్ల నుంచి నిమజ్జనం వరకు అన్నింటినీ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా రాజాసింగ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఈసారి సీఎం రేవంత్ రెడ్డి ఖైరతాబాద్ బడా గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించడం సంతోషకరం అన్నారు. అలాగే ఖైరతాబాద్ గణేశ్ మండపాన్ని సైతం సీఎం దర్శించారని గుర్తు చేశారు. ఎండ కారణంగానే నిమజ్జనాలు కొంత ఆలస్యం జరుగుతున్నాయని అన్ని ఏర్పాట్లు, వ్యవస్థలు బాగున్నాయన్నారు.

## ఎనర్జీ స్టోరేజ్ క్యాపిటల్గా

# ఏపీని మార్చుతాం

- మంత్రి గొట్టిపాటి రవికుమార్



**అమరావతి,మహానాడు:**

దేశానికి ఎనర్జీ స్టోరేజ్ క్యాపిటల్గా ఏపీని మార్చుతామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఏపీలో పునరుత్పాదక విద్యుత్ ఆధారంగా ఆంధ్రప్రదేశ్లో విద్యుత్ కోతలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ను అందించడమే లక్ష్యంగా తాము పని చేస్తున్నట్లు గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. గుజరాత్లో నిర్వహించిన ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్–2024లో గొట్టిపాటి రవి పాల్గొన్నారు.

రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలు, మానవ వనరుల గురించి వివరించారు. లక్ష్యాలను అందుకునే దిశగా సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులను ఆంధ్రప్రదేశ్లో ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. దీనితో పాటు విద్యుత్ స్టోరేజీ సాంకేతికత కూడా వినియోగి స్తామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 3.0 సంస్కరణలను అమలు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు.

ఇందులో భాగంగా విద్యుత్ స్టోరేజి విధానంపై ప్రధానంగా దృష్టి పెట్టామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో విద్యుత్ స్టోరేజికి ఆంధ్రప్రదేశ్ను కేరాఫ్ అడ్రెస్గా నిలిపే లక్ష్యంతో పని చేస్తున్నట్లు వెల్లడించారు.

# తెలంగాణ ఆత్మ ఢిల్లీకి తాకట్టు

- రాజీవ్ గాంధీకి, తెలంగాణకు ఏం సంబంధం?
- తెలంగాణ తల్లి విగ్రహస్థానంలో రాజీవ్ విగ్రహ ఏర్పాటుకు నిరసనగా గోపాల్ పేటలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**గోపాల్పేట,మహానాడు:**

తెలంగాణ ప్రజల పోరాటం,త్యాగాల ఫలితమే నిజాం ప్రభుత్వం భారత యూనియన్ నందు విలీనం. సెప్టెంబర్ 17ను జాతీయ సమైక్య దినంగా జరుపుకోవాలి. తెలంగాణ ఆత్మగౌరవం అస్థిత్వంతో పెట్టుకుంటే రాజకీయ సమాదే.

తెలంగాణ ఆత్మ డిల్లీకి తాకట్టు. రాజీవ్ గాంధీకి, తెలంగాణకు ఏం సంబంధం? రాజీవ్ గాంధీ బ్రతికి ఉన్నా ఈ దుర్మార్గాన్ని సహించేవారు కాదేమో. నిజాం ప్రభుత్వం భారత యూనియన్ నందు విలీనము తర్వాత స్వయం ప్రతిపత్తి కలిగిన హైదరాబాద్ రాష్ట్రాన్ని నెహ్రూ ప్రభుత్వం కుట్రతో ఆంధ్ర,తెలంగాణ ప్రాంతాలను కలిపి సమైక్య రాష్ట్రం చేయడంతో ఆనాటి నుండి స్వరాష్ట్ర కాంక్ష కొరకు ప్రజలు ఉద్యమించి 1969 ప్రారంభమైన ఉద్యమం 1972వరకు పోరాటం చేసి 369 మంది అమరులైనారు.


30 ఏండ్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తెలంగాణ ప్రజలు అన్ని విధాలుగా నష్టపోతున్న తరుణంలో కె.సి.ఆర్ నాయకత్వములో ప్రజాస్వామ్యయుతంగా జరిగిన ఉద్యమం ప్రభంజనమై తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగింది.10 ఏండ్లుగా కె.సి.ఆర్ ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రాన్ని అగ్ర భాగాన నిలిపారు.

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు, అమలు కాని 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 10 నెలల కాలంలో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా విధ్వంసం చేశారు అని ఆరోపించారు.

## వివేకా హత్యపై

# విచారణ చేయించండి

- సీఎం చంద్రబాబును కోరిన వైఎస్ సునీత
- సీఎం చంద్రబాబును వివేకా కుమార్తె సునీత దంపతులు కలిశారు
- వివేకా పీఏ కృష్ణారెడ్డి ఫిర్యాదుతో అప్పటి సీబీఐ ఎస్పీ రాంసింగ్తో పాటు తమపై అక్రమ కేసు పెట్టారు
- కృష్ణారెడ్డి ఫిర్యాదులో నిజానిజాలపై విచారణ
- సునీత ఫిర్యాదుపై స్పందించిన సీఎం



**అమరావతి,మహానాడు:**

వివేకా కుమార్తె డాక్టర్ సునీత దంపతులు సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. వివేకా పీఏ కృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు అప్పటి సీబీఐ ఎస్పీ రాంసింగ్తో పాటు తమపై పెట్టిన అక్రమ కేసు గురించి సీఎంకు చెప్పారు.

సునీత ఫిర్యాదుపై స్పందించిన సీఎం – కృష్ణారెడ్డి ఫిర్యాదులో నిజానిజాలు, సీబీఐ ఎస్పీ రాంసింగ్ పై కేసు వంటి అంశాలపై విచారణ చేయించాలని కోరారు. తనకు అన్ని విషయాలు తెలుసని తప్పనిసరిగా విచారణ చేయిస్తానని హామీ ఇచ్చారు. సీఐడీ విచారణ ద్వారా వాస్తవాలను బయటకు తేవాలని వైఎస్ సునీత కోరారు. సీఎం సానుకూలంగా స్పందించారు.

గతంలో ఆగస్టు 7వ తేదీన హెూం మంత్రి వంగలపూడి అనితతో సైతం వైఎస్ సునీత భేటీ అయ్యారు. తన తండ్రి హత్య కేసులో జరిగిన అన్యాయంపై అనితకు సునీత వివరించారు. వివేకా హత్య అనంతరం జరిగిన పరిణామాలను హెూం మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో స్థానిక పోలీసులు హంతకులకు అండగా నిలిచారనీ, వారిపై చర్యలు తీసుకోవాలని సునీత కోరారు.

కేసు విచారణ జరుపుతున్న సీబీఐ అధికారులపై తప్పుడు కేసులు పెట్టడంతో పాటు సాక్షుల్ని బెదిరించి, పోలీసులు కేసును నీరుగార్చే విధంగా వ్యవహరించారని సునీత తెలిపారు. సీబీఐ విచారణలో ఉన్న కేసుకు సంబంధించి సంపూర్ణ సహకారం ఉంటుందని ఆ సమయంలో అనిత భరోసా ఇచ్చారు. దోషులకు శిక్షపడేలా చూసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్న, తప్పు చేసిన పోలీసులను వదిలిపెట్టమని అన్నారు.

అనంతరం అదే రోజు సాయంత్రం కడప ఎస్పీ హర్షవర్ధన్ రాజుని సునీత కలిశారు. ఉదయం హెూంమంత్రి అనితను కలిసిన సునీత దంపతులు, కడపకు వచ్చి సాయంత్రం ఎస్పీని కలిశారు. వివేక హత్య కేసుకు సంబంధించి కేసు పూర్వపురాలను ఎస్పీకి వివరించారు. హత్య కేసులో నిందితులకు శిక్ష పడే విధంగా పోలీసులు సహకారం అందించాలని సునీత ఎస్పీని కోరారు. ఇదే అంశాన్ని హెూంమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు సునీత వివరించారు.

### అసెంబ్లీలో ప్రస్తావించిన చంద్రబాబు:

జగన్ పాలనలో రాష్ట్రం సర్వ నాశనమైందని, హూ కిల్డ్ బాబాయ్ అనే ప్రశ్నకు త్వరలో జవాబు వస్తుందని గతంలో సీఎం చంద్రబాబు అసెంబ్లీలో తెలిపారు. వివేకాహత్య కేసు పలు మలుపులు తిరిగిందని అన్నారు. తాజాగా సీఎం చంద్రబాబును నేడు సునీత కలవడంతో, తనకు అన్ని విషయాలు తెలుసని తప్పనిసరిగా విచారణ చేయిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు.

# బీసీలకు పెద్దపీట


- రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో బీసీ సంక్షేమ శాఖపై సమగ్ర సమీక్ష
- గడిచిన 5 ఏళ్లలో బీసీలు పూర్తిగా చితికిపోయారన్న మంత్రి
- ఎన్డీయే కూటమితో బీసీలకు పూర్వవైభవం రాక

**అమరావతి,మహానాడు:**

బీసీలకు పెద్దపీట వేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. మంగళవారం సచివాలయంలోని నాలుగో బ్లాక్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గడిచిన అయిదేళ్లలో బీసీలు పూర్తిగా చితికిపోయారన్నారు. చంద్రబాబు రాకతో బీసీలకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో సచివాలయంలో బీసీ కార్పొరేషన్, ఈడబ్ల్యూఎస్పై సమీక్షా సమావేశం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నామని మంత్రి తెలిపారు. మంత్రి మాటల్లోనే...

### బీసీ సంక్షేమం

1. గత ప్రభుత్వంలో ఉన్న రూ.110 కోట్ల డైట్ ఛార్జీల బకాయిలు విడుదలకు నిర్ణయం
2. రూ.20.52 కోట్ల కాస్మోటిక్ ఛార్జీల బకాయిల విడుదల నిర్ణయం
3. వసతి గృహాల్లో సాధారణ మరమ్మతులకు రూ.10 కోట్లు విడుదల
4. వసతి గృహ విద్యార్థులకు వ్యక్తిగతంగా ఇస్తున్న ట్రంకు పెట్టెలు, ప్లేట్లు, గ్లాసులు మరియు బెడ్డింగ్ మెటిరీయల్ కోసం రూ.25 కోట్లు విడుదల నిర్ణయం
5. హాస్టల్ లో డిజిటల్ కంటెంట్ తో విద్యా ప్రమాణాల పెంపుదలకు SR శంకరన్ రిసోర్స్ సెంటర్ల ఏర్పాటుకు నిర్ణయం
6. ప్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్పుల నిమిత్తం కేంద్రం వాటా 133.78 కోట్లతో పాటు రాష్ట్ర వాటాగా 89.18 కోట్లు విడుదల నిర్ణయం
7. ఎన్టీఆర్ విదేశీ విద్యాపథకం కింద నాణ్యమైన విదేశీ విద్యా సంస్థల్లో అత్యధిక మంది విద్యార్థులకు అవకాశం కల్పించేలా చర్యలు
8. ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం పునరుద్ధరణకు నిర్ణయం
9. చిత్తూరు, శ్రీకాకుళం మరియు కర్నూలులో అసంపూర్తిగా నిలిచిపోయిన బీసీ భవనాల నిర్మాణానికి రూ. 8 కోట్లు విడుదల చేయాలని నిర్ణయం
10. మిగిలిన 23 జిల్లా కేంద్రాల్లోనూ బీసీ భవన్ల నిర్మాణానికి స్థలాలు గుర్తించి...నిర్మాణాలు చేపడతాం



11. బీసీ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలపై నివేదికను కోరుతున్నాం
12. చట్ట సభల్లో బీసీలకు ప్రాతినిథ్యం పెంచేలా కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని నిర్ణయం
13. బీసీ ప్రొటెక్షన్ యాక్టు రూపకల్పనకు సీఎం ఆదేశం
14. బీసీ స్టడీ సర్కిళ్ల బలోపేతానికి రూ.10 కోట్లు విడుదలకు నిర్ణయం
15. 100 మంది అభ్యర్థులతో IAS స్టడీ సర్కిల్ ఏర్పాటు

### బీసీ కార్పొరేషన్

1. బీసీ కార్పొరేషన్ పునర్వవస్థీకరించి బీసీల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తాం
2. కమ్యూనిటీల వారీగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తాం
3. బీసీ ఉప కులాలు ఎక్కడెక్క నివసిస్తున్నారు... వారి వృత్తులేంటి.. వారి తలసరి ఆదాయమెంత..? వంటి వివరాలకు సమగ్ర సర్వే చేస్తాం.. ఈ సర్వే ఆధారంగా వారి ఆర్థిక పరిస్థితికి సమగ్ర కార్యాచరణ, ప్రణాళికులు సిద్ధం చేస్తాం
4. జాతీయ బీసీ కార్పొరేషన్ నుంచి ఏటా రూ.100 కోట్లు రాబట్టడానికి అవసరమైన మ్యాచింగ్ గ్రాంట్ ఇస్తాం
5. బీసీ నుంచి పారిశ్రామిక వేత్తలు వచ్చే విధంగా వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపేలా Entrepreneur Development Programmesను రూపొందిస్తాం.
6. బీసీ–ఏలో ఉన్న అత్యంత వెనుకబడిన కులాల అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేయుట..(కేంద్ర ప్రభుత్వం అనుసంధానంతో)
7. బీసీల వృత్తి నైపుణ్యాలను మెరుగుపరిచి పీఎం–విశ్వకర్మ పథకం వర్తింపజేసేలా చర్యలు

### ఈడబ్ల్యుఎస్

1. కులాల వారీగా తలసరి ఆదాయం ఆధారంగా బీపీఎల్ కుటుంబాలను గుర్తించి వారి ఆర్థికాభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందిస్తాం
2. గత టీడీపీ ప్రభుత్వంలో 68 కాపు భవనాలకు అనుమతులు మంజూరు చేయగా, వాటిలో నిర్మాణం చేపట్టి అసంపూర్తిగా నిలిచిపోయిన 2 భవనాలను పూర్తి చేయడానికి రూ.2.36 కోట్లు విడుదల చేయడానికి నిర్ణయం
3. మిగిలిన 66 కాపు భవనాల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందిస్తాం.

### బీసీ గురుకుల విద్యాలయాలు

1. రాష్ట్రంలోని అన్ని బీసీ గురుకుల విద్యాలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు.

3\. సీసీ కెమెరాలను ఆర్టీజీఎస్ కు అనుసంధానం చేసి... నిరంతరం మోనటరింగ్ చేస్తాం

4\. ఉమ్మడి అనంతపురం జిల్లాలో నిర్మాణంలో ఉన్న 4 రెసిడెన్షియల్ స్కూళ్లు(గుండుమల, గుదిబండ, గోనెబావి, రొద్దం) పూర్తి చేసి ఈ విద్యా సంవత్సంలోనే వినియోగంలోకి తెస్తాం... ఇందుకోసం రూ.75 కోట్లు విడుదల చేస్తున్నాం

5\. రాష్ట్రంలో 5 చోట్ల ఫ్యాకల్టీ డవలప్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాం... ఈ సెంటర్ల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన గురుకుల విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి కోర్సులు నేర్పిస్తాం అని మంత్రి సవిత తెలిపారు.








# టెర్రరిజం, నక్సలిజం అంతరించిపోతుంది

- పదేళ్లల్లో 25 కోట్ల మంది పేదరికం నుంచి ఎదిగారు
- ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడతాం
- బిజెపి యువమోర్చా మిట్టా వంశీ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు
- ఉచిత రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్

**విజయవాడ,మహానాడు:**

మోదీ పుట్టిన రోజు సందర్భంగా అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటే కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు, స్వచ్ఛత కార్యక్రమాలు అక్టోబరు2 వరకు బిజెపి నిర్వహిస్తుంది.18 కోట్ల మంది కార్యకర్తలు, బిజెపి ప్రభుత్వాలు ఇందులో భాగస్వామ్యం అవుతున్నాయి.

అనీమియా వ్యాధి తో ఎపిలోనే 31శాతం బాధ పడుతున్నారు. యుక్త వయసులో ఉన్న అమ్మాయి లు ఇబ్బందులు పడుతున్నారు. ప్రాణాలను కాపాడేందుకు ఈ రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశాం. పరిశుభ్రత కారణంగా అనారోగ్యం బారిన పడకుండా ఉంటారు. భారతదేశం వైపు నేడు ప్రపంచ దేశాలు అన్నీ చూస్తున్నాయి.

పేదలకు ఇళ్ల నిర్మాణం, ఐదు లక్షల వైద్య సాయం, మహిళలకు చేయూత, రైతులకు కిసాన్ నిధి అందిస్తున్నారు. గత పదేళ్లల్లో 25 కోట్ల మంది పేదరికం నుంచి ఎదిగారు.డిజిటల్, స్కిల్,క్లీన్ ఇండియా పేరుతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారు.దేశ, విదేశాల నుంచి పెట్టుబడులు మనకి వస్తున్నాయి.

ప్రపంచంలో మన దేశం నేడు ఐదో స్థానంలో ఉంది. 2047 నాటికి టాప్ పొజిషన్లో మన దేశం ఉండాలనే విధంగా అడుగులు వేస్తున్నాం. ప్రభుత్వం నిర్ణయాలతో టెర్రరిజం, నక్సలిజం అంతరించిపోతుంది. కూటమి ప్రభుత్వంలో ఎపి అన్నివిధాలా అభివృద్ధి చెందుతుంది. గత పాలకుల తప్పులను సరి చేస్తూ వారి విధ్వంస పాలనతో చితికిపోయిన ఆర్థిక వ్యవస్థ ను గాడిలో పెడతాం.

ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ ,బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివనారాయణ,బిజెపి రాష్ట్ర మీడియా ఇంఛార్జ్ పాతూరి నాగభూషణం, బిజెపి ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్, ఎన్టీఅర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, యువమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవనీత్ రెడ్డి, బిజెపి ఎన్టీఅర్ జిల్లా యువమోర్చా అధ్యక్షుడు నరసరాజు,ఎన్టీఅర్ జిల్లా మహిళామోర్చా అధ్యక్షురాలు యర్రా సునీత తదితరులు పాల్గొన్నారు.





జనం గుండె చప్పుడు

# మహానాడు

5

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 18, సెప్టెంబర్ 2024 ||

## వస్త్రాలు పంపిణీ చేసిన బిజెపి రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ

విజయవాడ,మహానాడు:
బీజేపీ రాష్ట్ర కార్యాలయం లో పారిశుద్ధ్య కార్మికులకు రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ వస్త్రాలు కిట్టు లను పంపిణీ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీ జన్మదినోత్సవ వేడుకలులో భాగంగా, రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు ముమ్మరం చేశారు.
ఈ నేపథ్యంలో బిజెపి రాష్ట్ర కార్యాలయం సమావేశ మందిరంలో పారిశుద్ధ్య కార్మికుల కు వస్త్రాలు కిట్టు ను బీజేపీ రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యాలయం ఇంఛార్జి శివా మకుటం తదితరులు పాల్గొన్నారు.



### జత్వానీ కేసులో అన్ని వేళ్ళూ

## సజ్జల రామకృష్ణారెడ్డి వైపే

◆ అమరావతి బహుజన ఐకాస అధ్యక్షుడు పోతుల బాలకోటయ్య

అమరావతి,మహానాడు:
క్రైమ్ థ్రిల్లర్ కథను మించిన ముంబై నటి కాదంబరి జత్వాని కేసులో ప్రభుత్వ దర్యాప్తు కోణం, సిఎంవో ఆఫీసులో వ్యూహ రచన, విజయవాడ డిసిపి విశాల్ గున్నీ లిఖిత పూర్వక వాంగ్మూలం అన్నీ అప్పటి ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వైపే చూపుతున్నాయని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య వ్యాఖ్యానించారు.

. వెంటనే సజ్జలపై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. జత్వానీ కేసులో కేవలం ఫిర్యాదు దారుడు కుక్కల విద్యా సాగర్ను పావుగా వాడుకున్నారని, కేసులో వాడుకున్న సివిల్ వివాదం బూటకం అని చెప్పారు. దీని వెనుక లెక్కకు మించిన డబ్బు ముడుపులుగా చేతులు మారాయని, అప్పటి 'పేద' ముఖ్యమంత్రి బంధుప్రీతి కూడా, 'గొడ్డలి వేటు కేసు'లో సాయం చేసినట్లు చేసి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు.

ఐదేళ్ళ వైకాపా పాలనలో జరిగిన దాష్టీకాలకు



కాదంబరీ కేసు పరాకాష్ట అని, ఇది ఐపిఎస్ చరిత్రకే మాయని మచ్చ అని అభివర్ణించారు. ఆనాటి పాలనలో జరిగిన అరాచకాలను తవ్వుకుంటూ పోతే, చాలా మంది జత్వానిలు వెలుగు చూడొచ్చునేమో అని అభిప్రాయపడ్డారు.

కూటమి ప్రభుత్వానికి ముంబై నటి కేసు ఒక టాస్క్ అని, ఇప్పటికే ప్రభుత్వం ముగ్గురు ఐపిఎస్ అధికారులపై సస్పెన్షన్ వేటు వేసి ముందడుగు వేసిందని, నిష్పక్షపాతంగా విచారణ చేసి, సినీ నటి కేసులో 'లాండ్ మార్క్' న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని బాలకోటయ్య విజ్ఞప్తి చేశారు.

## 100 రోజుల్లోగా గుంతలు లేని రహదార్లుగా తీర్చిదిద్దండి

◆ డ్రోన్ల ద్వారా గుర్తించి వాటిని సరి చేసేందుకు చర్యలు

◆ సి.ఎస్. నీరబ్ కుమార్

విజయవాడ,మహానాడు:
రాష్ట్రంలోని రహదార్లను గుంతలు లేని రహదార్లుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆర్ అండ్ బి శాఖ అధికారులను ఆదేశించారు. విద్య,ఉన్నత విద్య,మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి, పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణ,శాస్త్ర సాంకేతిక,టిఆర్ అండ్బి,పౌర సరఫరాలు, గృహ నిర్మాణం,మహిళా శిశు ,గిరిజన,యువజన సంక్షేమ శాఖల్లో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలుపై మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన ఆశాఖల కార్యదర్శులతో సమీక్షించారు.



ఆర్ అండ్ బి శాఖపై జరిగిన సమీక్షలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద అన్నిరహదార్లను గుంతలు లేని రహదార్లుగా తీర్దిద్దాలని ఆదేశించారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన నిధులు మంజూరైనందున త్వరితగతిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రధాన రహదార్లపై ఎక్కడెక్కడ గుంతలు ఉన్నది అవసమైతే డ్రోన్ల ద్వారా గుర్తించి వాటిని సరి చేసేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు.

జాతీయ రహదార్లపై జాతీయ రహదారుల నిర్వహణ సంస్థ గుంతలు లేకుండా చూస్తుందని,మిగతా రహదార్లపై గుంతలు లేకుండా చూడాలని చెప్పారు. అదే విధంగా రోడ్లపై గుంతలు సరిచేశాక సంబంధిత ఎఇ,డిఇఇ,ఇఇ,ఎస్ఇ ల నుండి వారి ప్రాంతంలోని రహదార్లకు సంబంధించి గుంతలు లేవని సర్టిఫికెట్లను తీసుకోవాలని సిఎస్ స్పష్టం చేశారు.

రోడ్లు భవనాలశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే మాట్లాడుతూ టెండర్లు ప్రక్రియను ప్రారంభించి టెండర్లు ఖరారు కాగానే గుంతలను పూడ్చేందుకు చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు.

అంతకు ముందు విద్య,ఉన్నత విద్యాశాఖలకు సంబంధించి 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద మధ్యాహ్న భోజన పధకం,ఎకడమిక్ క్యాలెండర్,నైపుణ్య శిక్షణ,వివిధ విద్యా సంస్థలకు రేటింగ్ ఇచ్చే ప్రక్రియ,ఐటిఐలు, పాలిటెక్నిక్లను పరిశ్రమలతో అనుసంధానం చేసి ఇంటర్న్ షిప్పు,అప్రంటీస్ షిప్పు కల్పించడం వంటి అంశాలపై చర్చించారు. మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖకు సంబంధించి 100 రోజుల కార్యాచరణపై చర్చిస్తూ ఇంకా ప్రారంభించాల్సిన అన్న క్యాంటీన్లు,డ్రైన్లను శుభ్రం చేయడం,అంగన్వాడీ కేంద్రాల ప్రారంభం అంశాలపై సమీక్షించారు.

అదే విధంగా పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి గ్రామ సచివాలయ వ్యవస్థ బలోపేతం,ఎల్ఈడి వీధి దీపాల ఏర్పాటు,ఘన వ్యర్ధాల నిర్వహణ వంటి అంశాలపై సి ఎస్ సమీక్షించారు.

గృహ నిర్మాణ శాఖకు సంబంధించి 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద లక్షా 25 వేల గృహాలను నిర్మించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్టు ఆశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ వర్చువల్గా పాల్గొని చెప్పారు.

అనంతరం పౌర సరఫరాలు,గిరిజన,మహిళా శిశు సంక్షేమ,యువజన సంక్షేమ శాఖలకు సంబంధించి 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలుపై సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఆయా శాఖల కార్యదర్శులతో చర్చించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధికి సీనియర్ జర్నలిస్టు అంకబాబు 5 లక్షల విరాళం

◆ సెక్రటేరియట్లో ముఖ్యమంత్రి చంద్రబాబుకు విరాళం అందించిన అంకబాబు

విజయవాడ,మహానాడు:
ఈ సందర్భంగా అంకబాబు ఏమన్నారంటే.. సామాజిక బాధ్యతగా సీఎం సహాయ నిధికి విరాళం అందించాను. ఇది ఓ జర్నలిస్టుగా నా బాధ్యత. విపత్తు సమయంలో రాజకీయాలు చేయడం మంచిది కాదు. విపత్తు సమయంలో ఏడుపదుల వయస్సులో, ముఖ్యమంత్రి చంద్రబాబు చూపించిన చొరవ, సమయస్ఫూర్తి అద్భుతం.

కలెక్టరేట్ లో 9 రోజులపాటు బస్సులోనే ఉంటూ, అధికారులను చంద్రబాబు పరుగులు పెట్టించారు. వరదల్లో చిక్కుకుపోయిన వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆపన్నహస్తం అందించారు. వరద బాధితులకు ఆహారం,నీరు,పాలు అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం,పాలన దక్షత వరద బాధితులను విపత్తు నుండి గట్టెక్కించింది.

నేను 40 ఏళ్లుగా విజయవాడలో జర్నలిస్టుగా పని చేశాను.



ఎపుడు ఇలాంటి విపత్తు చూడలేదు. దేశంలో ఏ నాయకుడు బాబు మాదిరిగా విపత్తుల సమయం లో ఇలా స్పందించిన దాఖలాలు లేవు. విపత్తు చూసి నేను చలించిపోయాను. నా కుమార్తె లక్ష్మి, కుమారుడు రంజిత్ లు అమెరికాలో ఉద్యోగాల్లో ఉన్నారు. వాళ్ల ప్రోత్సాహంతోనే ఐదు లక్షల విరాళం ఇచ్చాను. నిజం నిర్భయంగా చెప్పగలిగినవాడే నిజమైన జర్నలిస్టు.



## గీత కార్మికులకు రిజర్వేషన్లు అభినందనీయం

◆ డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు

విజయవాడ, మహానాడు:
మద్యం పాలసీపై ప్రకటన చేస్తూ గీత కార్మికులకు 10% రిజర్వేషన్లు కేటాయిస్తున్నట్టుగా తెలియజేసినందుకు గీత కార్మికుల తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ(టీడీపీ) రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు అన్నారు. 2022 డిసెంబర్ ఒకటో తేదీన జంగారెడ్డిగూడెం లోని దండమూడి వశిష్ట కల్యాణ మండపంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా జంగారెడ్డిగూడెం విచ్చేసిన అప్పటి ప్రతిపక్ష నేత, నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారని గుర్తు చేశారు. గీత కార్మికులకు మద్యం పాలసీలో రిజర్వేషన్ కల్పిస్తానని నాడు ప్రతిపక్ష నేతగా హామీ ఇచ్చి, నేడు నెరవేర్చారన్నారు. ఇందుకు సహకరించిన రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా నాటి బీసీల సమావేశ సందర్భాన్ని గుర్తుచేసుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. గీత కార్మికులు టీడీపీ ప్రభుత్వానికి రుణపడి ఉంటారని తెలిపారు.

## పీజీ వైద్య విద్యలో ఇన్సర్వీస్ రిజర్వేషన్పై బుధవారం చర్చలు

విజయవాడ,మహానాడు:
పీజీ వైద్య విద్యలో ఇన్సర్వీస్ రిజర్వేషన్ విషయానికి సంబంధించి రాష్ట్ర వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్తో బుధవారం నాడు సమావేశానికి ఆంధ్రప్రదేశ్ పీహెచ్సీ డాక్టర్ల సంఘం ప్రతినిధుల్ని మంత్రిత్వ శాఖ ఆహ్వానించింది.

ఈ మేరకు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ సి.హరికిరణ్ సంఘం ప్రతినిధులకు మంగళవారం సాయంత్రం సమాచారాన్ని అందించారు. ఈ సమావేశానికి ముందు ఈ విద్యా సంవత్సరంలో జాతీయ మెడికల్ కౌన్సిల్ నిర్వహించిన పీజీ నీట్ పరీక్షలో అర్హత పొందిన ప్రభుత్వ ఎంబిబిఎస్ డాక్టర్ల వివరాల్ని కూడా తెలియజేయాలని సంఘం ప్రతినిధుల్ని కమీషనర్ కోరారు.

ఈ ఏడాది ఇన్సర్వీస్ రిజర్వేషన్ కింద పీజీ కోర్సుల్లో అడ్మిషన్లు పొంది పీజీ పూర్తి చేసుకుని, 2027లో వీరంతా తిరిగి ప్రభుత్వ ఆసుపత్రుల్లో విధుల్లో చేరాల్సి ఉంది.

ఆ సమయానికి వివిధ స్పెషలిస్ట్ విభాగాల్లో లభ్యం కానున్న ఖాళీలపై మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు మదింపు చేస్తు న్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది పీజీ నీట్ పరీక్షలో అర్హత పొందినవారి సమాచారం మేరకు పీహెచ్సీ డాక్టర్ల డిమాండ్లను పరిశీలించి పరిష్కరించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది.

పీహెచ్సీ డాక్టర్ల డిమాండ్పై మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, కమీషనర్ సి.హరికిరణ్, డిఎంఇ డాక్టర్ నరసింహం, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి బుధవారం సచివాలయంలో చర్చించారు. ఇదే విషయంపై కృష్ణబాబు గత శుక్రవారం నాడు రాష్ట్ర పీహెచ్సీ డాక్టర్ల సంఘం ప్రతినిధులతో చర్చించారు.



### కార్యకర్తలకు ఎల్లప్పుడూ

## అండగా ఉంటాం

◆ ఎమ్మెల్యే గద్దె రామమోహన్

విజయవాడ,మహానాడు:
నిరంతరం తెలుగుదేశం పార్టీ కోసం పనిచేసి, పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన కార్యకర్తలకు ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు, ఏవైనా ఇబ్బందులు తలెత్తినప్పుడు వారికి అండగా ఉండి వారి ఇబ్బందులు తొలగించేందుకు కృషి చేస్తామని శాసనసభ్యులు గద్దె రామమోహన్ పేర్కొన్నారు.

తెలుగుదేశం పార్టీ వీరాభిమాని, క్రియాశీలక సభ్యుడు తుమ్మల సత్య క్యాన్సర్ కు గురై ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం శాసనసభ్యులు గద్దె రామమోహన్ సొంత నిధుల నుంచి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని మంగళవారం ఉదయం మొగల్రాజపురంలోని తుమ్మల సత్య ఇంటికి వెళ్ళి అందజేశారు.

## పటమట లంకలో శ్రమదానం చేసిన గద్దె క్రాంతి కుమార్


విజయవాడ,మహానాడు:
నియోజకవర్గ పరిధిలోని ఖాళీస్థలాల్లో పిచ్చిచెట్లు పెరిగి క్రిమికీటకాలు తిరుగుతూ ప్రజలకు అసౌకర్యాన్ని కలిగిస్తున్న స్థలాల గురించి తమ దృష్టికి తీసుకువస్తే స్థానికులతో కలిసి శ్రమదానం చేసి ఆ స్థలాలను శుభ్రం చేసి స్థానికులకు ఉపయోగ పడేలా



చేస్తామని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కుమారుడు గద్దె క్రాంతి కుమార్ చెప్పారు.

## వరద బాధితులకు అండగా నిలుస్తున్న దాతలు

విజయవాడ,మహానాడు:
నగరాన్ని వరద ముంచేసి ప్రజలకు తీవ్ర నష్టం చేకూర్చిందని, ఆ నష్టాన్ని పూడ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక రకాలు వారిని ఆదుకుంటున్నారని, చంద్రబాబు శ్రమకు తోడుగా



దాతలు కూడా ముందుకు వచ్చి ముఖ్యమంత్రి సహాయ నిధికి పెద్ద ఎత్తున విరాళాలు అందిస్తున్నారని శాసనసభ్యులు గద్దె రామమోహన్ తెలిపారు.
మంగళవారం ఉదయం 19వ డివిజన్ లబ్బీపేట ఎలక్ట్రిసిటీ కాలనీలోని బొప్పనాస్ వల్లూరు ఎంపైర్ ప్లాట్స్ ఓనర్స్ అసోయేషన్ వారు ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.2లక్షల 25 వేలు చెక్కును ఎమ్మెల్యే గద్దె రామమోహన్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వల్లూరు బసవయ్య చౌదరి, శేషసాయి, బుర్రే రమణ, సత్యవాణి, సంజన, ఉమర్ తదితరులు ఉన్నారు.

## క్రైస్తవ చర్చిల నిర్మాణానికి భూములు ఆక్రమిస్తున్నారు

◆ బిజెపి వారధిలో ఫిర్యాదుల పర్వం

విజయవాడ,మహానాడు:
క్రైస్తవ చర్చిల నిర్మాణానికి అక్రమంగా కోట్ల విలువైన భూములు కాజేశారు .అధికారులకు లంచాలు ఇచ్చాం ఎవరేం చేయలేరు అంటూ ఛాలెంజ్ విసురు తున్నారని ఫిర్యాదు దారులు పేర్కొన్నారు.

కడప జిల్లాలో మైదుకూరు మండలం నంద్యాల పేట గ్రామంలో జాతీయ రహదారి కి ఆనుకుని ఉన్న 11ఎకరాలు ప్రభుత్వ భూమి ని ఆర్ సిఎం చర్చి బిషప్ గాలి బాలి రెడ్డి, చర్చి ఫాదర్ లు సంబుటూరు సురేష్, గుర్రం రవిచంద్ర, ప్రభుత్వ ఉపాధ్యాయుడు రవీంద్ర బాబు ఈ ఆక్రమణల కు పాల్పడ్డారు.
గతంలో ఆర్డీవో,ఇతర అధికారులు కు ఫిర్యాదు చేసిన పట్టించు కోలేదు అని వారధిలో ఫిర్యాదు దారుడు నాగ మల్లేష్ లిఖిత పూర్వకంగా తెలిపారు. ఆక్రమణ దారులు ఛాలెంజ్ చేస్తున్నారు అధికారులు కు లంచాలు ఇచ్చాం మమ్మల్ని ఎవరూ ఏం చేయలేరు అక్టోబర్లో చర్చిని ప్రారంభం కానుంది అని చెప్పారని ఫిర్యాదు దారుడు పేర్కొన్నారు.

ఎన్టీఆర్ జిల్లా జి కొండూరు మండలం వెలగలేరు గ్రామంలో హనుమాన్ గిరి గట్టు పై అయ్యప్ప దేవాలయంలో క్రైస్తవలు కొందరు శిలువలు ఏర్పాటు




చేశారని వాటిని తొలగించాలని కె.నాగమల్లేశ్వరరావు, సిహెచ్ నరేంద్రలు వారధిలో ఫిర్యాదు చేశారు.
వారధి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివన్నారాయణ, బిజెపి అధికార ప్రతినిధి యామినీ శర్మ, వారధి సమన్వయ కర్త కిలారు దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హి సేవ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

వింజమూరు,మహానాడు:
జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల నుండి బంగ్లా సెంటర్ వరకు జరిగిన స్వచ్ఛత హి సేవ ర్యాలీలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లా డుతూ రాష్ట్రంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా అమలు చేయడం జరుగు తుందన్నారు. ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 3వ తేదీ వరకు గ్రామాల్లో మరియు పట్టణాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆయన చెప్పారు.




నియోజకవర్గంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం పై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రతి మండలం గ్రామపంచాయతీలలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంపై ర్యాలీలు, సదస్సులు నిర్వహించాలన్నారు. మండల మరియు గ్రామ స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులను గ్రామస్థాయిలో భాగస్వాములుగా చేయాలన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు చేయించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేష్ బాబు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు రెడ్డి ఎంఈఓ మధుసూదన్ రెడ్డి సర్పంచ్ నల్లగొండ్ల సృజన మండల నాయకులు గొంగటి రఘునాథరెడ్డి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ వనిపెంట సుబ్బారెడ్డి జూపల్లి రాజారావు ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

## మోడీ పాలనలోనే దేశాభివృద్ధి

◆ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఫొటో ఎగ్జిబిషన్ను ప్రారంభించిన బిజెపి ఎమ్మెల్యే సుజనా చౌదరి

విజయవాడ,మహానాడు:
ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో సాధించిన విజయాల చిత్రాలతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను రాష్ట్ర కార్యాలయం లో బిజెపి ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీజీ మార్గ నిర్దేశంలో పని చేస్తున్నామన్నారు. స్వతంత్ర భారతావనిలో నరేంద్ర మోడీ పాలనే దేశాభివృద్ధికి బాటలు వేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్లో నరేంద్ర మోడీ ఆశీస్సులతో, ఎన్డిఎ ప్రభుత్వం ప్రజలకు స్వేచ్ఛ తో కూడిన పాలన అందిస్తోందన్నారు. పేదలకు జాతీయ స్థాయిలో సంక్షేమం అన్ని వర్గాలకు అందుతోం దన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 15రోజుల పాటు సేవా కార్యక్రమాలు పార్టీ




నేతృత్వంలో జరుగుతాయన్నారు.

బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివన్నారాయణ, బిజెపి మీడియా ఇంచార్జి పాతూరి నాగభూషణం, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపీ శ్రీనివాస్, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, సేవా కార్యక్రమాలు ఇంఛార్జి పాటిబండ్ల రామ కృష్ణ, జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీ రాం, ముప్పల వెంకట సుబ్బయ్య, కృష్ణ భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 18, సెప్టెంబర్ 2024 ‖



## వరద బాధితులకు నిత్యావసర వస్తువుల పంపిణీ

**బాపట్ల, మహానాడు:**

కొల్లూరు మండలం జువ్వలపాలెం గ్రామంలో వరద బాధితులకు డీబీఆర్‌సీ సంస్థ ద్వారా వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు చేతుల మీదుగా నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఐదు కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, ఐదు కేజీల గోధుమపిండి, ఒక కేజీ వంటనూనె ఇలా పది రకాల వస్తువులను వరద బాధిత కుటుంబాలకు అందజేశారు. వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ ఇటీవల వచ్చిన వరదలకు కొల్లూరు , భట్టిప్రోలు మండలాలు పూర్తిగా నీట మునిగి తీరని నష్టం వాటిల్లింది. గతంలో ఇలాంటి వరదలు ఎప్పుడు చూడలేదు. ప్రభుత్వం ముందుగా హెచ్చరించి అప్రమత్తంగా ఉండటంతో ఎలాంటి ప్రాణాలు నష్టం జరగలేదు. వరద సమయంలో ఆహారం, మంచినీరు




అందించాం. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ద్వారా నిత్యావసరాలు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు.








## వరద బాధితులకు ఆపన్నహస్తం..

- మంత్రి లోకేష్‌ను కలిసి విరాళాల అందజేత

**ఉండవల్లి, మహానాడు:**

వరద బాధితులను ఆదుకునేందుకు ఉండవల్లి లోని నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను కలిసి పలువురు విరాళాలు అందజేశారు. విజయవాడ మాజీ మేయర్ తాడి శకుంతల ఆధ్వర్యంలో తెలుగు టెలివిజన్ డిజిటల్, ఓటీటీ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రతినిధులు రూ.5 లక్షలు అందజేశారు. అలాగే, గన్నవరం నియోజకవర్గానికి చెందిన తమ్మిన సత్యనారాయణ ఉదయం నిర్వహించిన ప్రజాదర్బార్ లో మంత్రి నారా లోకేష్ ను కలిసి రూ.10,116 అందజేశారు. మంగళగిరి నియోజకవర్గం చినకాకానికి చెందిన వలివేటి విజయలక్ష్మి రూ.5 వేలు అందజేశారు. వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన దాతలకు మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.







## వైసీపీకి ఓటు వేయలేదని మహిళపై రేప్!

- గ్రీవెన్స్‌కు బాధితురాలు ఫిర్యాదు
- ఆస్తులు కొట్టేసి కన్నతల్లికి కూడుపెట్టని కొడుకులు
- గ్రీవెన్స్‌లో కన్నీటి పర్యంతమైన పండుటాకు

**మంగళగిరి, మహానాడు:**

కడుపున పుట్టిన కొడుకులే కనికరంలేని కాలాంతకులుగా మారారని.. తనకు అన్నం పెట్టడం లేదని.. తన పేరు మీద ఉన్న పొలాన్ని ఫోర్జరీ సంతకాలతో కాజేసి.. తననే కొట్టడానికి వస్తున్నారని.. అన్నా క్యాంటీన్ లో అన్నం తిని బతుకుతున్నానని... తనకు న్యాయం చేయాలని పల్నాడు జిల్లా, బొల్లాపల్లి మండలం, గుమ్మనంపాడు గ్రామానికి చెందిన ముక్కపాటి రాజ్యం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన గ్రీవెన్స్ కార్యాక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు.



అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోలేదని.. ఎన్నోసార్లు కలెక్టర్, పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా గ్రీవెన్స్ లో వినతులు స్వీకరించిన నేతలు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, ఎమ్మెల్సీ చిరంజీవిరావు, పీలా గోవింద్ లు ఆమె నుండి అర్జీని స్వీకరించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించి%ఔ% సంబంధిత అధికారులు, నాయకులకు ఫోన్లు చేసి అర్జీలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేశారు.

- టీడీపీకి ఓటు వేశామన్న కక్షతో ఎస్సీనైన తనపై అత్యాచారం చేసి చంపాలని చూశారని. ఆ ఘటనలో తనకు కాలు చేయి విరిగిందని.. నెల్లూరు జిల్లా వలేటివారిపాలెం మండలం తూర్పు పోలినేని పాలెం గ్రామానికి చెందిన ఒక మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. తాను బహిర్భూమికి వెళ్ళగా అనుమోలు వెంకటేశ్వర్లు, అనుమోలు లక్ష్మీనరసింహాంలు తనపై రేప్ చేయించారని బండ్ల లక్ష్మమ్మ మనవడు తనను రేప్ చేశాడని.. వీరిని కఠినంగా శిక్షించి తనకు న్యాయం చేయాలని ఆమె నేడు గ్రీవెన్స్ లో వేడుకున్నారు. ఈ సందర్భంగా నేతలు స్థానిక ఎమ్మెల్యేతో ఫోన్ లో మాట్లాడి.. సమస్య ను వివరించి దోషులను శిక్షపడేలా బాధిత మహిళకు న్యాయం జరిగేలా చూడాలని తెలిపారు
- ప్రకాశం జిల్లా చీమకుర్తి పట్టణానికి చెందిన ముప్పరాజు వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేస్తూ.. తాను పామర్రు మండలం గుమ్మలముపాడు గ్రామంలో 2002 లో కొనుగోలు చేసిన తన భూమి రెవెన్యూ రికార్డుల్లో నమోదు అయ్యి ఆన్ లైన్ అయ్యిందని.. అయినా కూడా దురుద్దేశంతో అబ్బూరి శేషయ్య, చావా హరికృష్ణలు ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి తన భూమిని కొట్టేసేందుకు కుట్ర చేయగా.. కేసు పెడితే దానిపై వారు అరెస్ట్ కూడా అయ్యారని.. తమ పిల్లలు అమెరికాలో ఉండటంతో తమను చంపితే ఇక ఆస్తుల కోసం వారు ఇక్కడకు రారనే దురుద్దేశంతో శేషయ్య, హరికృష్ణలు కుట్ర పన్నారని.. ఆయన నేడు గ్రీవెన్స్ లో నేతలను కలిసి ఫిర్యాదు




చేశారు. వారి నుండి ప్రాణ హాణి ఉందని తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

- ప్రకాశం జిల్లా దోర్నాల మండలం చిన్నగుడిపాడు గ్రామానికి చెందిన జమ్మిగుంపుల సుబ్బమ్మ విజ్ఞప్తి చేస్తూ.. తనకు తన మామగారి నుండి వారసత్వంగా వచ్చిన భూమి ఆన్ లైన్ లో తప్పుల తడకగా ఉందని.. వారసత్వంగా వచ్చిన భూమి కొనుగోలుగా పడిందని.. ఉన్న కాస్త భూమిలో కూడా మరోకరి పేరు మీద ఎక్కిందని.. వారసత్వంగా వచ్చిన భూమి ఆన్ లైన్‌లో ఎక్కకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని.. తమ భూమి ఆన్ లైన్ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆమె నేడు గ్రీవెన్స్‌లో విజ్ఞప్తి చేసింది.
- తమ సమస్యలను పరిష్కరించి తమకు న్యాయం చేయాలని టీడీపీ కేంద్ర కార్యాలయానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల గెస్ట్ లెక్చరర్స్ పోటెత్తారు. చాలీచాలని జీతంతో సంవత్సరాలుగా పనిచేస్తున్నామని.. వేతనం పెంచి ఉద్యోగ భద్రత కల్పించాని వేడుకున్నారు. సుమారు 100 మందికిపైగా వచ్చి తమ గోడును వెళ్ళబోసుకున్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రాధేయపడ్డారు.
- నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం కొండాపురం మండలం భీమవరప్పాడు గ్రామానికి చెందిన గోనుగుంట వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేస్తూ.. తమ భూమికి విడవలపాటి మాల్యాద్రినాయుడు దొంగ పత్రాలు సృష్టించి తమ పాసు పుస్తకాలను రద్దు చేయించాడని, ఈ అక్రమాలకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకుని.. న్యాయం చేయాలని.. ఆయన వేడుకున్నారు. తన పేరుతో పాస్ పుస్తకాలను అందజేయాలని విజ్ఞప్తి చేశారు.
- అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం, ఉప్పలరాపల్లి గ్రామానికి చెందిన అప్పారావు విజ్ఞప్తి చేస్తూ.. వాకపాడు గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న తమ భూమిని నావిక ప్రత్యామ్నాయ స్థావరం (ఎన్.ఏ.ఓ.బి) నిర్మాణానికి తీసుకుని నేటికి పరిహారం ఇవ్వలేదని దాంతో ఆర్థిక నష్టాలతో రోడ్డున పడ్డామని తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.
- ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం కొండూరు గ్రామ రైతులు, రైతు కూలీలు విజ్ఞప్తి చేస్తూ.. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రామంలో ఉన్న డొంక రోడ్లు పూర్తిగా ధ్వంసమైయ్యాయని.. నడవడానికి వీల్లేకుండా పోయాయని దయచేసి వాటికి మరమ్మతులు చేపట్టాలని వేడుకున్నారు.
- ఏలూరు జిల్లా జంగారెడ్డి గూడెం మండలం, మైసన్న గూడెంలో తనకు తన అమ్మగారి నుండి వచ్చిన భూమిని రీసర్వే పేరుతో గ్రామ సర్పంచ్ అధికారులు కలిసి ఇతరుల పేరుపైకి మార్చి తనకు అన్యాయం చేశారని.. ఈ అన్యాయానికి పాల్పడిన వారిని శిక్షించి తనకు న్యాయం చేయాలని ఆమె వేడుకున్నారు.
- నెల్లూరు జిల్లా, ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలం రామదేవులపాడు గ్రామానికి చెందిన నూతల పాటి నారాయణ విజ్ఞప్తి చేస్తూ.. తనకు కరోనా టైంలో ఇన్ఫెక్షన్ కారణంగా రెండు కళ్లు పోయాయని.. నేడు గుండె సమస్యతో తీవ్ర ఇబ్బంది పడుతున్నానని వెంటనే చికిత్స అందకుంటే ప్రాణాలు నిలబడవని.. తనకు సాయం చేసి ఆదుకోవాలని నేతలకు విజ్ఞప్తి చేయగా.. స్పందించిన నేతలు.. సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కార మార్గం చూపారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 18, సెప్టెంబర్ 2024 ||



## ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడండి

◆ ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు, మహానాడు:** పశ్చిమ నియోజకవర్గంలో రోజు రోజుకి ట్రాఫిక్ సమస్య పెరిగిపోతోందని, దీనిని క్రమబద్ధీకరించేందుకు చర్యలు తీసుకోవాలని గుంటూరు పశ్చిమ ట్రాఫిక్ సీఐ సింగయ్యను ఎమ్మెల్యే గల్లా మాధవి ఆదేశించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిఐతో సమావేశం నిర్వహించి, అరండల్ పేట, రైల్వే స్టేషన్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంటుందని, ట్రాఫిక్ సిగ్నల్స్ సరిగ్గా పనిచేయడం లేదని సీఐ దృష్టికి ఎమ్మెల్యే తీసుకుని వచ్చారు. చుట్టుగుంట సమీపంలోని వీఐపీ రోడ్డులో హెవి లోడ్ తో లారీలు తిరుగుతున్నాయని, దీని వలన ట్రాఫిక్ జామ్, ప్రమాదాలు జరుగుతున్నట్టు తన దృష్టికి వచ్చినదని, దీనికి పరిష్కార మార్గాలు చూడాలని ఎమ్మెల్యే కోరారు. అరండల్ పేట సండే మార్కెట్ జరుగు ప్రాంతంలో ట్రాఫిక్ కష్టాలు అధికంగా ఉన్నాయని అటు చిరువ్యాపారులకు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా పరిష్కార మార్గం చూడాలని సీఐని ఆదేశించారు.

## ముగిసిన నందిగం సురేష్ పోలీసు కస్టడీ

**మంగళగిరి, మహానాడు:** స్థానిక రూరల్ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ ను రెండు రోజులపాటు పోలీసులు విచారించారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు సురేష్ ను మంగళగిరి న్యాయస్థానంలో పోలీసులు హాజరుపరిచారు.

అనంతరం మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్ళారు. అక్కడ నుంచి గుంటూరు జిల్లా జైలుకు తరలిస్తారు. కాగా, మంగళగిరి బైపాస్ లోని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయం పై దాడి కేసుకు సంబంధించి ఈనెల అయిదోతేదీన సురేష్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

## స్వచ్ఛతా హీ సేవా ర్యాలీ

**నరసరావుపేట, మహానాడు:** స్వచ్ఛతా హీ సేవా ర్యాలీని జెండా ఊపి కలెక్టర్ అరుణ్ బాబు, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు ప్రారంభించారు. స్వచ్ఛత ప్రతిజ్ఞ



తరువాత ర్యాలీ ప్రారంభం అయింది. పల్నాడు బస్ స్టాండ్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ సాగింది. ర్యాలీలో మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో బీజేపీ శ్రేణుల ప్రత్యేక పూజలు

**గుంటూరు,మహానాడు:**

భారత ప్రధాని నరేంద్ర దామోదర్ దాస్ మోడీ జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక డొంక రోడ్డులో వేంచేసియున్న శ్రీ సీతారామాంజనేయ స్వామివారి దేవస్థానంలో మంగళవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గం నాలుగో మండల ప్రధాన కార్యదర్శి పెద్దింటి శ్రీకృష్ణ చైతన్య ఆధ్వర్యంలో ఆలయంలో సీతారామాంజనేయ స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామివార్లకు భారత ప్రధాని ఆరోగ్యాన్ని



కాంక్షిస్తూ శత వసంతాలు పూర్తి చేసుకోవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ(బీజేపీ) రాష్ట్ర నాయకుడు, గుంటూరు జిల్లా సభ్యత్వ ప్రముఖ్ పాలపాటి రవికుమార్ మాట్లాడారు.

మోడీ హయాంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందని, అంతర్జాతీయంగా భారత కీర్తిప్రతిష్ఠలు ఉన్నత శిఖరాలకు చేరుకున్నయాన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెరుకూరి తిరుపతిరావు, రాష్ట్ర మీడియా కో కన్వీనర్ వెలగలేటి గంగాధర్, నాలుగో మండల కార్యదర్శి వక్కలగడ్డ తిరుమలరావు, సీనియర్ నాయకుడు బజరంగ్ రామకృష్ణ, మందలపు సురేష్ చౌదరి, వెంకటరమణ కె.సునీత, తదితరులు పాల్గొన్నారు.

## హార్డ్ హైస్కూల్‌లో విద్యార్థిని ఆత్మహత్య!

**నరసరావుపేట, మహానాడు:** స్థానిక హార్డ్ హైస్కూల్ లో విద్యార్థిని ఆత్మహత్య సంఘటన చోటుచేసుకుంది. తొమ్మిదో తరగతి చదువుతున్న పల్లపు జయలక్ష్మి (14) తన గదిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. విద్యార్థిని జయలక్ష్మి స్వగ్రామం రొంపిచర్ల మండలం వడ్లమూడి వారిపాలెం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## పొన్నూరు వైన్ షాప్‌లోని నగదు దొరికింది..

◆ ఎస్పీ సతీష్ కుమార్

**పొన్నూరు, మహానాడు:** పట్టణంలో బాపట్ల బస్టాండ్ వద్ద ఉన్న ప్రభుత్వ వైన్స్ షాపులో చోరీకి గురైన నగదు దొరికిందని ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిందితుడు వైన్స్ షాపులో కార్మికుడిగా పనిచేసే సందీప్‌పై అనుమానం ఉండడంతో విచారించామని తెలిపారు. నిందితుడు తన నేరాన్ని అంగీకరిం



చాడని తెలిపారు. దుకాణంలోని వెనుక వైపు షట్టర్‌ను మాత్రమే మూసివేశారని, అయితే తాళం వేయలేదని అతను గమనించాడు. సెలవుల్లో నగదు దొంగతనం చేయాలని నిందితుడు నిర్ణయించుకున్నాడు. ఇటీవల ఒక తాళం సెట్‌ను దొంగిలించాడు, నగదు చెస్ట్‌తో సహా దుకాణం కీలు, కీల సెట్ పోయినట్టు అందరిని నమ్మించి వాటిని తన వద్ద ఉంచుకున్నాడు. ఈ నెల 11న సెలవులు రాకముందే నిందితులు సిబ్బందిని నమ్మించి సెలవు తీసుకుని 15,16 రాత్రి ప్లేవుడ్ బోర్డు తీసివేసి వెనుక వైపు షట్టర్ ద్వారా షాపులోకి ప్రవేశించి నగదు తీశాడని తెలిపారు. నగదు దొంగలించి వాటిని నెం.AP04AG3339 గల తన కారు డిక్కీలో దాచాడని ఎస్పీ తెలిపారు.

# బాధితులకు బాసటగా...మేముంటాం అండగా

◆ వరద బాధితుల కోసం పలువురు దాతల విరాళాలు

◆ సీఎం చంద్రబాబును కలిసి పలువురు చెక్కులు అందజేత

**అమరావతి,మహానాడు:**

వరద బాధితులకు చేయూతనిచ్చేందుకు దాతలు ముందుకొస్తున్నారు. రైతులు, సినీ, వ్యాపార రంగాలకు చెందిన ప్రముఖులు విరాళాలు అందించి దాతృత్వం చాటుకుంటున్నారు. సీఎం చంద్రబాబును మంగళవారం వెలగపూడి సచివాలయంలో కలిసి పలువురు విరాళాలు అందించారు. వీరికి సీఎం కృతజ్ఞతలు తెలిపి అభినందించారు. విరాళాలు అందించిన వారిలో.....

1. హిందూజా గ్రూపు సంస్థ ప్రతినిధులు ఆర్వీఆర్ చౌదరి, కె. వేణుగోపాల్ .... రూ.5 కోట్లు (హిందూజా నేషనల్ పవర్ కార్పొరేషన్ ద్వారా రూ.2.50 కోట్లు, అశోక్ లేల్యాండ్ ద్వారా రూ.2.50 కోట్లు)
2. విక్రమ్ ఆదిత్య గౌరినేని, గల్లా అరుణకుమారి అమర రాజా ఎనర్జీ & మొబిలిటీ లిమిటెడ్ రూ.2 కోట్లు
3. సీ.సెల్వమ్, ఎండీ-అశ్విని ఫిషరీస్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1 కోటి
4. కె.ఆనంద్, వెల్ కం ఫిషరీస్ లిమిటెడ్ ప్రతినిధి రూ.1 కోటి
5. రమేష్ బాబు పొట్లూరి, ఎస్ఎంఎస్ ఫార్మా లిమిటెడ్ రూ.1 కోటి
6. శ్రీరామ్ సేవా సంకల్ప ఫౌండేషన్ తరఫున శ్రీరామ్ ఫైనాన్స్ సంస్థ ఎండీ వై.ఎస్. చక్రవర్తి రూ.1 కోటి
7. సుమన్ సిన్హా, ఆస్ట్రో ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1 కోటి
8. వెలగపూడి కవితా దత్ కేసీపీ లిమిటెడ్ చెన్నై రూ.1 కోటి
9. సిద్ధార్థ దగ, విన్స్ బయో లిమిటెడ్ రూ.51 లక్షలు
10. బి శ్రీనివాస్, ఎండి, గోవింద్.. పట్టాభి ఆగ్రో ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.50 లక్షలు
11. సంగం మిల్క్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్ నుంచి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ రూ.50 లక్షలు
12. జీఆర్ తంగ మాలిగై, జీఆర్టీ జ్యూయలరీస్ రూ.25 లక్షలు
13. బీటెక్ రవి & పులివెందుల ప్రజలు రూ.10 లక్షలు
14. పి.నరేంద్రబాబు, డీపీఎస్ మేనేజ్మెంట్ రూ.5 లక్షలు
15. సీనియర్ జర్నలిస్ట్ అంకబాబు రూ.5 లక్షలు
16. ప్రిన్సిపల్ చైతన్య జూనియర్ కాలేజీ, నందిగామ రూ.5 లక్షలు
17. క్వాంటమ్ ఆసియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.5 లక్షలు
18. డెల్టా స్టీల్ స్ట్రక్చర్స్ రూ.5 లక్షలు
19. స్టార్క్ వేర్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.5 లక్షలు
20. ఎన్.వెంకటేశ్వరరావు రూ.5 లక్షలు
21. డాక్టర్ సౌజన్య రూ.5 లక్షలు
22. విజయవాడ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు రూ.4 లక్షల 5 వేలు
23. ఎన్.మోహన్ దాస్, ఒంగోలు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రూ.3 లక్షల 40 వేలు
24. ఆశ్ర వెల్ఫేర్ సొసైటీ రూ.3 లక్షలు
25. మార్పు ట్రస్ట్ రూ.3 లక్షలు
26. కడియాల బాబురావు రూ.3 లక్షలు
27. సీహెచ్.శేషగిరి రూ.3 లక్షలు
28. సినీనటి అనన్య నాగళ్ల రూ.2 లక్షల 50 వేలు
29. పి.దస్తగిరి రెడ్డి రూ.2 లక్షల 50 వేలు
30. దివకోలు అశోక్ రూ.2 లక్షలు
31. పి.విష్ణువర్ధన్ రెడ్డి రూ.2 లక్షలు
32. బి.ఉచ్చిరప్ప రూ.1 లక్షా 16 వేలు
33. ఎం.కోటేశ్వరరావు, కస్తూరిబాయి రూ.1 లక్ష
34. కెబి.రావు, బీసీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ టీచర్స్ అసోసియేషన్ రూ.1 లక్ష
35. డి.మధుసూదన్ రావు రూ.1 లక్ష
36. గోకనకొండ శరత్ బాబు రూ.1 లక్ష
37. జె.శ్రీరామ్ మూర్తి, టీడీపీ నేత రూ.1 లక్ష
38. కె.చైతన్య కృష్ణ రూ.1 లక్ష
39. ప్రొఫెసర్ కోటేశ్వరరావు రూ.1 లక్ష
40. బి.కోటేశ్వరరావు, బి.నాగ ప్రసూన రూ.1 లక్ష
41. వీరంకి రంగారావు 1 లక్ష
42. ఎమ్.గోపాల్ రావు రూ.1 లక్ష
43. వి.రంగారావు రూ.1 లక్ష
44. నారాయణరెడ్డి రూ.1 లక్ష
45. సీఎస్.నారాయణ రెడ్డి రూ.1 లక్ష
46. పి.రమేష్ రూ.1 లక్ష
47. దాసరి ప్రభాకర్, ఎస్.డబ్ల్యూఆర్ఈఎఫ్ రూ.1 లక్ష
48. దుగ్గినేని ఉమా రూ.1 లక్ష
49. పి.రమా, వావిలాల సంస్థ రూ.1 లక్ష
50. ఎ.మాధవి రూ.1 లక్ష
51. సాయి నాగరాజు రూ.50 వేలు
52. పి.రమేష్ రూ.50 వేలు
53. సీహెచ్.పరమేశ్వరరెడ్డి, ఏపీ సీనియర్ సిటిజన్స్ సమాఖ్య రూ.50వేల నగదు.
54. ది జాంపేట దేవాంగ సంక్షేమ సంఘం రూ.34 వేలు
55. ఎస్.రాహుల్ రూ.20 వేలు
56. డాక్టర్ సునీతా రెడ్డి, నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి దంపతులు రూ. 10 లక్షలు.

# బుడమేరు, కొల్లేరుల్లో ఆక్రమణలు తొలగించాలి

◆ బ్యారేజీని పడవలు ఢీకొన్న ఘటనలో అసలు దోషులను పట్టుకోవాలి: సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

◆ కొల్లేరు సమస్యను కేంద్రం దృష్టికి తీసుకెళతాం: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

◆ ప్రకాశం బ్యారేజీ గేట్లను పడవలు ఢీకొన్న ప్రాంతాన్ని పరిశీలించిన సీపీఐ బృందం

**విజయవాడ,మహానాడు:**

ఇటీవల భారీ వర్షాలతో బుడమేరు, కొల్లేరులకు వరదలు రావటానికి కారణమైన ఆయా పరివాహక ప్రాంతాలోని ఆక్రమణలను రాష్ట్ర ప్రభుత్వం తొలగించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. విజయవాడలో ప్రకాశం బ్యారేజీ గేట్లను భారీ పడవలు ఢీకొన్న ఘటనా ప్రాంతాన్ని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణల సారథ్యంలోని సీపీఐ బృందం మంగళవారం పరిశీలించింది.

ఈ సందర్భంగా నారాయణ విలేకర్లతో మాట్లాడుతూ 150 టన్నుల ఇసుకను తీసుకెళ్లగలిగిన దాదాపు 60టన్నుల బరువు ఉన్న ఐదు పడవలు బ్యారేజీ గేట్లను ఢీ కొన్నాయని చెప్పారు. ఒకటి కొట్టుకు పోగా మరోకటి నీటి అడుగున ఉందని, మూడు పైకి కనబడుతున్నాయని చెప్పారు. ఈ పడవలు ఎవరికి చెందినవో నిజమైన దోషులను విజిలెన్సు అధికారులు పట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, బీసీలు తమవి అంటూ వస్తున్నారని వారందరూ బినామీలు మాత్రమే అన్నారు.

పడవలకు ఉన్న రంగును బట్టి అవి ఖచ్చితంగా వైసీపీకి చెందిన వాళ్లవిగా అర్థమవుతుందన్నారు. కొందరు బోట్లు గట్టిగా ఢీకొని బ్యారేజీ గేట్లు విరిగిపోతే ఏమైయ్యేదంటూ అతిశయోక్తిగా ప్రచారం చేయటం మంచి కాదన్నారు. ఈ ఘటన వెనుక మాఫీయా గ్యాంగ్ ఉందని వారిని బయటకు తీసుకువచ్చి వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు.

చంద్రబాబు నాయుడు అధకారంలోకి వస్తే సహజంగా కరువు వస్తుందని, ఇప్పుడు అతివృష్టి వచ్చి ఇళ్లు, పంటలు కొట్టుకుపోయాయని ఎద్దేవ చేశారు. తమ బృందం కొల్లేరును పరిశీలించిందన్నారు. ఆ ప్రాంతంలో పై నుంచి ఏలూరు



కాల్వ, కింద నుంచి బుడమేరు ప్రవహించేలా బ్రిటీష్ వాళ్లు అక్విడెట్టు నిర్మించారని చెప్పారు. ఆ నిర్మాణం నేటి అవసరాలకు సరిపోదన్నారు. వంతెన ఎత్తు పెంచాలని, వెడల్పు చేయాలని సూచించారు. ఆ ప్రాంతంలో యుద్ధ ప్రాతిదికన నిర్మాణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ వరదలు వచ్చిన సందర్భంగా విజయవాడ నగరంలో ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు పది రోజులు తిరిగి అన్ని సౌకర్యాలు కల్పించారని, మంచి ప్రచారం కూడా లభించిందన్నారు. గ్రామాల్లో ప్రజలు నుంచి అనేక ఫిర్యాదులు వస్తున్నాయన్నారు.

అధికారులు ఎవరూ రాలేదని, సహాయం అందించలేదని ప్రజలు తమ వద్ద వాపోయారని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యనారాయణ మూర్తి రెండు రోజుల పాటు పర్యటించి అక్కడ పరిస్థితిని తెలుసుకున్నారని చెప్పారు. పంట నష్టపోయిన వారికి ఇంకా ఎన్యూమరేషన్ చేయలేదన్నారు.

కొల్లేరు ప్రాంతాన్ని కోటీశ్వర్లు, చేపలు, రొయ్యలు వ్యాపారం చేసే బడా వ్యాపారవేత్తలు ఆక్రమించారని చెప్పారు.

ఐదవ కాంటూరు వరకు ఉన్న కొల్లేరు అభయారణ్యాన్ని కాపాడటం కోసం77 వేల ఎకరాల విలువైన భూమిని కబ్జా



చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కొల్లేరు ఆక్రమణలకు సంబంధించి త్వరలో ముఖ్యమంత్రి చంద్ర బాబును కలవనున్నట్లు చెప్పారు. అవసరమైతే కొల్లేరు సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని వివరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఓబులేసు, అక్కినేని వనజ, ఏఐకేఎస్ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్.కోటేశ్వరరావు, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వి.జాన్సన్ బాబు, సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య, కృష్ణా జిల్లా కార్యదర్శి టి.తాతయ్య, విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, నగర కార్యదర్శివర్గ సభ్యులు బుట్టి రాయప్ప, తాడి పైడియ్య, కొట్టు రమణారావు, మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు శ్యామల, కార్యదర్శి యామిని తదితరులు పాల్గొన్నారు.

# జీరో శాతం హెచ్ఐవి/ ఎయిడ్స్ కేసులు నమోదే లక్ష్యం

**ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ఏ. సిరి**

**విజయవాడ,మహానాడు:**

యువతలో హెచ్ఐవి/ ఎయిడ్స్‌పై పూర్తి అవగాహన పెంచే విధంగా జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మారథాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ఏ. సిరి అన్నారు.

హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో విజయవాడ పట్టణంలోని బీఆర్టీఎస్ రోడ్డు మీసాల రాజారావు వంతెన వద్ద నుండి బీఆర్టీఎస్ సిగ్నల్ పాయింట్ వరకు 5 కె రన్ ను మంగళవారం ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ఎ. సిరి, డీసీపీ గౌతమి శాలినిలు జెండా ఊపి ప్రారంభించారు.

అనంతరం ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎ.సిరి మాట్లాడుతూ హెచ్ఐవి /ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకుండా వారిని కూడా ప్రేమాభిమానాలతో ఆదరించాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో గెలిచిన విజేతలు జాతీయస్థాయికు ఎంపిక చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. రాష్ట్రస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను గోవాలో నవంబర్ 10వ తేదీన నిర్వహించబోయే 10 కె రన్ జాతీయస్థాయి పోటీలకు పంపడం జరుగుతుంది ఆమె తెలిపారు.

రాష్ట్రంలో పదివేల మందికి పైగా హెచ్ఐవి బాధితులు ఉన్నారని, ఎయిడ్స్/ హెచ్ ఐ వి పై పురుషులలో 25 శాతం, స్త్రీలలో 38 శాతం మాత్రమే అవగాహన కలిగి ఉన్నారన్నారు. యువతీ యువకులలో నూరు శాతం అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగుతుందని తెలిపారు.

హెచ్ఐవి అనేది తల్లి నుండి బిడ్డకు సంక్రమిస్తుందని, అలాగే ఒకే సిరంజిని పలువురికి వాడటం వంటి వాటి వల్ల కూడా హెచ్ఐవీ సోకే ప్రమాదం పొంచి ఉందని, అంతేకాకుండా మత్తు పదార్థాలకు బానిసైన యువత ఒకే సిరంజిని ఎక్కువ మంది వాడటం వల్ల ఈ వ్యాధి సంక్రమించే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు.

వ్యాధి వ్యాప్తిని నియంత్రించడంలో ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మన రాష్ట్రంలో 2030 నాటికి జీరో శాతం వ్యాధి వ్యాప్తి నిరోధకమే లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు.

రాష్ట్ర స్థాయి మారథాన్ రెడ్ రన్ – 2024 లో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు, ఇతర కేటగిరి ( ట్రాన్స్ జెండర్) వారు



మారథాన్ 5కె రన్‌లో పాల్గొనడం జరిగిందని ఆమె తెలియజేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థాయిల్లో నిలిచిన పురుషుల విభాగంలో ఇద్దరు, స్త్రీ విభాగంలో ఇద్దరు, ట్రాన్స్ జెండర్ విభాగంలో ఇద్దరు చొప్పున మొత్తం ఒక్కో జిల్లా నుంచి ఆరుగురు విజేతలుగా నిలిచిన క్రీడాకారులు ఈరోజు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొన్నారని వివరించారు.

రాష్ట్రస్థాయి పోటీలలో విజేతలుగా నిలిచిన వారిలో ప్రథమ స్థానం సాధించిన వారికి రూ. 35 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి రూ. 25 వేలు, తృతీయ స్థానంలో సాధించిన వారికి కాంస్య పతకాలు ప్రశంసా పత్రాలు అందిస్తున్నా



మన్నారు.

**5 కె మారథాన్ రాష్ట్రస్థాయి పోటీల విజేతలు:**

పురుషుల విభాగంలో మొదటి స్థానంలో ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ఎ. పైడప్పుడు, ద్వితీయ స్థానంలో శ్రీకాకుళం జిల్లాకు చెందిన సీహెచ్. సురేష్, తృతీయ స్థానంలో అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన వి. రమేష్ లు నిలిచారు. అలాగే మహిళలు విభాగంగా మొదటి బహుమతిని ఎల్. మేరీ గ్రేస్(విశాఖపట్నం జిల్లా), ద్వితీయ బహుమతిని వి. చెన్ననీల (బాపట్ల జిల్లా), తృతీయ బహుమతిని ఎన్. రమ్య జాయ్(బాపట్ల జిల్లా)లు గెలుపొందారు.

ట్రాన్స్‌జెండర్ విభాగంలో మన్యం జిల్లాకు చెందిన మెల్లాకా నరేష్ మొదటి స్థానంలో నిలవగా, ద్వితీయ స్థానంలో మన్యం జిల్లాకు చెందిన గౌడు రమేష్, తృతీయ స్థానంలో కర్నూలు జిల్లాకు చెందిన జి. లీలావతి నిలిచారు. 5కే రన్ అనంతరం విజేతలకు నగదు బహుమతిగా చెక్కులు, మెడల్స్, సర్టిఫికెట్‌లు అందచేశారు. తృతీయ స్థానంలో నిలిచిన విజేతలకు కాంస్య పతకం, సర్టిఫికెట్ లను ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ఎ. సిరి అందచేశారు.

ఈ కార్యక్రమంలో జేడీలు భాగ్యలక్ష్మీ, డాక్టర్ కామేశ్వర్ ప్రసాద్, డాక్టర్ టి మంజుల, డీడీ డాక్టర్ చక్రవర్తి, ఏడీఎం డాక్టర్ ఉషారాణి, కో ఆర్డినేటర్లు డా. రాజేంద్ర ప్రసాద్, ఆదిలింగం, ఏపీశాక్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

8

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 18, సెప్టెంబర్ 2024 ||

## స్వచ్ఛతా హీ సేవా ప్రతిజ్ఞ

**గుంటూరు, మహానాడు:** స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా నగరపాలక సంస్థ పరిధిలో మంగళవారం తెల్లవారుజామున 5:30 గంటల ప్రజారోగ్య కార్మికుల మస్టర్ పాయింట్స్, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో, వార్డ్ సచివాలయాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువత భాగస్వామ్యంతో స్వచ్ఛతా హీ సేవా ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ మేరకు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు.





## ప్రధానమంత్రి ఆవాస్ యోజన లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు

**పుట్టపర్తి,మహానాడు:**

పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసేందుకు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకాన్ని దేశ ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం ప్రారంభించారు. పట్టణ ప్రాంత పేదలకోసం పిఎంఏవై అర్బన్, గ్రామీణ ప్రాంతాలకోసం పిఎంఏవై గ్రామీణ్ పథకాలను ప్రవేశపెట్టారు. లబ్ధిదారులకు ఇళ్లు పంపిణీ చేశారు. ఒడిషా రాష్ట్రంలో అత్యంత వేడుకగా జరిగిన ఈ కార్యక్రమాన్ని జిల్లాలో ప్రత్యక్ష ప్రసారం చేశారు.

పిఎంఏవై ప్రారంభ కార్యక్రమాన్ని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, స్థానిక ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మున్సిపాలిటీ చైర్ పర్సన్ ఓబుళపతి, హౌసింగ్ పీడీ వెంకటనారాయణ, పుట్టపర్తి మున్సిపాలిటీ కమిషనర్ ప్రహ్లాద తిలకించారు. పిఎంఏవై గ్రామీణ్ పథకం క్రింద పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో ఎనిమిదవ వార్డ్ సంబంధించిన ఏ తులసి, ఐదవ వార్డుకు సంబంధించిన పల్లవి, 14 వార్డుకు సంబంధించిన సరస్వతి, 15 వార్డుకు సంబంధించిన శాంతమ్మ బాయ్, నాలుగో వార్డుకు సంబంధించిన సుగుణమ్మ, వినోద్ వార్డుకు సంబంధించిన పద్మావతి, నాగమణి, ఆరో వార్డుకు సంబంధించిన సుమ బాయ్, 11వ వార్డుకు సంబంధించిన ఎస్ అమీనాఇంటి నిర్మాణాన్ని పూర్తిచేయగా, వారికి ఇళ్ల తాళాలను అందజేశారు. ప్రభుత్వ పథకాన్ని వినియోగించుకొని ఇళ్లను పూర్తి చేసుకున్నందుకు లబ్ధిదారులను కలెక్టర్,ఎంఎల్ఏ అభినందించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు, మున్సిపాలిటీ, మెప్మా, టిడ్కో ఇతర అధికారులు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రమాదకర పరిశ్రమల్లో మూడు నెలలకు ఒకసారి సేఫ్టీ ఆడిట్

- సి ఎస్. నీరబ్ కుమార్ ప్రసాద్

**అమరావతి,మహానాడు:** రాష్ట్రంలో వివిధ ప్రమాదకర పరిశ్రమల్లో మూడు మాసాలకు ఒకసారి తప్పకుండా సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు. ప్రభుత్వ శాఖల్లో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయడం ద్వారా నిర్దిష్ట లక్ష్యాలను సాధించాలని ఆయన స్పష్టం చేశారు.



మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన ఎన్ఆర్ఐ ఎంపర్మెంట్, టూరిజం అండ్ కల్చర్, సినిమాటోగ్రఫీ, పరిశ్రమలు,వాణిజ్యం, కార్మిక, ఫ్యాక్టరీలు తదితర విభాగాల అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా పరిశ్రమల శాఖకు సంబంధించి మాట్లాడుతూ

ప్రమాదకర పరిశ్రమల్లో మూడు నెలలకు ఒకసారి సేఫ్టీ ఆడిట్ ను తప్పక నిర్వహించాలని సిఎస్ ఆదేశించారు. పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు అవసరమైన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకునేలా చూడాలని స్పష్టం చేశారు.

గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టి అమలు చేసిన వివిధ పథకాలు, కార్యక్రమాలను పూర్తిగా సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని సిఎస్ పేర్కొన్నారు. ఇంకా ఈసమావేశంలో పలు అంశాలపై సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ అధికారులతో సమీక్షించారు.

ఈ సమావేశంలో ఐటి శాఖ కార్యదర్శి సౌరవ్ గౌర్, పర్యాటక శాఖ ఇన్చార్జి ఎండి అభిషిక్త్ కిషోర్ పాల్గొన్నారు. అలాగే ఎస్.సురేశ్ కుమార్, పరిశ్రమలు,వాణిజ్య శాఖ కార్యదర్శి డా.ఎన్.యువరాజ్, హెూం శాఖ ప్రత్యేక కార్యదర్శి విజయకుమార్ వర్చువల్ గా పాల్గొన్నారు.

## వరద ముంపు బాధితులకు అండగా ప్రభుత్వం

- మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి
- 1000 మంది బాధితులకు ఒక్కొక్కరికి 10 కిలోల చొప్పన బియ్యం కిట్ల పంపిణీ

**అమరావతి,మహానాడు:**



బుడమేరు వరద బీభత్సంతో తీవ్రంగా నష్టపోయిన వరద ముంపు బాధితులు అందరినీ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి అన్నారు.

మంగళవారం పంజా సెంటర్ ప్రాంతంలో నంద్యాల కు చెందిన గురు రాఘవేంద్ర విద్యాసంస్థల తరపున డైరెక్టర్లు షేక్షావల్ రెడ్డి, మౌలాలి రెడ్డి నేతృత్వంలో ఒక్కొక్కరికి 10 కిలోల చొప్పున 1000 మందికి బియ్యం ప్యాకెట్లను పంపిణీ చేశారు.

పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మంత్రులు ఎన్ఎండి ఫరూక్,బీసీ జనార్దన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ వరద మంపుతో నష్టపోయిన బాధితులు అందరినీ ఆదుకునేందుకు క్షేత్రస్థాయిలో ప్రణాళికాబద్ధంగా అధికార యంత్రాంగం ఇంటింటికి వెళ్లి పరిశీలించి నివేదిక రూపొందించడం జరిగిందన్నారు. విపత్తు కారణంగా బాధితులకు అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రభుత్వ యంత్రాంగం, మంత్రివర్గం నిరంతర%శీ% అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు.

వరద బాధితులను ఆదుకునేందుకు పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, ప్రముఖులు, వివిధ సేవా సంస్థలు, విద్యాసంస్థలు,ఎందరో దాతలు, వివిధ వర్గాలకు చెందిన వారంతా ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు అందజేస్తూ తమ వంతు ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

ధన రూపేనా, వస్తురూపేనా, వస్త్ర రూపేనా దాతలు రాష్ట్రం నలుమూలల నుంచి విజయవాడకు వచ్చి ముంపు ప్రాంతాలలో క్షేత్రస్థాయిలోనే బాధితులకు చేయూతని అందిస్తున్నందుకు వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రులు ఫరూక్, జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు ఫారూక్ షుబ్లీ, టిడిపి మైనార్టీ నాయకుడు ఎంఎస్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం లక్ష్యం

- ఈ ప్రభుత్వంలో బీసీలకు పూర్వ వైభవం
- ఘనంగా విరాట్ విశ్వకర్మ జయంత్యోత్సవం
- రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ ఎస్.సవిత

**అమరావతి,మహానాడు:**

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని, టిడిపి ప్రభుత్వానికి బీసీలు బ్యాక్ బోన్ అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత అని తెలిపారు. విజయవాడ నగరం గొల్లపూడిలోని బీసీ భవన్ లో మంగళవారం నిర్వహించిన విశ్వకర్మ జయంత్యోత్సవంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం నిర్వహించిన సభలో మంత్రి సవిత మాట్లాడారు. ప్రపంచ తొలి వాస్తు శిల్పిగా... సృష్టికర్తగా విశ్వకర్మ పేరుగాంచారన్నారు. చేతి వృత్తులకు ఆద్యుడిగానూ విశ్వకర్మను ఆరాధిస్తున్నామన్నారు. విశ్వకర్మ జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు. ఈ మేరకు జీవోను కూడా విడుదల చేశారన్నారు. ఆయనే స్వయంగా విశ్వకర్మ జయంత్యోత్సవంలో పాల్గొనాలని భావించారన్నారు. అనివార్య కారణాల వల్ల హాజరుకాలేకపోయారన్నారు.

టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీల పార్టీగా ముద్ర పడిందన్నారు. అన్న ఎన్టీ రామారావు బీసీల అభ్యున్నతే ప్రధాన లక్ష్యంగా టీడీపీని స్థాపించారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీలను ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందేలా ఎన్నో కార్యక్రమాలను, పథకాలను అమలు చేశారన్నారు.

2019కు ముందు బీసీల అభ్యున్నతి కోసం అమలు చేసిన పథకాలన్నింటినీ మరోసారి వర్తింపజేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. బీసీ కార్పొరేషన్‌ను పటిష్టపర్చి, వెనుకబడిన



తరగతులకు వెన్నుదన్నుగా చంద్రబాబు ప్రభుత్వం నిలుస్తుందని తెలిపారు.

### బీసీలకు పూర్వ వైభవం : మంత్రి సవిత

బడుగులు, బలహీన వర్గాల సహకారంతో చంద్రబాబు మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో బీసీలకు పూర్వ వైభవం వచ్చిందని మంత్రి సవిత తెలిపారు. గత ప్రభుత్వంలో బీసీలు పోరాటం చేశారని, ఇప్పుడు వారి అభివృద్ధి కోసం కార్యాచరణ ప్రారంభమైందని తెలిపారు. ఎన్నికల ముందు బీసీల అభ్యున్నతి కోసం ఇచ్చిన ప్రతి హామీకీ సీఎం చంద్రబాబు కట్టుబడి ఉన్నారన్నారు. బీసీ కార్పొరేషన్ కు నిధులు మంజూరు చేస్తామని, యువతకు స్వయం ఉపాధి లక్ష్యంగా రుణాలు అందజేస్తామని వెల్లడించారు.

బీసీలందరికీ న్యాయం జరిగేలా చంద్రబాబు పాలన సాగిస్తున్నారని మంత్రి స్పష్టంచేశారు. విశ్వబ్రాహ్మణుల సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ప్రసంగ సమయంలో సభికులతో కలిసి మంత్రి సవిత జై బీసీ...జై విశ్వకర్మ భగవాన్ అంటూ నినాదాలు చేశారు. అంతకుముందు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించారు. మాజీ మంత్రి నెట్టం రఘు



రామయ్య మాట్లాడుతూ, టీడీపీ ప్రభుత్వాల హయాంలోనే బీసీలకు న్యాయం జరిగిందన్నారు. అనంతరం మంత్రి సవితను విశ్వబ్రాహ్మణులు సత్కరించారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్, విశ్వకర్మ కార్పొరేషన్ జేఎండీ తనూజరాణి, జె ఎం డి జి. ఉమాదేవి, హై కోర్ట్ అడ్వకేట్ చేవూరి రామ స్వామి, బిసి సెల్ జనరల్ సెక్రటరీ వీరంకి గురుమూర్తి, నాయకులు తాత జయప్రకాశ్ నారాయణ, సింహాద్రి కనకాచారి, సహా పలువురు కార్యకర్తలు, అధికారులు, అధిక సంఖ్యలో విశ్వ బ్రాహ్మణులు, బీసీలు పాల్గొన్నారు.

## భారత్‌కు భవిత మోదీనే

- తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,మహానాడు:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తయ్యాయి. 2047 వికసిత్ భారత్ సంకల్ప్ లక్ష్యాలతో ముందుకెళ్తున్న మోదీ ప్రభుత్వం.. ఈ వందరోజులకోసం నిర్దేశించుకున్న టార్గెట్ ను విజయవంతంగా పూర్తిచేసుకుంది.

స్వతంత్ర భారతదేశ చరిత్రలో సాధించలేని విజయాలను.. ప్రధానమంత్రి మోదీ చొరవతో ఈ పదేళ్లలో సాధించాం. మోదీ 3.ఓ మొదటి వందరోజుల్లో.. వ్యవసాయం, మౌలికవసతులు సహా వివిధ కీలక రంగాల్లో రూ.15 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టాం.

పేదలు, మధ్యతరగతి, వెనుకబడిన వర్గాల జీవితాలను మరింత సరళంగా మార్చేందుకు పలుకీలక సంస్కరణలు తీసుకొచ్చాం. సాంకేతికతకు ప్రాధాన్యతనిస్తూ.. వ్యాపారానుకూల వాతావరణం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) కల్పించడంపై ప్రత్యేక దృష్టిపెట్టాం.

మూడోసారి అధికారంలోకి వచ్చాక ప్రధాని మోదీ తొలి నిర్ణయం పీఎం కిసాన్ నిధి 17వ వాయిదా కింద 9.3 కోట్ల మంది రైతులకు రూ.20,000 కోట్లు విడుదల చేయడం.

వ్యవసాయ రంగంలో సాంకేతికతను వినూత్నఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ.. గ్రామీణ పరిశ్రమలు, స్టార్టప్ కంపెనీలకు అండగా నిలిచేలా రూ.750 కోట్ల నిధితో 'అగ్రిష్యూర్' పథకాన్ని ప్రారంభించాం. వ్యవసాయ రంగంలో నష్టాలను తగ్గించేందుకు గోధుమలను నిల్వ ఉంచడానికి 3 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన ధాన్యాగారాలను ఏర్పాటు చేశాం.

2024-25 ఖరీఫ్ సీజన్‌కు కనీస మద్దతు ధరను పెంచాం. దీని ద్వారా రైతాంగానికి రూ.2లక్షల కోట్ల ప్రయోజనం కలగనుంది. వాతావరణ మార్పులను రైతులకు అందజేసేలా.. రూ.2వేల కోట్లతో 'మిషన్ మౌసం' ఏర్పాటు దిశగా చొరవతీసుకున్నాం. డిజిటల్ టెక్నాలజీ ద్వారా ఆధునిక వ్యవసాయ పద్ధతులను ఆవలంబించేందుకు 'డిజిటల్ అగ్రికల్చర్ మిషన్' ఏర్పాటు చేశాం. మత్స్యకార రంగం బలోపేతానికి 5 ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్కులను ఏర్పాటుచేశా. నీటి పారుదల రంగ సామర్థ్యాన్ని పెంచేందుకు పోలవరం ప్రాజెక్టునకు రూ.12,100 కోట్లు మంజూరు చేశాం.

భారతదేశాన్ని ప్రపంచ తయారీ కేంద్రంగా రూపుదిద్దేందుకు రూ.28,600 కోట్లతో దేశవ్యాప్తంగా 12 ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీస్ ఏర్పాటుచేస్తున్నాం.

ఇందులో ఒకటి మన తెలంగాణలోని.. జహీరాబాద్ ఇండస్ట్రియల్ జోన్ లో రాబోతోంది.

ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం రూ. 2,361 కోట్లు కేటాయించింది.

ఈ ప్రాజెక్టు కోసం రూ.10,000 కోట్ల పెట్టుబడుల సాధన 1,74,000 ఉద్యోగాల కల్పన కార్యాచరణతో ముందుకెళుతున్నాం.

గత రుణాలను విజయవంతంగా చెల్లించిన వ్యాపార సంస్థలకు ముద్రా రుణాల పరిమితి రెట్టింపు చేస్తూ రూ.10



లక్షల నుంచి రూ.20లక్షలవరకూ రుణపరిమితి పెంచాం.

ప్రపంచంలోనే 10 అత్యుత్తమ ఓడరేవుల్లో ఒకటిగా నిలిచేలా రూ.76,000 కోట్లతో మహారాష్ట్రలో 'వదవాన్' ఓడరేవుకు శంకుస్థాపన చేశాం. వివిధ రాష్ట్రాలలో 900 కిలోమీటర్లమేరకు రైల్ నెట్ వర్క్ ను విస్తరించేలా రూ. 24,600 కోట్ల విలువైన 8 నూతన రైల్వే లైన్ ప్రాజెక్టులు ప్రారంభించాం.

ఇందులో తెలంగాణ నుంచి కూడా ఓ రైల్వే లైను ఉంది.

రూ. 4,109 కోట్ల అంచనా వ్యయంతో.. భద్రాచలం-మల్కాన్‌గిరి మధ్య 173 కి.మీ.ల ప్రాజెక్టుకు ఆమోదముద్ర పడింది. 900 కిలోమీటర్ల మేర 8 జాతీయ రహదారుల కారిడార్ల అభివృద్ధికి రూ.50,600 కోట్లను కేటాయించాం.

భారతదేశఅంతరిక్ష రంగం వృద్ధిని వేగవంతం చేయడానికి స్పేస్ స్టార్టప కంపెనీల కోసం రూ.1000 కోట్లతో వెంచర్ క్యాపిటల్ ఫండ్ ఏర్పాటుచేశాం. పిఎం పీఎం-డ్రైవ్ పథకం ద్వారా.. రూ.10,900 కోట్ల పెట్టుబడితో దేశంలో ఎలక్ట్రిక్ వెహికల్స్, ఎలక్ట్రిక్ అంబులెన్సుల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నాం.

రూ.30,700 కోట్లతో పుణే, థానే, బెంగళూరు (ఎక్స్‌టెన్షన్)లో మెట్రో ప్రాజెక్టులు చేపట్టాం.

మూడోసారి పగ్గాలు చేపట్టాక.. 10 వందేభారత్ రైళు ప్రారంభించగా.. ఇందులో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి కావడం విశేషం.

విద్యారంగంలో దేశానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన నలంద విశ్వవిద్యాలయానికి పునర్వైభవం తీసుకొచ్చేలా కొత్త క్యాంపస్ ప్రారంభించుకున్నాం. 70 ఏళ్లు, ఆపై వయసున్న అన్ని వర్గాల వారికి ఆయుష్మాన్ భారత్ పథకాన్ని విస్తరించి.. ఏటా రూ.5 లక్షల ఆరోగ్య బీమా కవరేజి ఇవ్వనున్నాం.

దీని ద్వారా 6 కోట్ల మంది వృద్ధులకు ప్రయోజనం కలగనుంది.

తెలంగాణ నుంచి అదనంగా మరో 10 లక్షల మంది దీని ద్వారా లబ్ధి పొందనున్నారు. ఇంటికి పెద్దకొడుకు లాగా.. మోదీ గారు కూడా వయోవృద్ధుల సంక్షేమానికి పెద్దపీట వేశారు. దేశవ్యాప్తంగా ప్రాక్టీస్ చేస్తున్న వైద్యుల డేటాబేస్‌గా 'నేషనల్ మెడికల్ రిజిస్టర్' అభివృద్ధి.

ఖరీదైన మూడు కేన్సర్ ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీని మినహాయించాం. వైద్యరంగంలో పరిశోధనలను ప్రోత్సహించేందుకు రూ50వేల కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు. మెడికల్ కాలేజీ ల సంఖ్య పెంచి వైద్య విద్యను ప్రోత్సహిస్తున్నాం

సైన్స్, టెక్నాలజీ రంగంలో సృజనాత్మకతకు పెద్దపీట వేసేలా.. రూ.10,600 కోట్లతో విజ్ఞాన్ ధారా పథకాన్ని ప్రారంభించాం. యువతలో క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు కీర్తి (ఖేలో ఇండియా రైజింగ్ టాలెంట్ ఐడెంటిఫికేషన్) కార్యక్రమాన్ని తీసుకొచ్చాం.

యువతలో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన కోసం రూ.2 లక్షల కోట్లతో ప్రధానమంత్రి ప్యాకేజి ఏర్పాటుచేసాం. దీని ద్వారా 4.1 కోట్ల మంది యువతకు లబ్ధి చేకూరనుంది.

కోటి మంది యువతకు 500 మల్టీనేషనల్ కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ అవకాశం. ప్రభుత్వ ఉద్యోగ పరీక్షల్లో ప్రశ్నాపత్రాల లీకేజీని నిరోధించి.. పారదర్శకత తీసుకొచ్చేందుకు ప్రత్యేక చట్టం తీసుకొచ్చాం.

ఆరోగ్య సంరక్షణ మౌలిక వసతుల పెంపు కోసం, విదేశీ విద్యాసంస్థలపై ఆధారపడడాన్నితగ్గించడమే లక్ష్యంగా కొత్తగా 75,000 మెడికల్ సీట్లు తీసుకొచ్చాం.

12 ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీల ఏర్పాటు ద్వారా.. దేశవ్యాప్తంగా ప్రత్యక్షంగా దాదాపు 10 లక్షల ఉద్యోగాలు, పరోక్షంగా దాదాపు 30 లక్షల ఉద్యోగాల కల్పన జరగనుంది. విభిన్న రంగాల్లో మరిన్ని ఉపాధి అవకాశాల కల్పనకు రూ.11.11 లక్షల కోట్ల పెట్టుబడితో చర్యలు.

మహిళలు కొనుగోలు చేసే ఆస్తులపై స్టాంప్ డ్యూటీ తక్కువ ఉండేలా రాష్ట్రాలను ప్రోత్సాహిస్తున్నాం. నారీ శక్తికి లబ్ది చేకూర్చే పథకాలకు ఈ ఏడాది బడ్జెట్ లో రూ. 3 లక్షల కోట్లు కేటాయించాం. 2.35 లక్షల SHGల్లో 26 లక్షల మంది మహిళలకు బాసటగా ఉండేలా రూ.5,000 కోట్ల బ్యాంకు రుణాలను విడుదల చేశాం.

మత్తుపదార్థాల వినియోగం నుంచి బయటపడేందుకు 'మానస్ హెల్ప్ లైన్' ఏర్పాటు. దీని ద్వారా బాధితులు మత్తు పధార్థాల ప్రభావం నుంచి బయటపడేందుకు ప్రోత్సహిస్తున్నాం. ఈ వంద రోజుల్లో నిర్దేశించుకున్న టార్గెను పూర్తి చేసాం భవిష్యత్ లో మరింత వేగవంతంగా పనిచేస్తాం.

## వావిలాల సంస్థకు అండగా ఉంటాం

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- సీఎంను కలిసిన వావిలాల కుటుంబం
- వరద బాధితులకు రూ. లక్ష విరాళం
- 500 మందికి సరిపడా దుస్తుల పంపిణీ
- వావిలాల ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించిన ముఖ్యమంత్రి
- మీరు అదేశించండి, సిద్ధంగా ఉన్నామన్న వావిలాల వారసుడు సోడేకర్

**సత్తెనపల్లి, మహానాడు:** స్వాతంత్ర్య సమరయోధుడు, పద్మ భూషణ్ వావిలాల గోపాలకృష్ణయ్య ఆశయ సాధనకు కృషి చేయాలని వావిలాల స్థాపించిన సంస్థకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విజయవాడలో వరదల కారణంగా ఇబ్బంది పడ్డ బాధితులకు అండగా నిలిచేందుకు వావిలాల గోపాలకృష్ణయ్య కుటుంబ సభ్యులు మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి లక్ష రూపాయలు విరాళంగా చెక్‌ను ఇచ్చారు. దాంతోపాటు 500 మంది బాధితులకు సరిపడా దుస్తులను అందించారు.

ఈ సందర్భంగా వావిలాల వారసుడు, వావిలాల సంస్థ ఉప కార్యదర్శి మన్నవ సోడేకర్ ముఖ్యమంత్రితో మాట్లాడుతూ వావిలాల తెలుగు భాష కోసం, గ్రంథాలయాల స్థాపన కోసం, మద్యపానం నిషేధం కోసం చేసిన పోరాటాన్ని గుర్తు చేశారు. గ్రామీణ అభివృద్దే.. దేశ అభివృద్ధి అని భావించిన ఆయన ఆలోచనలను, ఆశయాలను ప్రభుత్వం ముందుకు తీసుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. వావిలాల సంస్థ నుండి చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. సత్తనపల్లి నియోజకవర్గంలో వావిలాల స్మృతి వనం అభివృద్ధి చేయటం అక్కడ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నామని, దీనికి కారణం గతంలో మీరే అక్కడ స్థలం కేటాయించడం మీ హయాంలోనే అభివృద్ధి చేయటం కారణమని చంద్రబాబుకు తెలిపారు. భవిష్యత్తులో కూడా వావిలాల వారి జీవితాన్ని అందరికీ తెలిసేలా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. మీరు ఆదేశించండి..ఏ పని చెప్పినా చేసేందుకు మేము సిద్ధంగా ఉన్నామని సోడేకర్ చెప్పారు.

దీనికి స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు కచ్చితంగా తాను వావిలాల సంస్థకు అండగా ఉంటానని, తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, తనకు అందుబాటులో ఉండాలని



చెప్పారు. రూరల్ డెవలప్మెంట్ అండ్ స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమంలో వావిలాల సంస్థను భాగస్వామ్యం చేస్తామని పేర్కొన్నారు. వావిలాల గోపాలకృష్ణయ్య 118 వ జయంతి సందర్భంగా సీఎం శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో వావిలాల సంస్థ చైర్మన్ వావిలాల లీలా మహేశ్వరి, అధ్యక్షుడు వావిలాల సత్యం, కార్యదర్శి వావిలాల రమా ఉన్నారు.

9
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 18, సెప్టెంబర్ 2024 ||

### టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో

## 110 మంది గుర్తింపు

◆ గుంటూరు ఎస్పీ సతీష్‌కుమార్

**గుంటూరు, మహానాడు:** తెలుగుదేశం పార్టీ(టీడీపీ) ఆఫీసుపై దాడి కేసులో 110 మందిని గుర్తించినట్టు ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. అయితే, చాలా మంది అరెస్ట్ చేయొద్దంటూ కోర్టుకు వెళ్ళారని తెలిపారు. మినహాయింపు పొందినవారిని త్వరలో విచారణకు పిలుస్తామని మీడియాకు తెలిపారు. పోలీస్ విచారణలో నందిగం సురేష్ సహకరించారు... సురేష్ చెప్పిన సమాధానాలు క్రాస్ చెక్ చేసుకుంటాం. కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై.. శాఖాపరమైన చర్యలు తీసుకున్నామని ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు.

## వర్షాలకు దెబ్బతిన్న పర్యాటక ప్రాంతాలకు కొత్త రూపు

\- మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ, మహానాడు:** రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో విజయవాడలో దెబ్బతిన్న భవానీ ఐల్యాండ్, బెరంపార్క్ తదితర పర్యాటక ప్రాంతాల్లో త్వరతగతిన పునరుద్ధరణ చర్యలు చేపడతామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. విజయవాడ లోని బెరం పార్క్, భవానీ ఐల్యాండ్‌కి మంగళవారం బోటులో వెళ్లిన మంత్రి.. అధికారులను అడిగి వరద నష్టంపై ఆరా తీశారు. దెబ్బతిన్న ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరదల తాకిడికి ఎన్టీఆర్ జిల్లా విజయవాడ లో దెబ్బతిన్న పర్యాటక ప్రాంతాల్లో పునరుద్ధరణ చర్యలు చేపట్టి వీలైనంత త్వరగా పూర్వ వైభవం తీసుకొస్తామని తెలిపారు. దెబ్బతిన్న పర్యాటక ప్రాంతాల్లో నష్టం అంచనా వేస్తున్నామని త్వరలోనే నష్టంపై అధికారులతో చర్చించి పూర్తి స్థాయిలో నివేదిక తెప్పించుకొని చర్యలు చేపడుతామన్నారు.



బిజెపి రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు & కేంద్ర బొగ్గు మరియు గనులు శాఖా మంత్రి కిషన్ రెడ్డి జాతీయ జండాను ఎగురవేసారు.



బిజెపి రాష్ట్ర కార్యాలయం లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జీ ఫొటో ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన బిజెపి ఎమ్మెల్యే సుజనా చౌదరి



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు సందర్భంగా భీమవరం లో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ



ఈరోజు విజయవాడ లోని రాష్ట్ర సచివాలయంలో విజయవాడ వరద బాధితులకు సహాయార్థం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని కలిసి 10 లక్షల రూపాయిలు CMRF చెక్కును అందజేసిన పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి) గారు తన సొంత నిధులు ఆరు లక్షలు ఇయ్యడం జరిగింది మరియు నాలుగు లక్షల రూపాయిలు పులివెందుల నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు ప్రజలు అందించడం జరిగింది.




సీఎం చంద్రబాబును కలిసి రూ.2.50 లక్షల చెక్కును అందజేస్తున్న సినీ నటి అనన్య నాగళ్ల.



భీమవరంలో మాజీ సైనికుడుని సన్మానించిన కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ



రాజమహేంద్రవరం లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు తదితరులు



హిందూజా గ్రూపు సంస్థ నుంచి రూ.5 కోట్లు (హిందూజా నేషనల్ పవర్ కార్పొరేషన్ ద్వారా రూ.2.50 కోట్లు, అశోక్ లేల్యాండ్ ద్వారా రూ.2.50 కోట్లు) చెక్కులను సీఎం చంద్రబాబుకు అందజేస్తున్న ఆ సంస్థ ప్రతినిధులు ఆర్వీఆర్ చౌదరి, కె.వేణుగోపాల్



మడకశిర పట్టణం పెద్దమ్మ గుడి కాలోనీ పీఎం ఆవాస్ యోజన పథకం కింద మంజూరైన గృహాలను ప్రారంభించిన మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి




సీఎం చంద్రబాబుకు రూ.10 లక్షల చెక్కు అందజేస్తున్న డాక్టర్ వై.ఎస్.సునీత దంపతులు



సీఎం చంద్రబాబుకు రూ.10 లక్షల చెక్కును అందజేస్తున్న బీటెక్ రవి



సీఎం చంద్రబాబుకు రూ.50లక్షల చెక్కు అందజేస్తున్న బి.శ్రీనివాస్ ఎండీ, గోవింద్..పట్టాభి ఆగ్రోఫుడ్స్



సీఎం చంద్రబాబుకు రూ.4లక్షల చెక్కు అందజేస్తున్న ఢిల్లీ పబ్లిక్ స్కూలు విద్యార్థులు



సీఎం చంద్రబాబుకు రూ.1 కోటి చెక్కు అందజేస్తున్న ఎస్ ఎం ఎస్ ఫార్మా రమేష్



సీఎం చంద్రబాబుకు రూ.51లక్షల చెక్కు అందజేస్తున్న విన్స్ బయోలిమిటెడ్ నుంచి సిద్ధార్థ దగ



సీఎం చంద్రబాబును కలిసి రూ.కోటి చెక్కును అందజేస్తున్న వెల్‌కం ఫిషరీస్ సంస్థకు చెందిన ఆనంద్



సీఎం చంద్రబాబుకు రూ.1 కోటి చెక్కు అందజేస్తున్న శ్రీరామ్ ఫైనాన్స్ సంస్థ సీఈఓ వై.ఎస్. చక్రవర్తి



సీఎం చంద్రబాబుకు రూ.1 కోటి చెక్కును అందజేస్తున్న కేసీపీ లిమిటెడ్ చెన్నై కి చెందిన వెలగపూడి కవితాదత్



సీఎం చంద్రబాబుకు రూ.2 కోట్ల చెక్కును అమరరాజ సంస్థ నుంచి అందజేస్తున్న మాజీ మంత్రి గల్లా అరుణకుమారి



పెద్దాపురం మండలం ఆనూరు గ్రామంలో ఎస్సీ పేటలో మొక్కలు నాటే కార్యక్రమంలో పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, జనసేన నాయకులు తుమ్మల రామస్వామి, విత్తనాల వెంకటరమణ.

జనం గుండె చప్పుడు

# మహానాడు

10

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 18, సెప్టెంబర్ 2024 ||

## జత్వానీ కేసులో భయంతోనే....

# నీలి మీడియా తప్పుడు రాతలు!

- మహిళలను కించపరుస్తూ రాసిన ఆ రాతలను తీవ్రంగా ఖండిస్తున్నాం
- జత్వానీ కేసుకు దేశవ్యాప్తంగా మద్దతు
- నీలి మీడియా మాత్రం దోషులను కాపాడేందుకు తప్పుడు రాతలు
- కుట్రపూరితంగా మహిళలందరినీ ఇబ్బందులకు గురిచేయాలని పన్నాగం
- ఇది వారి దిగజారుడు రాజకీయానికి నిదర్శనం
- జగన్ మోహన్ రెడ్డి స్క్రిప్ట్‌తోనే జత్వానీపై కేసులు
- జత్వానీని, ఆమె తల్లిదండ్రులను దారుణంగా హింసించారు.
- 151 నుంచి 11కు పడిపోయేసరికి జగన్ రెడ్డి మైండ్ బ్లాక్
- వైసీపీ ప్రభుత్వంలో లాగా కూటమి ప్రభుత్వంలో చేస్తామంటే కుదరదు
- ఎవరిపై అయిన చర్యలు తప్పకుండా తీసుకుంటాం
- మాజీ మంత్రి పీతల సుజాత హెచ్చరిక



మంగళగిరి, మహానాడు:

జత్వానీ కేసులో తన పేరు బయటపడుతుందనే భయంతోనే నీలి మీడియాలో జగన్ రెడ్డి తప్పుడు రాతలు రాస్తున్నారని మాజీ మంత్రి పీతల సుజాత ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నీలి మీడియాలో మహిళలపై కించపరుస్తూ తప్పుగా రాయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. జత్వానీ కేసుకు సంబంధించి దేశవాప్యంగా మద్దతు పెరుగుతుంటే.. ఈ నీలి మీడియా పత్రికలో మాత్రం చాలా దారుణంగా దోషులను రక్షించేందుకు జగన్ రెడ్డి తప్పుడు కథనాలు రాయాటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. సాక్షి చైర్ పర్సన్ భారతీ రెడ్డి కూడా మహిళ అయి ఉండి సాటి మహిళ, అన్యాయానికి గురైన మహిళ మీద ఘోరంగా రాయటానికి సిగ్గుగా అనిపించట్లేదా..? ఇంత కుట్రపూరితంగా మహిళలందరినీ ఇబ్బందులకు గురిచేయాలని చూస్తున్నారు.. ఇది మీ దిగజారుడు రాజకీయానికి నిదర్శనంగా నేను భావిస్తున్నా..

పోలీసు వ్యవస్థ చేతుల్లో ఉంది కదా అని నటి జత్వానీ, ఆమె కుటుంబాన్ని ఎంత దారుణంగా హింసించారు.. ఈ రోజున చంద్రబాబు ప్రభుత్వం వచ్చింది కాబట్టి వేధింపులకు గురైన మహిళలందరికీ ధైర్యం వచ్చింది. జత్వాని కూడా అదే ధైర్యంతో ఆమె కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి కేసు పెట్టారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి .. జగన్ మోహన్ రెడ్డి స్క్రిప్ట్‌తోనే జత్వానిపై కేసులు నమోదు చేసి, ముంబయి వెళ్ళి బల వంతంగా ఆమెను వేధించటమే కాకుండా ఆమెను, ఆమె తల్లిదండ్రులను తీసుకువచ్చి ఎంతో చిత్రహింసలకు గురి చేశారో.. పాపం ఆ పెద్ద వయస్సులో ఉన్న తల్లిదండ్రులు ఎంత మానసిక శోభకు గురయ్యారో.. ఆ బాధలన్ని కూడా రికార్డు చేసి చెప్తే నిజంగా జగన్ రెడ్డి ప్రభుత్వంలో ఇంత దారుణం జరిగిందా.. అంటూ ముక్కున వేలేసుకున్న పరిస్థితి.

జగన్ రెడ్డి చెల్లెలు సోషల్ మీడియాను ప్రశ్నించిందని, మొత్తం సోషల్ మీడియాలోనే ఆమెను నీచంగా, కించపరిచే విధంగా అల్లారి పాలు చేశారు. బాబాయ్ ని చంపేసి ఆ కుటుంబంపైనే సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్టు పోస్టులు వేశారు. మానవత్వం అనిపించట్లేదా మీకు..? జత్వానీ కేసులో దోషులను కాపాడాటానికి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడుపుతున్నారని జగన్ రెడ్డి అంటున్నారు. ఇలా మాట్లాడేందుకు జగన్ రెడ్డికి సిగ్గు అని కూడా అనిపింట్లేదు. ఎవరూ హయాంలో మహిళలపై ఆరాచకాలు జరిగాయో మరిచిపోయారా..? 2024 ఎన్నికల్లో 11 సీట్లు వచ్చేసరికి జగన్ రెడ్డి మెదడు పని చేయట్లేదు..

మీ ప్రభుత్వంలో.. మీ ప్రజాప్రతినిధులు మహిళల పట్ల ఎంత దారుణంగా ప్రవర్తించారో... ఒకసారి గుర్తు చేయామంటారా..? అరగంట.. గంట.. ప్యాంటులు విప్పేసి మొండి మొలలతో ఫోటోలు.... ఇలా చెప్పుకుంటూ పోతే బోలేడు.. ఇటువంటివి చేస్తే మీ ప్రభుత్వంలో ఎటువంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలి.. ? టీడీపీలో చిన్న తేడా వచ్చిన చంద్రబాబు వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటారు.. అది కూటమి ప్రభుత్వం విశ్వసనీయత, చిత్తశుద్ధి. మహిళ పక్షపతి చంద్రబాబు.. మహిళలకు ఏదైనా అన్యాయం జరిగితే పార్టీ వారు అయిన సరే వెంటనే చర్యలు తీసుకుంటారు.. మీ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజాప్రతినిధులు, పోలీసులు కూడా ఎంతో దారుణంగా అవమానిస్తే.. అన్యాయంగా కేసులు పెడితే.. వారి మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా చేశారు. అదే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జత్వానీ కేసు పెట్టాగానే విచారణ చేపట్టి.. నిజమేనని తేలిన తరువాతే దోషులపై చర్యలు తీసుకున్నారు.

జత్వానీ మాత్రమే కాదు.. ఎంతో మంది మహిళల మీద నేరాలు.. ఘోరాలు జరిగాయి. అయినా సరే తప్పు కప్పిపుచ్చుకునేందుకు జగన్ రెడ్డి టీం మాట్లాడుతున్న విధానం కానీ, భారతీ రెడ్డి నీలి మీడియాలో మహిళలను అవమానిస్తూ రాస్తున్న పద్ధతిని ఏ మహిళ కూడా క్షమించదు.. ఓ పెద్ద సారూ చెప్తేనే ముంబాయి వెళ్ళినట్టు విశాల్ గున్నీ లిఖితపూర్వకంగా వాంగ్మూలం ఇచ్చారు. దీనికి ఏం సమాధానం చెప్పారు జగన్ రెడ్డి..? తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగానే ఇటువంటి నేరాలు.. ఘోరాలు చేయించేది మీరు. డీజీపీకి ఎటువంటి సమాచారం లేకుండా ఇంత బాగోతం నడిపారంటే.. మీరు ఎంత దారుణంగా కుట్రలు, కుతంత్రాలు, అమానుషమైన ఆలోచనలు ఉన్నాయో ఒకదాన్ని తరువాత ఒకటి బయటకు వస్తున్నాయి.

తప్పు చేసినవారు ఎవరైన సరే కూటమి ప్రభుత్వంగానీ, చంద్రబాబు గానీ వదిలి పెట్టే ప్రసక్తే లేదు. చట్టాలను కఠినతరం చేస్తాం.. వైసీపీ ప్రభుత్వ హయాంలోలాగా మహిళలపై ఏది పడితే అని, అలా పడితే అలా మాట్లాడేస్తామంటే కూటమి ప్రభుత్వంలో కుదరదు.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ల వద్దకు వచ్చిన ప్రతి సమస్యను కూడా పరిగణలోకి తీసుకుని చర్యలు తీసుకుంటాం.. కూటమి ప్రభుత్వంతో న్యాయం జరుగుతుందనే నమ్మకంతోనే ప్రతి ఒక్కరు వచ్చి ఫిర్యాదు చేస్తున్నారు. మా ప్రభుత్వంలో ఏ మహిళ కంటి నుంచి కన్నీరు రాకుండా, అన్యాయం జరగకుండా, మహిళలకు హాని తలపెట్టేవిధంగా చూసిన వారిపై కఠినచర్యలు తీసుకుంటాం. మహిళలకు న్యాయం చేస్తాం.. అని మాజీ మంత్రి పీతల సుజాత అన్నారు.

# నిజాయితీ, నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం వావిలాల

- డొక్కా మాణిక్య వరప్రసాద్

గుంటూరు, మహానాడు:

వావిలాల గోపాలకృష్ణయ్య 80 సంవత్సరాల ప్రజా జీవితంలో నిజాయితీ, నిబద్ధత, నిస్వార్థ సేవ వారిని ఆంధ్రుల అభిమాన ఆదర్శనేతగా నిలబెట్టిందని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ కొనియాడారు. వావిలాల గోపాలకృష్ణయ్య 118వ జయంతి జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జన చైతన్య వేదిక హాలులో ఘనంగా జరిగింది. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి సభకు అధ్యక్షత వహించారు. డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ వావిలాల గోపాలకృష్ణయ్య గాంధీ అడుగుజాడల్లో పయనిస్తూ ఆంధ్రా గాంధీగా ప్రజల మన్ననలు పొందిన మహనీయులన్నారు. నేటి నేతలు వావిలాల జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని పయనించాలన్నారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ వావిలాల గోపాల కృష్ణయ్యతో కలిసి సంపూర్ణ అక్షరాస్యత ఉద్యమం, మద్య వ్యతిరేక ఉద్యమాలలో పాలుపంచుకునే అదృష్టం దక్కిందన్నారు.

ప్రముఖ విద్యావేత్త కన్నా మాస్టర్ ప్రసంగిస్తూ వావిలాల త్యాగాలు, సేవలు మరియు నిరాడంబరలతో తన జీవితాన్ని సార్థకం చేసుకున్నారని, తెలుగు ప్రజల హృదయాలను చూరగొన్నారన్నారు. విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ వెలుగోరి సుబ్బారాయుడు ప్రసంగిస్తూ పేదలకు దగ్గరగా ఉండాలని, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని వావిలాల నిరంతరం కోరుకునే వారన్నారు. ప్రముఖ న్యాయవాది గోడవల్లి నాగేశ్వరరావు ప్రసంగిస్తూ వావిలాలతో తనకు గల ఆరు దశాబ్దాల పరిచయంలో నిరంతరం అధ్యయనం చేసి వాటి సారాంశాలను ప్రజలకు తమ ఉపన్యాసాల ద్వారా తెలియజేయాలని తపనపడే వారన్నారు.

ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్, నేస్తం సహ వ్యవస్థాపకులు టి.ధనుంజయ రెడ్డి, బ్రాహ్మణ చైతన్య వేదిక అధ్యక్షులు సిరిపురపు శ్రీధర్, అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, ప్రముఖ వ్యాఖ్యాత సుజాత, అవధానుల హరి, అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, రీజినల్ జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ భువనగిరి శ్రీ కృష్ణవేణి తదితరులు ప్రసంగించారు. తొలుత వావిలాల కుటుంబ సభ్యులతో కలిసి వావిలాల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.




# గొప్ప శిల్పి విశ్వకర్మ

- టీడీపీ ఆఫీసులో ఘనంగా జయంతి

మంగళగిరి, మహానాడు: హిందూ సంప్రదాయం ప్రకారం విశ్వకర్మ ఈ ప్రపంచానికి అసలైన సృష్టికర్త. నాడు కృష్ణభగవానుడు పరిపాలించిన ద్వారకానగరంతో పాటు, పాండవులకు ఇంద్రప్రస్థ రాజభవనం, దేవతలకు అనేక రత్నశోభిత నగరాలను ఆయనే నిర్మించాడు. చతుర్ముఖుడైన విశ్వకర్మ ఒక చేతిలో నీటిబిందె, ఒక చేతిలో పుస్తకం, ఒక చేత ఉచ్చు, మిగిలిన చేతులలో వివిధ ఆయుధాలను, పనిముట్లను కలిగివుంటాడని, మంగళవారం ఆ ఘన శిల్పి విశ్వకర్మ జయంతి.. దైవిక వాస్తు శిల్పి అయిన విశ్వకర్మ పుట్టిన రోజును హిందువులు పండుగలా జరుపుకుంటారని పలువురు వక్తలు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలను అంగరంగవైభవంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి వేడుకలు నిర్వహించారు. విశ్వకర్మ దివ్య వడ్రంగి అని కొనియాడబడ్డారు. మెకానిక్స్, ఆర్కిటెక్చర్ లలో శాస్త్రమైన స్థపత్య వేదంతో ఘనత పొందాడని కూడా రుగ్వేదంలో పేర్కొన్నారు. భారత భూమి వేద, జ్ఞానభూమి అని .. నేడు ఇంజనీర్లు, ఆర్క్ టెక్చర్లు నాటి పురాణ పురుషులను ఆదర్శంగా తీసుకొని వేదాలను,



గ్రంథాలను తర్కించి భారత సంస్కృతిని కాపాడేలా నిర్మాణాలను చేపట్టి.. భారతదేశ హితానికి పాటుపడాలని కార్యక్రమంలో పాల్గొన్న నేతలు పేర్కొన్నారు.

కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీలు అశోక్ బాబు, పి.అనురాధ, మాజీ ఎమ్మెల్సీ ఎఎస్ రామకృష్ణ, నేతలు మన్నవ సుబ్బారావు, ఏవీ రమణ, ధారపనేని నరేంద్రబాబు, హాజీ హసన్ బాషా, హనుమంతరావు, శంకర్ నాయుడు, పీరయ్య, బొద్దులూరి వెంకటేశ్వరరావు, లక్కోజు సత్యనారాయణ, కళిశెట్టి హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# గోవా మద్యం పట్టివేత

మాచర్ల, మహానాడు:

మాచర్ల మండలం, నాగార్జునసాగర్ అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద అక్రమంగా తరలిస్తున్న రూ.4,54,000 లక్షల విలువచేసే గోవా మద్యంను పోలీసులు పట్టుకున్నారు. గోవా నుంచి గుంటూరుకు అక్రమంగా 1236 మద్యం ఫుల్ బాటిళ్లు, 72 బీర్ టిన్నులను అశోక్ లైలాండ్ వాహనంలో తరలిస్తుండగా దాడి చేసి పట్టుకున్నారు. మాచర్ల





రూరల్ సీఐ నఫీజ్ బాషా మాట్లాడుతూ.. నాగార్జునసాగర్ అంతర్రాష్ట్ర చెక్పోస్ట్ వద్ద మంగళవారం ఉదయం 5 గంటలకు వాహనాలు అనుమానాస్పదంగా ఉన్న వెహికల్ ని ఆపి తనిఖీ చేయగా భారీగా గోవా రాష్ట్రానికి చెందిన అక్రమ మద్యం పట్టుబడిందని చెప్పారు.

డ్రైవర్‌ని అదుపులోకి తీసుకొని విచారించగా మద్యాన్ని గోవా రాష్ట్రం నుండి గుంటూరుకి తరలిస్తున్నట్టుగా తెలిపారని పేర్కొన్నారు. ఇద్దరు నిందితుల వద్ద నుండి 1236 ఫుల్ బాటిల్స్ మద్యం, 72 బీరు కేసులు స్వాధీనం చేసుకొని వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసి కోర్టుకి హాజరు పరుస్తామని తెలిపారు. ఎవరైనా అక్రమంగా చట్టానికి వ్యతిరేకంగా బియ్యం, లిక్కర్, మైనింగ్ కి సంబంధించి అక్రమ రవాణా చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# దర్శి సంక్షేమం, అభివృద్ధి బాధ్యత నాది

- డాక్టర్ లక్ష్మికి మంత్రి నారా లోకేష్ హామీ

అమరావతి, మహానాడు:

దర్శి సంక్షేమం, అభివృద్ధి బాధ్యత నాదని, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేందుకు మీరు వారధులుగా పని చేయాలని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కోరారు. మంత్రిని మంగళవారం లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ మంగళగిరి పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వంద రోజుల ప్రభుత్వ పాలనపై యువనేత లోకేష్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా లక్ష్మి కొనియాడారు. అదేవిధంగా పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావుని కూడా మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ మనది అభివృద్ధి బాట, వైసీపీ విధ్వంసాల బాట అందుకే మీరు కూడా ప్రజాసేవలో ప్రతినిత్యం ఉంటూ ప్రభుత్వ పథకాలను అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించాలని కోరారు.

దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వపరంగా అన్ని విధాల అండగా ఉంటామని మంత్రి హామీ ఇచ్చారు. అధికారులతో సమన్వయం చేసుకొని కూటమి ప్రజా పాలన దర్శిలో ప్రతి ఇంటికి చేరేందుకు మీరు ప్రతినిధిగా పనిచేయాలన్నారు. మీరు చేస్తున్న





కృషిని నేను చూస్తున్నానని, ఒక మహిళా డాక్టర్ గా మీ సమయాన్ని ప్రజల కోసం కేటాయిస్తూ పనిచేస్తున్న విధానంపై ప్రజల్లో మంచి స్పందన కనిపిస్తోందని ప్రశంసించారు. తక్కువ సమయంలో ప్రజా హృదయాలను గెలుచుకున్నారని, సాంకేతికంగా మీరు ఓడినా చోటే ప్రభుత్వం ప్రతినిధిగా దర్శి లో పనిచేయాలని కోరారు. పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రజల్లో ప్రభుత్వాన్ని ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు.

తుపాను విరాళాలు సేకరించడంలో మీరు చూపిన చొరవ అభినందనీయమని, అదేవిధంగా పెన్షన్లు పంపిణీ, నిరుద్యోగులకు ఉపాధి కల్పించే జాబ్ మేళా, మెగా మెడికల్ క్యాంపు ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు ఇలా.... అనేక అనేక కార్యక్రమాలు మీరు చేస్తున్న కృషి నాకు తెలుసునని మంత్రి లోకేష్ అభినందించారు. పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ ఇన్‌చార్జిగా దర్శి నియోజకవర్గం లో పార్టీని బలోపేతం చేస్తూ పార్టీలో అందరిని కలుపుకొని ప్రభుత్వ పథకాలను, ప్రభుత్వ అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన ప్రతినిధి మీరే అని ఆయన అన్నారు. దర్శిలో తెలుగుదేశం పార్టీని పటిష్ఠపరిచేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. కాగా, లక్ష్మి మాట్లాడుతూ ఇలా లోకేష్ తో, పల్లా శ్రీనివాస్ తో భేటీ ఎంతో స్ఫూర్తిని కలిగించిందన్నారు. దర్శి నియోజకవర్గ అభివృద్ధిపై చర్చ జరిగిందని, లోకేష్ సహకరిస్తానని హామీ ఇచ్చారని లక్ష్మి, లలిత్ సాగర్‌లు తెలిపారు. ఈ సందర్భంగా లోకేష్‌కు, శ్రీనివాస్ వారు కృతజ్ఞతలు తెలిపారు.

# 'పరిశుభ్రత' ఒక అలవాటు కావాలి

- కలెక్టర్ నాగలక్ష్మి

గుంటూరు, మహానాడు: ప్రజలు తమ నివాసాలతోపాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచడం ఒక అలవాటుగా పాటించాలని అప్పుడే స్వచ్ఛ గుంటూరు, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధ్యమవుతుందని కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. స్వచ్ఛతా హి సేవాలో భాగంగా మంగళవారం గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం, నగరాలులోని నవీన స్కూల్ వద్ద, లక్ష్మీపురంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఎంఎల్‌ఏలు మహ్మద్ నసీర్, బి.రామాంజనేయులు, జి.మాధవి, డిప్యూటీ మేయర్ షేక్.సజిలా, కార్పొరేటర్లు, అధికారులు, విద్యార్థులతో స్వచ్ఛత హి సేవా ప్రతిజ్ఞ చేపట్టారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటితో పాటు తమ చుట్టు పక్కల పరిసరాల పరిశుభ్రతను కూడా తమ జీవన విధానంలో అలవాటుగా చేసుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల మేరకు అక్టోబర్ 2 వరకు జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. పారిశుద్ధ్య నిర్వహణకు ప్రజారోగ్య కార్మికులు ఉన్నప్పటికీ ప్రజల భాగస్వామ్యం ఉంటేనే మెరుగైన పారిశుద్ధ్యం సాధ్యమవుతుందన్నారు. ప్రజలు కూడా తమ నివాసాలు, వ్యాపార సంస్థల వ్యర్థాలను రోడ్లమీద, కాల్వల్లో వేయకుండా ప్రజారోగ్య కార్మికులకే అందించాలన్నారు. ఆస్పత్రులు కూడా బయో వ్యర్థాలను వేరుగా ఆయా ప్రతినిధులకే అందించాలన్నారు. స్వచ్ఛ నగరాలు, గ్రామాల లక్ష్యంతో జరుగుతున్న స్వచ్ఛత హి సేవాలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కమిషనర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్ఫూర్తితో ప్రతి ఏడాది ఆయన జయంతి సందర్భంగా స్వచ్ఛతపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.

జీఎంసి పరిధిలో 15 రోజుల పాటు స్వచ్ఛత హి సేవా లో భాగంగా ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువత, పెన్షనర్స్ ల భాగ స్వామ్యంతో మెరుగైన స్వచ్ఛ గుంటూరు సాధనకు కృషి చేస్తున్నామన్నారు. ఎంఎల్‌ఏ రామాంజనేయులు మాట్లాడుతూ స్వచ్ఛత అంటే



మన కుటుంబాన్ని, తోటివారిని అనారోగ్య సమస్యల నుండి కాపాడుకోవడమేనన్నారు. ఇప్పటికే సాదారణ జీవితంలో 30 శాతం ఆదాయం వైద్య ఖర్చుల కోసమే పెడుతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛత హి సేవా ప్రతిజ్ఞ చేసిన విధంగా స్వచ్ఛ పరిసరాలు, స్వచ్ఛ నగరం కోసం కృషి చేయాలన్నారు.

ఎంఎల్‌ఏ మహ్మద్ నసీర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛ గుంటూరు నినాదంతో 15 రోజులపాటు స్వచ్ఛతపై అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు సంయుక్తంగా కృషి చేయాలన్నారు. ప్రజారోగ్య కార్మికులు సుందర నగరం కోసం కష్ట పడుతున్నారని, వారికి మరింత భారం కాకుండా ప్రజలు కూడా తగిన సహకారం అందిస్తూ వ్యర్థాల నిర్వహణ చేపట్టాలన్నారు. ఎంఎల్‌ఏ మాధవి మాట్లాడుతూ గుంటూరు నగరంలో గత మూడు నెలల నుండి పారిశుద్ధ్య పనులను ప్రత్యక్షంగా గమనిస్తున్నామని, ప్రభుత్వ యంత్రాంగానికి ప్రజలు కూడా సామాజిక బాధ్యత సహకరించాలన్నారు. స్వచ్ఛను మన ఇళ్లల్లో ఎలా అమలు చేస్తామో, చుట్టూ ఉన్న పరిసరాలను కూడా చేయాలన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్.ఈ. శ్యాం సుందర్, సిటి ప్లానర్ రాంబాబు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, ఎంహెచ్‌ఓలు మధుసూదన్, రామారావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హీ సేవాలో భాగస్వామ్యులు కావాలి

- ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు

విజయవాడ, మహానాడు: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో ప్రజలంతా భాగస్వామ్యులు కావాలని సెంట్రల్ నియోజకవర్గ శాసన సభ్యుడు బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. అజిత్ సింగ్ నగర్ బసవ పున్నయ్య మునిసిపల్ స్టేడియంలో మంగళవారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి, మాట్లాడారు. అక్టోబర్ 2 నగరంలో స్వచ్ఛతా హీ సేవా-2024 కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

స్వచ్ఛతే సేవ అంటే మన పరిసరాలను శుభ్రంగా ఉంచడానికి చేసే సేవ. ఇది మనందరి బాధ్యత. పరిసరాలు శుభ్రంగా ఉంటే మన ఆరోగ్యం మెరుగుపడుతుంది.. వ్యాధులు రాకుండా ఉంటాయి. అంతే కాకుండా, ఒక అందమైన పరిసరాల్లో నివసించడం మానసికంగా కూడా ఆనందాన్ని ఇస్తుందన్నారు. పర్యావరణం పరిసరాలను శుభ్రంగా ఉంచడం వల్ల కాలుష్యం లేకుండా ఉంటుందని, ఇది సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. చెత్తను నిర్ణీత స్థానాల్లో వేయాలి అని, ప్లాస్టిక్‌ను తగ్గించడం ప్లాస్టిక్ బ్యాగ్‌లకు బదులు కాగితపు సంచులను ఉపయోగించాలని, మొక్కలు నాటి, పచ్చదనం పెంచడానికి కృషి




చేయాలని, నీటిని వృథా చేయకుండా ఉండటం, నీటిని మితంగా వాడాలని కోరారు. వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థులు, స్వచ్ఛ కార్పొరేషన్ ఎండి గంధం చంద్రుడు, నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, తదితరులు హాజరయ్యారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
11
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 18, సెప్టెంబర్ 2024 ‖



వరద బాధితుల సహాయార్థం, సంగం డెయిరీ పాలకవర్గం నిర్ణయం మేరకు డెయిరీ నిధుల నుండి రూ. 50 లక్షల విరాళాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేశారు. ఈ విరాళాన్ని ముఖ్యమంత్రికి, పాలకవర్గ సభ్యులతో కలిసి చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అందించారు.

## మరో 75 అన్న క్యాంటీన్లు ప్రారంభం

అమరావతి, మహానాడు: రాష్ట్ర వ్యాప్తంగా రేపు మరో 75 అన్నా క్యాంటీన్లు ప్రారంభం కానున్నాయి. సీఎం చంద్రబాబు చేతుల మీదుగా రెండో విడత క్యాంటీన్ ల ప్రారంభ కార్యక్రమం జరగనుంది.

మొదటి విడతలో 100 అన్న క్యాంటీన్లు ప్రభుత్వం ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా 203 అన్న క్యాంటీన్లు ప్రారంభించాలని సర్కారు నిర్ణయం తీసుకుంది.



## డయల్ యువర్ ఎమ్మెల్యేకి వచ్చే ఫిర్యాదులపై తక్షణ స్పందన

◆ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు, మహానాడు: ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులపై క్షణాల్లో స్పందించి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పరిష్కరిస్తున్నారు. అచ్చంపేట మండలం, జడపల్లి తండా ప్రజలు మంచినీరు లేక ఇబ్బందులు పడడం పై స్పందించి వెంటనే గ్రామానికి మంచి నీటి సదుపాయం కల్పించారు. అమరావతి మండలం అత్తలూరు ఎస్సీ కాలనీ పెద్దపల్లిలోని అంగన్వాడీ స్కూల్ లోకి నీరు రావడం పై



తక్షణమే స్పందించి సమస్య పరిష్కారం చూపారు. విప్పర్ల చెక్ డ్యాం కు తుఫాన్ కారణంగా పడిన గండిని స్థానిక నాయకులు అధికారుల సాయంతో యుద్ధ ప్రాధికన పూడ్చివేయించారు.

వరదల కారణంగా దొడ్లేరు చెరువు పొంగుతుందనే ఫిర్యాదు పై తక్షణమే స్పందించి పరిష్కారం చూపారు. మాదిపాడు రామాలయం వీధిలో మంచినీటి బోరు బిగించేలా చర్యలు తీసుకుని శాశ్వత పరిష్కారం.. అనంతవరంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను స్థానిక నాయకుల సహకారంతో మార్పించి శాశ్వత పరిష్కారం చూపారు. పెదకూరపాడు మండలంలో యుద్ధ ప్రాతిపదికన వరద డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచడంతో పాటు పిచ్చి మొక్కలను,పేరుకుపోయిన మురుగును తొలగించడం, బ్లీచింగ్, చల్లించడంతో పాటు ఫాగింగ్ చేపించి పారిశుద్ధ్యాన్ని మెరుగు పరిచేలా చర్యలు, ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి క్రోసూరు మండలం లోని అన్నీ గ్రామాల్లో, వీధి లైట్ల ఏర్పాటు,పారిశుధ్య పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించారు. సమస్యల తక్షణ పరిష్కారం కోసం డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమానికి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ శ్రీకారం చుట్టడం పై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఉన్మాదులను ఉపేక్షించేది లేదు

◆ గళ్ళా మాధవి

గుంటూరు, మహానాడు: పశ్చిమ నియోజకవర్గం 33వ డివిజన్ పరిధిలోని బ్రాడిపేట 6/20లో తెలుగుదేశం పార్టీ(టీడీపీ) వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని, వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే గళ్ళ మాధవి హెచ్చరించారు. మంగళవారం ఘటన జరిగిన ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎన్టీఆర్ విగ్రహాన్ని కొంతమంది ఆకతాయిలు మదమెక్కి ధ్వంసం చేశారు. సోమవారం ఓ పార్టీకి చెందిన వ్యక్తులు వినాయక విగ్రహం ఊరేగింపు చేశారు. ఇది వారు చేశారా లేక ఆకతాయి చేశారా అనేది దర్యాప్తులో తెలియాల్సి ఉంది. దీనికి బాధ్యులైన ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు.



ఎన్టీఆర్ అంటేనే తెలుగుజాతి ఆత్మగౌరానికి ప్రతీక అని, అటువంటి ఎన్టీఆర్ విగ్రహం పైన దాడి జరిగింది అంటే ప్రతి తెలుగు వాడి మనోభావాలు కూడా దెబ్బతింటున్నాయి. స్థానికంగా ఉన్న ప్రజలు, సీసీ కెమెరాలు ద్వారా ఘటనకు కారణమైన వారి కోసం స్థానిక సీఐ నేతృత్వంలో దర్యాప్తు జరుగుతుంది. సాయంత్రం లోపు నిందితులను గుర్తిస్తామని సీఐ హామీ ఇచ్చారన్నారు.

ఎన్డీయే కూటమి ఘన విజయాన్ని తట్టుకోలేక, ప్రజలకు ముఖం చూపించలేక ఇలా ఘటనలకు పాల్పడడం పిరికిపంద చర్య అని, తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం పైన దాడి చేసిన వారిని చట్టపరంగా శిక్షిస్తున్న కూడా ఈ సైకోలు చెలరేగిపోతున్నారంటే వారికి ఎంత అహంకారం, బరితెగింపు ఉన్నదో ప్రజలు ఆలోచించాలి. ఎమ్మెల్యే వెంట స్థానిక డివిజన్ అధ్యక్షుడు పోపురీ నరేంద్ర, వజ్జా సూర్యం, ఉప్పుటూరి పేరయ్య, రామకృష్ణ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కసుకుర్తి హనుమంత రావు, తాళ్ళ వెంకటేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విజయాలు ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి




◆ సీఎం చంద్రబాబు నాయుడు

ఉండవల్లి, మహానాడు: పొత్తులో భాగంగా సార్వత్రిక ఎన్నికల్లో సీట్లు కోల్పోయిన నేతలు, నియోజకవర్గ ఇంఛార్జులతో సీఎం చంద్రబాబు నాయుడు ఉండవల్లిలోని తన నివాసంలో సమావేశమయ్యారు. కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనలో సాధించిన విజయాలు, చేపట్టిన కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నేతలకు సీఎం చంద్రబాబు సూచించారు. అదేవిధంగా వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు.

పార్టీ నాయకులు మిత్రపక్ష పార్టీల నేతలతో సమన్వయంతో పనిచేయాలని, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని సూచించారు. పార్టీ కోసం సీట్లు త్యాగం చేసిన నేతలను గౌరవ ప్రదమైన స్థానాల్లో ఉంచుతామని హామీ ఇచ్చారు. త్వరలో జిల్లాల్లో ఇంఛార్జ్ మంత్రులను కూడా నియమిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు.

# పెమ్మసాని చొరవతో స్పెషల్ ఆఫీసర్ పర్యటన

◆ ఛానల్ పరివాహక ప్రాంతాల్లో పర్యటన

◆ ఆధునీకరణ, విస్తరణ పనులకు చర్యలు

గుంటూరు, మహానాడు: భారీ వర్షాలకు గుంటూరు జిల్లాలో దెబ్బతిన్న పంట పొలాలు, గండిపడ్డ డ్రైన్లు, వాగులు, గుంటూరు ఛానల్ పరివాహక ప్రాంతాలపై కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రత్యేక దృష్టి సారించారు. మరోసారి ఇలాంటి వరద నష్టం జరగకుండా అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు. రూ. 808 కోట్ల ప్రతిపాదనలతో కూడిన అంచనాలతో గుంటూరు ఛానల్ అభివృద్ధికి చేపట్టాల్సిన పనులపై తొలి అడుగు వేశారు.

జిల్లాలోని గుంటూరు ఛానల్, బుడంపాడు, పీకల వాగు, గుంటూరు నల్లా డ్రైన్, అనంతవరప్పాడు, 0 - 75 కి.మీ.ల పరిధిలోని కృష్ణా వెస్ట్రన్ డెల్టా బేసిన్ లో గల కెనాల్స్ ఆధునీకరణ, విస్తరణ పనులకుగాను పెమ్మసాని శ్రీకారం చుట్టారు. అందులో భాగంగానే ఢిల్లీ నుంచి ప్రత్యేక అధికారిగా కె ఆర్ ఎస్ కృష్ణమ నాయుడు (ఐ ఆర్ ఎస్)ను ప్రత్యేక పరిశీలన నిమిత్తం గుంటూరుకు పంపారు. కాగా ఆయా ప్రాంతాలలో మంగళవారం ఆయన పర్యటించారు. కెనాల్ బండ్స్‌తో పాటు ఆధునీకరణ, విస్తరణ పనులలో భాగంగా అనుసంధానంగా పారుతున్న పలు కాలువలు, డ్రైన్ల పారుదల పరిస్థితులను కూడా సంబంధిత అధికారులను అడిగి ఆయన తెలుసుకున్నారు.

### గుంటూరు నల్లాలో కలుస్తున్న పీకల వాగు డ్రైన్

గుంటూరు నుంచి విడుదలవుతున్న మురుగునీరు పీకల వాగు మీదుగా గుంటూరు నఇలా డ్రైన్ లో కలుస్తున్న పలు ప్రాంతాలను స్పెషల్ ఆఫీసర్ కృష్ణమ నాయుడు పరిశీలించారు. వరదల కారణంగా ఓవర్ ఫ్లో ద్వారా డ్రైన్లు గుంటూరు ఛానల్లో కలిశాయని అధికారులు ఈ సందర్భంగా ఆయనకు వివరించారు. అలాగే అనంతవరప్పాడు, గారపాడు, బుడంపాడు తదితర ప్రాంతాల్లో పర్యటించిన క్రమంలో నష్టపోయిన రైతులతో ఆయన మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కెనాల్స్ కు గండ్లు, డ్రైన్లకు గండి పడి వరద నీరు పంట పొలాల్లో చేరాయని, తద్వారా పంట నాశనం అవడమే గాక తాము పూర్తిగా నష్టపోయామని రైతులు ఈ సందర్భంగా ఆయనకు తెలియజేశారు.

### ఆధునీకరణ, విస్తరణ



గుంటూరు ఛానల్‌ను ఆధునికరించి విస్తరణ చేపడితే మరో సారి ఈ స్థాయి వరదలు వచ్చినా వరద ముంపు ప్రమాదం జరక్కుండా చేయాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. గుంటూరు ఛానల్ ఆధునీకరణ, విస్తరణ పనులను ఎక్కడ నుంచి ఎక్కడ వరకు, ఏపి ప్రాంతాల్లో ఎలా ప్రారంభించాలి అన్న అంశాలపై అధికారులతో మాట్లాడారు. సాధ్యాసాధ్యాలను గురించి తెలుసుకున్నారు. అలాగే నల్లమడ డ్రైన్ ఆధునీకరణ, విస్తరణ పనుల పైనా సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడటంతో





పాటు ఆధునీకరణలో భాగంగా భూసేకరణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

వరల్డ్ బ్యాంక్, నాబార్డ్ తదితర సంస్థల ద్వారా నిధుల సేకరణకు గల అవకాశ మార్గాలను అన్వేషించి త్వరలోనే గుంటూరు ఛానల్, నల్లమడ డ్రైన్, గుంటూరు నల్లా డ్రైన్ ఆధునీకరణ, విస్తరణ పనులను చేపట్టే ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా కృష్ణమ నాయుడు తెలిపారు.

# దారి తప్పుతున్న తమ్ముళ్లు

- జనంపై దండెత్తుతున్న కూటమి ఎమ్మెల్యేలు
- ఇసుక, మైనింగ్, పేకాట క్లబ్‌లలో వాటాలు
- పార్టీ మారిన వైసీపీ ఎమ్మెల్యేల ఇలాకాల్లో ఇంకా 'పాత వాసన'లే
- పార్టీ మారిన ఎమ్మెల్యేలకు తమ అర్హత చెప్పుకునే దుస్థితి
- టీడీపీ కార్యకర్తలను పట్టించుకోని పాత వైసీపీ ఎమ్మెల్యేలు
- టీడీపీలో చేరిన వైసీపీ ఎమ్మెల్యేలదే హవా
- సోమిరెడ్డిని వేధించిన పోలీసులకు పెద్దపీట
- కాకాణిని మెప్పించిన అధికారులకు పోస్టింగులు
- బాబును అర్ధరాత్రి నడిపించిన పోలీసులకు కీలక పోస్టింగులు
- అనపర్తి, అమలాపురంలో ఆ మంత్రిదే హవా
- గోదావరిలో పనులు 'సాన'బెడుతున్న ఆ నేత
- మైనింగ్, శాండ్, ల్యాటరైట్‌లో 'సాన'బెడుతున్న వైనంపై ఆగ్రహం
- జనసేన ఎమ్మెల్యేలున్న చోట అనాధగా మారిన టీడీపీ శ్రేణులు
- ఎన్నికల్లో కోట్లు ఖర్చయినందున రికవరీ చేసుకుంటున్నారట
- కూటమిని బద్నామ్ చేస్తున్న ఎమ్మెల్యేలు

(మార్తి సుబ్రహ్మణ్యం)

బాబు రెక్కల కష్టం.. పవన్-లోకేష్ అవిశ్రాంత ప్రచారం.. అగ్రనేతల ఫేస్‌వేల్యూ.. కలగలిసి ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి వందరోజులయింది. మరి పార్టీ శ్రేణులు సంతోషంగా ఉన్నారా? ఆత్మగౌరవంతో ఉన్నారా? 'ఇది మన ప్రభుత్వం' అని సగర్వంగా ఫీలవుతున్నారంటే అంటే.. లేదు అన్నదే క్షేత్ర స్థాయిలో వస్తున్న సమాచారం. దానికి కారణం కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేల తీరు!

ఏళ్ల తరబడి పార్టీకి పనిచేస్తున్న నేతలు.. ఎన్నికల ముందు పార్టీలో చేరి, ఎమ్మెల్యేలైన వారికి తమ అర్హతలు, శీలపరీక్ష నిరూపించుకోవలసిన దుస్థితి. ఇసుక, క్వారీ, బార్లలో వాటాలు దండుకుంటున్న కొందరు కూటమి ఎమ్మెల్యేలతో పరువు పోతున్న పరిస్థితి. పాలనలో కొడుకులు, కూతుళ్లు, బావలు, బామ్మర్దులదే పెత్తనం. ఇదీ నియోజకవర్గాల్లో కూటమి పాలనలో వందరోజుల క్షేత్రస్థాయి రిపోర్టు.

ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి వందరోజులవుతున్నా, టీడీపీ క్యాడర్ ఏ మాత్రం సంతృప్తి చెందని వైచిత్రి. ప్రధానంగా ఇతర పార్టీల నుంచి చేరి, ఎమ్మెల్యేలయిన వారికి.. పార్టీ నేతల త్యాగాలు తెలియని పరిస్థితి. దానికి కారణం కూటమిలో సమన్వయలోపమేనన్నది నేతల వ్యాఖ్య. గోదావరి జిల్లాల్లో అసలు పార్టీతో ఏమాత్రం సంబంధం లేని ఓ లాబీయిస్టు, ఇప్పుడు అన్నింటా పెత్తనం చేస్తున్నారట.

జిల్లాలో ఇసుక, ల్యాటరైట్ సహా ఏ పనులుకావాలన్నా ఆయన దగ్గరకే వెళ్లాలట. ఎప్పటినుంచో పార్టీలో పనిచే స్తున్న ఎమ్మెల్యేలు, మాజీ మంత్రుల స్థాయి నేతలు 'సాన'బెడుతున్న ఆయన పెత్తనంపై ఫైరవుతున్నారు. గోదావరి జిల్లాల్లో సీనరేజీ సెస్ కాంట్రాక్టు వేరేవారికి వచ్చినప్పటికీ, అనధికారికంగా ఆయనే వసూలు చేస్తున్నారట.

ఇక పార్టీ అధినేత చ ంద్రబాబు విపక్ష నేత హోదాలో అనపర్తికి వెళ్లినప్పుడు.. ఆయనను అడ్డగించి, అర్ధరాత్రి నడిచివెళ్లేలా చేసిన ఒక సీఐ, ఇంకో ఎస్ఐలకు కీలక పోస్టింగులివ్వడంపై, స్వయంగా ఎమ్మెల్యేలే మండిపడుతున్నారు. మంత్రి సుభాష్ దన్నుతోనే వారికి ఆ పోస్టింగులు వచ్చాయన్నది వారి ఆగ్రహానికి కారణం. ఎన్నికలకు నెలరోజుల ముందు పార్టీలో వచ్చిన మంత్రి సుభాష్ , వైసీపేయులకే అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆయన దగ్గర అంతా వైసీపీ వాసనలేవస్తున్నాయన్న చర్చ బహిరంగంగానే జరుగుతోంది.

ఇక నెల్లూరు జిల్లాలో.. టీడీపీకి మూలస్తంభమైన మాజీ మంత్రి సోమిరెడ్డిని ఐదేళ్లు వే ధించి, అప్పటిమంత్రి కాకాణిని మెప్పించిన సీఐ, ఎస్, రెవిన్యూ అధికారులకు కీలక పోస్టింగులు దక్కడంపై, పార్టీ వర్గాల ఆత్మస్థైర్యం దెబ్బతింది. కాకాణితో సత్సంబంధాలున్న అప్పటి వైసీపీ- ఇప్పటి టీడీపీ కీలకనేత, సిఫార్సుతోనే వారికి పోస్టింగులు వచ్చాయన్న చర్చ, నెల్లూరు జిల్లా పార్టీ వర్గాల్లో బహిరంగంగానే జరుగుతోంది. ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన నాటి నుంచి ఎంతమంది పార్టీలో చేరి, తర్వాత పార్టీలు మారినా.. ఇప్పటివరకూ పార్టీ జెండా మోస్తున్న సోమిరెడ్డి లాంటి సీనియర్లకే ఈ పరిస్థితి ఉందంటే.. ఇక మిగిలిన వారి విషాదం గురించి చెప్పనక్కర్లేదంటున్నారు.

ఉభయ గోదావరి, ఇతర జిల్లాల్లో జనసేన గెలిచిన చోట, తాము అనాధలుగా మారమని టీడీపీ శ్రేణులు మొత్తుకుంటున్న పరిస్థితి. అసలు తమకు ఎక్కడా ప్రాధాన్యం ఇవ్వడం లేదన్నది వారి ఫిర్యాదు. రాయలసీమలో కూడా దాదాపు ఇదే పరిస్థితి. ఎన్నికల ముందు టీడీపీలో చేరి ఎమ్మెల్యేలైన వారి నియోజకవర్గాల్లో వారితో వచ్చిన వైసీపీ నేతలదే హవా. వారంతా టీడీపీ వారిని దగ్గరకు రానీయడం లేదన్నది ఫిర్యాదు. కాగా ప్రపంచంలోనే సుప్రసిద్ధ క్షేత్రమైన ఓ నగరంలో, జనసేన ఎమ్మెల్యే చేస్తున్న వసూళ్లకు, జనం నెత్తీనోరూ బాదుకుంటున్నారట.

స్వామివారి దర్శనానికి తనతో తీసుకువెళుతున్న వీఐపీ భక్తులకు రేట్లు పెడుతున్నారట. తనకు స్పెషల్ ప్రొటోకాల్ ఇవ్వాలని ఈఓ, జేఈఓపై ఒత్తిడి చేస్తున్నారట. ఇప్పటికే ఈ దర్శనాల వ్యవహారంలో మాజీ మంత్రి రోజా భ్రష్టు పట్టిపోగా, ఇప్పుడు జనసేన ఎమ్మెల్యే ఆ జాబితాలో చేరారట. ఇసుక యవ్వారంలో కూడా సారు చాలా ఫాస్టుగా ఉన్నారట. ఎన్నికల ముందు 80 కోట్లు పెట్టా. మరి రికవరీ చేసుకోవాలి కదా అని సెలవిస్తున్నారట.

ఇక వైసీపీ సర్కారు పేకాట క్లబ్‌లను తెరవకుండా కఠినంగా వ్యవహరిస్తే.. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎమ్మెల్యేలదే ఇష్టారాజ్యమయింది. వారి అనుమతితో రాష్ట్రంలో అనేకచోట్ల అనధికార పేకాటక్లబ్బులు నడుస్తున్న పరిస్థితి. ప్రధానంగా రాష్ట్ర రాజధానిలోని రెండు జిల్లాల్లో, ఎమ్మెల్యేలదే ఇష్టారాజ్యమయిపోయింది. చివరకు ఇల్లు కట్టుకున్నా ఆపేయిస్తున్న దిగజారుడు పరిస్థితి. రియల్‌ఎస్టేట్ వెంచర్లు ఆపేయిస్తున్న వైనం. విజయవాడ నగరంలో ఏ ఎమ్మెల్యే బిల్డర్లకు టార్గెట్లు పెట్టారన్న ఆరోపణలున్నాయి.

కాగా వైసీపీ హయాంలో ఆ పార్టీ పార్లమెంటరీ నేత విజయసాయిరెడ్డి కార్యాలయంలో చక్రం తిప్పిన ఓ మాజీ జర్నలిస్టు.. ఇప్పుడు నెల్లూరు జిల్లాలో ఓ టీడీపీ ఎమ్మెల్యేకు సలహాదారుగా చేరారన్న ప్రచారం జరుగుతోంది. ఇక అదే జిల్లాకు చెందిన ఓ మంత్రి వద్ద.. ఐదేళ్లు టీడీపీపై విష ప్రచారం చేసిన ఓ టీవీ చానెల్ ప్రతినిధి పీఆర్వోగా చేరారన్న ప్రచారం జరుగుతోంది. ఈ విధంగా పార్టీ కార్యకర్తల మనోభావాలు పట్టించుకోకుండా.. కే వలం కులం ప్రాతిపదికన జరుగుతున్న నియామకాలతో కార్తకర్తలు-నేతల మనోభావాలు గాయపడుతు న్నాయన్నది కూటమి వర్గాల్లో జరుగుతున్న చర్చ.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144